
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
19-1-79
75 పైసలు

తెలుగులో మరే పత్రికా చేయని సాహసం!!

ఆఫ్సెట్ ముద్రణలో చిత్రం, చక్కని అక్షరాలతో [illegible]

కేవలం 3/- రూపాయలకే!

జన్మదిన ప్రత్యేక సంచిక
మీ అభిమాన రచయిత(త్రు)ల
సాహితీ వేదిక

◇

అఖిలాంధ్ర పాఠకుల
విశేషాభిమానాన్ని చూరగొంటున్న కోడూరి, మాదిరెడ్డిల
సీరియల్స్....

సాహిత్య మాస పత్రిక

బీనాదేవి నవల
'హరిశ్చంద్రాపురి'
ఆశాపూర్ణాదేవి, బెంగాలీ
నవల 'పరాజితులు'
ఇంకా
వైవిధ్యంగల కథలు, కవితలు, కార్టూన్లు అనేకానేక
ఆకర్షణలతో...

ఆంధ్రుల అభిమాన 'ఆరాధన' రచయిత్రి
సాహిత్య అకాడమీ అవార్డ్ గ్రహీత
శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారి సీరియల్

తదుపరి సంచిక నుంచే ప్రారంభం!

* * *

అందరికీ అందుబాటులో ఉండే వెల!
అత్యంత ఆకర్షణీయమైన రూపకల్పన!!
ఆంధ్ర పాఠకులకు ప్రత్యేక సంక్రాంతి కానుక!!!


దేశ సౌభాగ్యానికి పాటుబడే మహానాయకుల కంటే అహోరాత్రులు కష్టించే ఈ కర్మజీవులు
ఏమాత్రం తీసిపోరని నిరూపించే ఉత్తమోత్తమ సాహసిక చిత్రం
డా॥ యన్.టి.రామారావు
నటించిన
తారకరామా ఫిలిం యూనిట్
డ్రైవర్
రాముడు
యువనిర్మాత
హరికృష్ణ
దర్శకత్వం
కె.రాఘవేంద్రరావు B.A.
ఈస్ట్‌మన్‌కలర్
VIJAYA
విజయా పిక్చర్స్ - శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 19-1-'79
కాళయుక్తినామ సం. పుష్య బ. షష్ఠి
సంపుటము 72 : సంచిక 19
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ- 520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
సంక్రాంతి శోభ
(ఫోటో : పి. వీరప్ప)



ముఖచిత్రం

29.12.78 నాటి ఆంధ్ర సచిత్ర వార పత్రిక అట్టపై 'కరుణామయుడు' లో ఏసు క్రీస్తుగా విజయచంద్ర చిత్రం చాలా బాగుంది. 'చేదునిజం' కథ బాగుంది. మాణిక్యం లాంటి అభ్యుత్యంత్రముందో యీ లోకంలో స్త్రైన వుండే కంటే జైల్లోనే తిండైనా పెడ్తారు. అట్టడుగు నున్న వారి జీవితాలు యింతే కదా. ముండమూరి సీతారామాంజనేయులు గారి 'బొమ్మలమహాభారతం' చాల బాగుంటోంది. భారతకథని సంక్షిప్తంగా బొమ్మలద్వారా చక్కగా చెప్తున్నారు. చిన్న పిల్లలకి కూడా చాలా బాగుంటుందది. అన్నిటికన్నా 'మహాప్రస్థానం' కార్టూన్ చాల బాగుంది. ఈ మెట్లన్నీ దాటాక స్త్రైన ఉద్యోగం. ఆ వుద్యోగము మామూలుగా రావటం కష్టం. అందుకనే చిత్రకారుడు ఆకాశంలో కుసుమంలా ఉద్యోగము అని చక్కగా వేశారు. మేము చిన్న క్లాసులకి పుస్తకాలు, ఫీజులు, ట్యూషను పెట్టిస్తే చాల ఖర్చు అవుతోంది. మధ్యతరగతి, బీదవారికి గగన కుసుమమే మరి.

శ్రీమతి వై. లక్ష్మి [విజయవాడ].

కవితలు

క్రిస్మసు పర్వదిన సందర్భముగా కరుణామయుడు చిత్రంలోని విజయచందర్ ముఖచిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా సకాలంలో మీ పత్రిక మా చేతికందింది. ఈవారం శ్రీమన్ గారి కార్టూన్సు పత్రికకే ఒక హైలైట్. అతిశయోక్తిగా వ్రాసే శ్రీనివాస్ తన సినిమా విశేషాలలో తన అతిశయోక్తి వ్రాతలను తగ్గించినందుకు వారిని మేము అభినందించక తప్పదు.

డా. సి. నారాయణరెడ్డిగారి 'అన్వేషి', దాశరథి గారి "ప్రణయలోక రాజధాని" గేయాలు వారి కవితా ప్రమాణాన్ని పెంచినాయి.

గంటి వెంకటరమణగారి సీరియల్ "గవర్నెస్ కరుణ" విసుగుమాత్రం కలిగించటం లేదు. బొమ్మల భారతం సీరియల్ బాగానే యున్నది.

లింగాజయలక్ష్మి, తాళ్ళూరి వెంకటేశ్వర్లు! తాళ్ళూరి సత్యనారాయణ. [మొగలాయికోట.]

"పట్టి అబద్ధం"

5—1—79వ తేదీ మీ పత్రికలో ప్రచురించిన కొర్నిలియామెట్స్ పూర్వజన్మగాథలు పట్టి అబద్ధమని ఆ వ్యాసాన్ని బట్టే తెలుసుకోవచ్చు. హిప్నాటిజం అంటే ఏమిటి?

హిప్నాటిజం చేసే వ్యక్తి తన భావాలను హిప్నాటిజం చేయబడే వ్యక్తిలో ప్రవేశపెట్టడం కదా! హిప్నాటిజం చేసిన వ్యక్తి కోరీవాల్డ్ డెత్లెవ్ సెన్. హిప్నాటిజం చేయబడిన స్త్రీ కొర్నిలియామెట్స్ ఆ స్థితిలో కొర్నిలియా మెట్స్ యొక్క అనుభవాలు కోరీవాల్డ్ డెత్లెఫ్సెన్ ప్రవేశపెట్టినవే కదా!! డెత్లెఫ్సెన్ మోసగాడని తెలుస్తూనే వుంది. కొర్నిలియామెట్స్ కూడ ఏమీ తీసిపోలేదు. ఆమె మానసగత్తెయేకాదు నటి కూడ. తన కట్టుకథతో విశేష ప్రచారం కొలబడి. తన జీవిత చరిత్రను పుస్తకంగా ప్రచురించుటకు ప్రచురణ సంస్థలతో కాంట్రాక్ట్సు తీసుకుని డబ్బు సంపాదిస్తున్నది. డెత్లెఫ్సెన్ తన కట్టుకథల పుస్తకం "ది ఎక్స్‌పీరియన్స్ ఆఫ్ రీబర్త్" ద్వారా సంపాదిస్తున్నాడు.

మెజీషియన్ దగ్గర మంత్రశక్తులు వున్నాయనుకోవటం ఎంత భ్రమయో, హిప్నాటిస్టుకు యోగనిద్రలోనికి తీసుకువెళ్ళే శక్తి వున్నదని అనుకోవటం కూడ అంతే పొరపాటు.

ఇంతెందుకు? ఆత్మ అనేది అబద్ధం. మరి పునర్జన్మ ఎలా సాధ్యం కాగలదు?

దంటులూరి సత్యనారాయణరాజు, [తాడేపల్లిగూడెం].

"ఎంకి"

మా ఎంకితలలో బంతిపూలు, మెడలో పూసల దండ, పుక్క లజాకెట్, ముక్కుంత బొట్టు. ఎరుపు చీర. వలువ్వకురులకు మాచిగా చేతికి గాజలతో ఈవారం మా అభిమానపటి వారి శ్రీముఖచిత్రంతో అందిన పత్రిక ఎంతో బాగుంది.

కోట వెంకటరమణ. ఇతరులు [బరంపురం.]

కథలు

ఈ వారం పత్రికలో, మాధవిగారి దయ్యం, కథ చాలా బాగుంది. గవర్నెస్ కరుణ, గంటి వెంకటరమణ గారి సీరియల్ చాలా అద్భుతంగా సాగుతుంది. మరి! ఈవారం పత్రికలో కరుణామయుని ముఖచిత్రం వేసినందులకు మా ధన్యవాదాలు.

యస్. తిరుపతిస్వామి [వేములవాడ]

*　*　*

29.12.78 వ తేదీ వారపత్రికలోని 'చేదునిజం' కథ మమ్ములను ఎంతగానో ఆకట్టుకుంది. ఆ కథ వాస్తవానికి చాలాదగ్గరగా వుంది. ఇంతమంచి కథను వ్రాసిన రచయిత గార్కి, ప్రచురించిన మీకు మా ధన్యవాదాలు. "ధర్మపథం" శీర్షిక మాకు తెలియని విషయాలను తెలియజేస్తున్నది.

కోటేశ్వరి, నందమాంబ, ప్రభావతి, ఇందిర, శ్యామల. [మారి.]


సీరియల్

29.12.78 సంచికలో ప్రచురించిన విమలా రామం గారి "చేదు నిజం" కథ చాలా బాగుంది. కవనశర్మ ఆకర్షణ వ్యామోహం సీరియల్ అంతంత బాగా లేదు.


రామడుగు లక్ష్మీప్రసన్న శారద [నరసరావుపేట]

మనలో మాట

అందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు!




టి. యస్. మూర్తి



కొలను వెంకట దుర్గా ప్రసాద్.

దీపావళి కథల పోటి నిర్వహించబడిన ఫ్యాంలట్ లో పాఠకుల ఎంపిక ననుసరించి పోటీ కథల వరుస యిలా వుంది. ఈ కష్ట— నిష్ఠ్రా క్రియ ఈనాటి భోజనం సాగర బొమ్మ రాజాల అన్వేషణ సాగరుడు ఒంటి కిరి బొమ్మ. ఈ ఐదుగురు కథకులలో మొదటి ముగ్గురికి రూ. 600 లు, రూ. 500 లు, రూ 400 లు చొప్పున ఆ యువత్లో అదనపు బహుమతులుగా పంపు తాము. చివరి ఇద్దరికి చెరి రూ 250లు కన్సొలేషన్ బహుమతులుగా అందజేస్తాము.

మొదటి స్థానం పొందిన "కష్ట— నిష్ఠ్రా క్రియ" కథా రచయిత శ్రీపురాణి కొట్ల నారాయణమూర్తి (టి. యస్. మూర్తి) కవితీ సభ్యులు, తెలుగు మాసపత్రి ఉద్యోగి పుట్టింది శ్రీకాకుళం జిల్లాలో. వయసు 40 సం॥లు. పిల్లలకూడా మొదటిసారిగా "విహారి, శాలివాహన" ంలో పేరు "శాలివాహన". కీమారి స్పందన నాటి అన్న మానవ తీతో 'ఒక్క క్షణం' అన్నిటికనూ నిర్వహిస్తు ప్రాట్ను తెలియజేశాను. రెండవ అదనపు బహుమతి పొందిన, 'భోజనం' రచయిత శ్రీ కొలను వెంకట దుర్గాప్రసాద్— "బాలు"గా ప్రసిద్ధులయిన కార్టూనిస్టు—గా పాఠకులకు సుపరిచితులు. స్వస్థలం విజయవాడే గాని వుద్యోగరీత్యా హైదరాబాద్‌లో వుంటున్నారు. 1964 నుంచి ఇప్పటిదాకా మధ్య మధ్య కథలు కూడా రాస్తూ, ఇంతవరకు పెద్దవాళ్ళ కథలు, పసిపాప దాకా పిల్లల కథలు వ్రాశానని తెలియజేశారు. 1972 దీపావళి కథల




వై. కృష్ణకుమారి


పోటీలో కూడా దుర్గాప్రసాద్ "బాలు"కి 'వ్యక్తిత్వం' అనే కథకి బహుమతి లభించింది. కథలకి బొమ్మలు కూడా వేస్తుంటారు.

మూడవ స్థానంలో వచ్చిన 'బొమ్మ' రచయిత్రి శ్రీమతి ఎనుముల కృష్ణ కుమారి, వెంకటేశ్వర యూనివర్సిటీ ఎం. ఏ. విద్యార్థురాలు. వయసు 25 సం. లు. 'బొమ్మ' ఆమె తొలి రచన. ప్రస్తుతం ప్రకాశం జిల్లా 'కంభం'లో వుంటున్నారు.

ఒక కన్సొలేషన్ బహుమతు పొందిన రచయితలు: శ్రీయుతులు వెల్లవల్లి



యల్. వి. యస్. ఎస్. శర్మ.



కొడవంటి కాశీపతిరావు

వెంకట లక్ష్మీనారాయణ (అన్వేషణ) కొడవంటి కాశీపతిరావు (ఒంటిగీతబొమ్మ)ల పరిచయాలిలా వున్నాయి.

కృష్ణాజిల్లాలో 1940 లో పుట్టిన లేళపల్లి వెంకట లక్ష్మీనారాయణశర్మగారికి బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సు నుంచి ఫైనాన్షియల్ మానేజిమెంటులో డాక్టరేటు డిగ్రీ వుంది. మద్రాసు ఐ. ఐ. టి. లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం చేస్తున్న వీరు, లోగడ దీపావళి కథల పోటీలలో మూడుసార్లు బహుమతులను పొందారు. కథలు వ్రాయడమేగాక నాటకాలు రచించడం, వాటిని ఆడించడం, వాటిలో నటించడం కూడా డా. శర్మగారి హాబీలు.

శ్రీ కాశీపతిరావు విజయనగరం వాస్తవ్యులు. వీరికి కూడా 13 సం.ల క్రితం ఒకసారి దీపావళి కథల పోటీలో బహుమతి లభించింది. "ఇంతవరకు సుమారు 70 కథలు మాత్రమే వివిధ పత్రికలలో ప్రచురణ జరిగేయి" అని వీరు తెలియజేశారు.

ఈ ఇద్దరికీ, బ్యాలట్‌లో పాల్గొన్న పాఠకులకి కూడా ప్రత్యేక శుభాభినందనలు అందజేస్తున్నాము.

* * *

దీపావళి కథలపై నిర్వహించబడిన వ్యాసరచన పోటీలో, ఇచ్చిన పేర్కొన్న ముగ్గురికి ఆ వరుసలో మొదటి, రెండవ, మూడవ, బహుమతులు వచ్చాయి. ★ శ్రీమతి కె ఉమాదేవి (విశాఖపట్నం), ★★ శ్రీమతి రూపశ్రీ (టి. రూపశ్రీలక్ష్మి, గుంటూరు). ★★★ కుమారి పి. పుణ్యవతి (శ్రీహరికోట). బహుమతులు పొందగొన్న ముగ్గురు రచయిత్రులకి శుభాభినందనలు వీరికి రూ. 250 లు, రూ. 150 లు, రూ. 100 లు బహుమతి మొత్తాలుగా అందచేయబడతాయి. వ్యాసరచన పోటీని జయప్రదం చేసినవారికి మా అభినందనలు!

* * *

ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా పిలిప్స్ బ్యాలెట్ పత్రం వేస్తున్నాము. ఇదే సంచికలో దానితోపాటు విడుదలైన ఇకాఏటి చిత్రాల జాబితా కూడా ఇస్తున్నాము. పాఠకులు ఈ బ్యాలట్‌లో విరివిగా పాల్గొంటారని ఆశిస్తున్నాము.

దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి రు. 250లు పొందిన వ్యాసం

ఈసారి దీపావళి కథల పోటీలో బహుమతి గెలుచుకున్న అయిదు కథలలో నూ వైవిధ్యం బాగా కనిపిస్తోంది. వాటిలో "భోజనం" అన్న కథ ప్రథమ స్థానాన్నాక్రమించగలదనిపిస్తుంది. ఈ కథలో మధ్య తరగతి కుటుంబీకుల జీవన పోరాటాన్ని హృద్యంగా చిత్రించారు రచయిత. కనీసం తృప్తిగా భోజనమైనా చేయలేని సుబ్బారావు స్థితి చదువరుల హృదయాలను ద్రవింపచేస్తుంది.

"బొమ్మ" అనే కథలో రచయిత పసిపిల్లల స్వభావాన్ని యథాతథంగా చిత్రించారు. పెద్దవారిని అనుకరించటం వారి స్వభావసిద్ధం అయితే రచయిత ఈ కథ ద్వారా అందించ దలచుకున్న సందేశమేమిటో స్పష్టంగా లేదు.


"కర్త-కర్మ-క్రియ" లో వైదికాచారాల పైన గల విశ్వాసం ప్రాతిపదికగా కథ నడిచింది. ఇందులో రామశర్మ తాను కర్త అయిన పని యొక్క ఫలితాన్ని కూడా తానే అనుభవించాడు. అంటే మనం చేసే పనుల ఫలితాలు మంచి అయినా, చెడు అయినా మనమే అనుభవించాల్సి ఉంటుందన్న భావం స్పష్టమవుతోంది.

"అన్వేషణ" లో మూర్తి తన భార్యతో పూర్తిగా విసిగిపోతాడు. తాను ఊహించిన స్వభావం కల వనితను ఎవరిలో నైనా చూడాలనే కోరికతో అన్వేషిస్తాడు. ఈ అన్వేషణలో అతనికి రకరకాల వ్యక్తులు ఎదురౌతారు. అయినా అతని ఊహా మూర్తిని చూడలేకపోతాడు. అతని అన్వేషణకు ముగింపెప్పుడో తెలియదు. కథ చెప్పిన తీరు బాగుంది.

"ఒంటిగీత బొమ్మ" అనే కథ సాధారణమైన ప్రేమ కథే

మొత్తానికి ఎన్నికైన అయిదు కథలూ వేర్వేరు ఇతి వృత్తాలతో ఉన్నాయి. రచయితలు తమ ఉద్దేశ్యాలను చాలవరకు స్పష్టమైన శైలిలో, చక్కని తీరులో తెలియ చేశారని చెప్పవచ్చును.

— కె. ఉమాదేవి
(విశాఖపట్నం)



వ్యాసరచన పోటీలో రెండవ బహుమతి రు. 150 లు పొందిన వ్యాసం

దీపావళి కథల పోటీలో ఎన్నికైన ఐదు కథలూ ఐదు రకాల రుచుల్లా చక్కని వైవిధ్యం కాన్పిస్తుంది. నిరుద్యోగి జీవితం, మధ్య తరగతి అవస్థ, పిల్లల ఆలోచనా ధోరణి, యుక్త వయస్కుల ఊహాలు, నేటి వివాహ వ్యవస్థ- అన్ని ఐదు రకాల విషయాలూ చక్కగా చిత్రించ బడ్డాయి ఈ కథల్లో.

'కర్త-కర్మ-క్రియ' లో సంతానం లేని ఒక స్త్రీ, భర్తకు తద్దినం పెట్టమని అర్థిస్తే, ఒప్పుకుంటాడు ఓ నిరుద్యోగి అయిన యువకుడు. 'ఉద్యోగం లేక పూట గడుపుకునే మరో మార్గంలేక అనుకోకుండా దొరికిన ఈ అవకాశాన్ని వినియోగించుకొని రెండు పూటల తిండీ, అయిదు రూపాయలు లభించడం తప్పా?' అనుకుంటాడు తనలోతాను. అంతగా దిగజారిపోతుందతని పరిస్థితి. నిజ జీవితంలో యువతకి నేడు ఉన్న 'స్థితి' చక్కగా చిత్రింపబడింది కథలో. కథ చెప్పిన తీరూ, ఉపమానాలూ దీంలో బావున్నాయి. 'రేపటి భవిష్యత్తుకు కారకులైన యువతకు అసలు ముందు వర్తమానమే లేదు' అన్న నగ్న సత్యం స్ఫురిస్తుంది కథ ద్వారా.

మధ్య తరగతి జీవితానికి మచ్చుతునక 'భోజనం' కథ. కథలో సుబ్బారావుకి ఎదురయిన సమస్య ప్రతి మధ్య తరగతి కుటుంబానిదీనూ. ముగింపులో కథ సుఖాంతం అయి చక్కని తృప్తి కలిగించటమే కాక, "ఎన్ని చేసినా ఈ పొట్టకోసమే కదా!" అన్న స్నేహితుని చివరి మాటలతో సుబ్బారావు పాత్రపట్ల మనకి సానుభూతి కలుగుతుంది. ఏ మధ్య తరగతి మనిషి కథైనా ఇంతేకదా! ఇదేకదా!- అనిపిస్తుంది చివరికి.

'బొమ్మ' కథలో కథంటూ ప్రత్యేకంగా ఏమీ లేకపోయినా, రోజూ మనమెరిగినవే, మనం చూసినవే అయిన సంఘటనలతో కథ సాఫీగా, చక్కగా సాగిపోతుంది. చిన్న వాళ్ళ పట్ల మనకుండే తక్కువ అంచనాలు తప్పని, వాళ్ళ పరిశీలనా శక్తి, ఆలోచనా ధోరణి... ఆశ్చర్యకరంగా వ్యక్తమవుతుంది కథలో.

'ఒంటి గీత బొమ్మ'లా తనకి నచ్చిన ఓ అమ్మాయిని మనసులో ముద్రించుకుని, మధురంగా ఊహించుకునే ఓ అబ్బాయి కథ ఇది. చివరికి తన మనస్సులోని అజ్ఞాత వ్యక్తి మరొకరు అన్న నిజం చేదులా అతకి అసంతృప్తిని మిగులుస్తుంది. యుక్త వయస్సు వాళ్ళ మనస్తత్వం త్వరగా ఊహల్లో విహరిస్తుందనే విషయాన్ని తెలియజెప్పే కథ ఇది.

'అన్వేషణ'లో కథకుడు- వివాహితుల జీవితాల్లో కాలం గడిచేకొద్దీ కలిగే అసంతృప్తికిగల కారణాన్ని అన్వేషిస్తుంటాడు. మన వివాహ వ్యవస్థలో తొలి రోజున్న సంతోషం, జీవితం చివరి వరకూ మిగలటం లేదన్న నిజాన్ని చెప్పక చెపుతారు రచయిత(్రి). కొత్తగా ఉండే కథా విధానంతో, ఈ రకం కథలు అరుదు అనిపించేట్టుగా బావుంది కథ.

— ఝాన్సీ.
(గుంటూరు)

దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో మూడవ బహుమతి రు. 100 లు పొందిన వ్యాసం

ఈసారి బహుమతి పొందిన కథలలో ప్రశంసనీయమైన వస్తు వైవిధ్యము గోచరిస్తున్నది. సాధారణ ప్రేమ కథలకు భిన్నంగా కొంత సహజత్వము, మరికొంత ప్రయోజనము మూర్తీభవించిన కథలకు బహుమతి లభించటం తృప్తి నిచ్చింది.

'కర్త-కర్మ-క్రియ' అనే కథలో 'ఆకలి' అనే మూడక్షరాల పదానికి గల బలాన్ని తెల్పి చెప్పారు. క్షుద్బాధను చల్లార్చుకోవడానికి మనిషి మనస్సును కూడ చంపుకొనగలడనే నిజానికి రూపకల్పనే యీ కథ. తనకు లభించబోయే భోజనం కోసం తన తల్లిదండ్రులు మరణించారనే అబద్ధాన్ని చెప్పి ఔపాసన చెయ్యడానికి సిద్ధపడిన రామశర్మ పాత్ర పాఠకుల సానుభూతిని పొందే రీతిలో తీర్చిదిద్దిన రచనా ప్రతిభ కొనియాడతగినది. ఇక రెండవ కథ 'అన్వేషణ', కథ అనడం కంటే నేటి సమాజంలోని కొందరి వ్యక్తుల మానసిక ప్రవృత్తులకు సరైన చిత్రణ అనవచ్చు. ప్రతిమనిషి జీవితమంతా ఏదో ఒకదాని కొరకు అన్వేషణ సాగిస్తూనే వుంటాడు. వివిధ మనస్తత్వాలను అనేక కోణాల నుండి పరిశీలిస్తే అనేక విషయాలు వెలుగులోకి వస్తాయి. ఈ విషయాన్ని మూర్తి పాత్ర ద్వారా వ్యక్తపరిచిన పద్ధతి యీ కథలో మెచ్చదగ్గ అంశము. 'ఒంటిగీత బొమ్మ' కథలో యీనాటి యువతీ యువకుల మనోభావాలకు, వారి అనిశ్చిత అభిప్రాయములకు విరుద్ధ స్వభావాలకు దర్పణం పట్టడం జరిగింది. తను ఆరాధించే రేవతి దృష్టిలో గుర్తింప బడాలని ఆమెకు పోటీగా నిలిచే భారతికి సాయపడి తన వ్యక్తిత్వాన్ని అగౌరవ పరచుకున్న భారవి నిజంగా మూర్ఖుడే. ఆవేశంలో మనిషి తను తీసుకునే నిర్ణయాలకు తర్వాత చింతించక తప్పదు అనే విషయాన్ని యీ కథ స్పష్టం చేస్తున్నది. 'బొమ్మ' కథ పసిపిల్లల మనస్తత్వాలకు, కల్మషమెరుగని వారి ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రతీక. వారి ఆటపాటలలో, ఆనందంలో పాలు పంచుకోగలిగితే అనిర్వచనీయమైన ఆనందానుభూతిని ఆస్వాదించగలమని యీ కథలో స్పష్టీకరించారు. నేటి సంఘంలోని మధ్యతరగతి మనిషి జీవితాన్ని నిశితంగా పరిశీలించి వ్రాసిన కథ 'భోజనం'. ఆకాశాన్నంటే ధరలకు, చాలీ చాలని జీతాలకు లంకె వెయ్యడంలోనే సగటు మనిషి ఆశలు అణగారి పోతుంటాయి. తమకు ఇష్టమైన వంటకాలతో, మనస్సుకు తృప్తిగా భోజనంచేసే అదృష్టం యీ సగటు మనుష్యులలో ఏవ్వడోగాని, ఏ కొందరికో గాని లభించదు. ఈ కథలో సుబ్బారావు పాత్ర యీనాటి మధ్యతరగతి మనుష్యుల జీవితాలకు ప్రతిబింబం.

— పి. పుణ్యవతి
(శ్రీహరికోట)

గవర్నెస్ కరుణ

గంటి వెంకటరమణ

ఆ రాత్రి దర్శన్ కరుణ పక్కకి వచ్చి కూర్చుని వీపు నిమురుతూ కళ్లనీళ్లు పెట్టుకుంది. కరుణ ఖంగారుగా 'యిప్పుడేమైంది దర్శన్. నువ్వు దేనికి ఏడుస్తున్నావు?' అని అడిగింది.

దర్శన్ శోకంపోకడ మానింది. ఆమెకు విడుగూ బొదుగూలేని కరుణని 'యిలాగే కాలానికి వదిలి పెట్టి కన్ను మూయనుకదా!' అనే ఆలోచన రాగానే ఏడుపు వచ్చేసింది. కరుణ అడగగానే ఆమెను దగ్గరకి తీసుకుంది: 'మనం ఢిల్లీ వెళ్లిపోదాం. నేను మీ యింట్లో ఆయాగా పని చేశానుగానీ మాదీ డోగ్రీ పండిట్స్ కుటుంబమే మావాళ్లలో చదువుకున్న వాడిని తీసుకు రమ్మని రామ్‌లాల్‌కి చెబుతాను.'

కరుణ నవ్వడం మొదలు పెట్టింది పిచ్చి నవ్వి పొట్ట పట్టుకొని కళ్లలో తిరిగిన నీళ్లని తుడుచుకుంటూ 'నీకు పిచ్చి' అంది.

దర్శన్ కోపగించుకుంది; 'అవునవును నాకు పిచ్చే. నీకు పెళ్లి కాలేదని రోజూ ఆలోచిస్తుంటే యింకా పిచ్చెక్కిపోతుంది. పిన్నాళ్ళీ యింటికి చాకిరీ చేస్తావు. చాలు. యింక మనం వుండద్దు.'

దర్శన్ భుజాల చుట్టూ చేయి వేసి తలవైపు తిప్పుకుంది కరుణ! 'యిప్పుడు మనకేం తక్కువైంది దర్శన్. చావు పుట్టుకలు సామాన్యం. ఎప్పుడో ఓ రోజు రాలిపోతాం. అంతవరకు సుఖంగానే వుంటున్నాం కదా.'

'యిది సుఖమా!' ఘర్షుమంది దర్శన్. 'పెళ్లీ పెటాకులూ కాకుండా రోజులు గడిపేయడం యిది సుఖమా. ఈ సుఖం మనం జమ్మూలో వున్నా ఢిల్లీలో వున్నా దొరికేది. నేను పనిచేసి నిన్ను పోషించలేక పోయేదాన్నా' వెక్కి వెక్కి ఏడుస్తోంది ఆమె.

ముడతలు పడ్డ చెంపలు గుంటలు పడ్డాయి. ఆమె కన్నీరు అక్కడ చేరుకుంది. కళ్లు లోతుకుపోయి ఏడ్చేందుకు ఓపిక లేనట్టు చెప్పకుండానే తెలుస్తున్నాయి. తనని పెంచి పెద్దచేసిన దర్శన్ ప్రాణానికి తను బిడ్డాపాపతో వుంటే చూడాలనే కనీస కోరిక భగవంతుడు తీర్చలేకపోతున్నాడు. ఇందుకు తనేం చేయగలదు? సిగ్గు విడిచి 'నన్ను పెళ్లి చేసుకోండి' అని ఎవరినైనా అడగగలదా? ఈ యింట్లో యింత హాయిగా గడిచిపోతోంది. తనకేం కావాలి?

దర్శన్ నిశ్శబ్దంగా వెళ్లిపోయింది.

డూప్లే రెండు వారాలు ఆంధ్రా మొత్తం తిరిగి వచ్చేందుకు వెళ్లాడు. అతనికి చాలా చోట్ల నుంచి ఆర్డర్స్ వచ్చాయి. కంపెనీ మూడు పూవులూ ఆరుకాయలుగా విస్తరిల్లుతోంది. యిదివరకు వందలమీద తిరిగే వ్యాపారం కొన్నేళ్ళక్రితం వేలలోకి మారింది. అది యిప్పుడు లక్షలలోకి వచ్చింది. కరుణ నిన్నమొన్న వచ్చినట్టుంది. కానీ చూస్తూండగానే ఏళ్లు గడిచి పోయాయి. డాలీకి కూడా పూర్వకాలపు మాదిరి అయితే పెళ్లి చేసే యీడు వచ్చేసిందనే చెప్పాలి.

గణేశ్‌కి గుజరాత్ నుంచి పిలుపు వచ్చింది. అతను స్వగ్రామం వెళ్లిపోయాడు.

జరిగినకథ: *6* ఠాకర్ భార్గవ, మేనకల ఏకైక పుత్రిక కరుణ, తన తల్లి, మూర్తితో చనువుగా ఉండటాన్ని చూచి సహించలేక పోతుంది. ఊరి నుండి తిరిగి వచ్చిన భార్గవకు, మేనక మూర్తితో లేచిపోయిందని దర్శన్ చెప్తుంది. మేనకా వియోగంతో భార్గవ ఆత్మహత్య చేసుకోగా, అప్పులవాళ్ళు ఆస్తినంతా కాజేయగా, దర్శన్‌తో మేనత్త 'కాళి' యింటికి వెళ్తుంది కరుణ. బొంబాయిలో తల్లిలేని పిల్ల 'డాలీ'ని సంరక్షించే ఉద్యోగంలో కరుణ చేరుతుంది. గణేశ్ ద్వారా డాలీ పుట్టుక గురించి తెలుసుకుంటుంది కరుణ. తన కుటుంబవిషయాలను సుధాకర్ ఎక్కడ బయట పెడతాడోనని కరుణ భయపడుతుంటుంది.

యిప్పుడా యింట్లో నాయర్ కాక దర్శన్, కరుణా వుంటున్నారు డాలీతో బాటు సుధాకర్ కొత్త అతిథి.

కరుణ మంచం మీద పడుకుని ఆలోచిస్తోంది. దర్శన్ నిద్రపోయేందుకు మాత్రలు వేసుకుంటోంది. ఆమె గాఢ నిద్రలో మునిగి పోయింది. ఎవరి గదులు వాళ్ళకోసం ప్రత్యేకం ఏర్పాటు చేశాడు డూప్లే. అతని యిష్టాన్ని కాదని స్వతంత్రించరు. దర్శన్, డాలీ వేరు వేరు గదుల్లో వున్నారు.

కరుణ ఆలోచిస్తోంది. ఈ ఒంటరితనం అప్పుడప్పుడు బయలుదేరుతుంది. అది వున్నట్టుండి మెరుపులా గుండెనిండా పాకిపోయి గజగజ లాడించేస్తుంది. దర్శన్ జీవితం మాత్రం శాశ్వతమా?

గుండె ఝల్లుమంది కరుణకి. ఈ మధ్య ఒకటి రెండు సార్లు అద్దంలో చూసుకున్నప్పుడు పాపిట్లో తెల్ల వెంట్రుకలు తలెత్తి 'నీకు ముప్పైయేళ్లు రాబోతున్నాయి' అని జ్ఞాపకం చేశాయి. కరుణకి దారి తోచడం లేదు.

ఆ మధ్య గణేశ్ రెండు మూడు సార్లు అన్నాడు. వూళ్లో అందరూ రకరకాలుగా అంటున్నారని. ఆ రోజంతా మనసు వికలం అయిపోయింది– ఆ తరువాత మామూలు మనిషి అయిపోయింది.

తలుపు చప్పుడు విని యిటు తిరిగి కొయ్యబారి పోయింది. సుధాకర్ తలుపు తెరుచుకుని ఎప్పుడు వచ్చాడో యిప్పుడు తలుపు గడియ పెడుతున్నాడు. కరుణకి భయంతో ఒళ్ళు క్షణకాలం చల్లబడి పోయింది. దర్శన్ అప్పటివరకూ యిక్కడే వుంది. ఆ ధైర్యంతోనే తలుపులు వేసుకోలేదు. ఇంతలోనే ప్రమాదం ముంచుకు వచ్చేసింది. కరుణ చటుక్కునలేచి మంచం మీద నుంచి క్రిందికి దూకింది సుధాకర్ తాగి



నందువల్ల అడుగులో అడుగు వేసుకుంటూ జాగ్రత్తగా వస్తున్నాడు.

కరుణ ధైర్యాన్ని పుంజుకుంది. ఆమె గదిలో మంచినీళ్ల కూజా తప్ప మరేంలేదు. అతను దగ్గరకు వచ్చేశాడు. కరుణ కూజాలో వున్న నీళ్ళు అతని నెత్తిన కుమ్మరించింది. సుధాకర్ నిర్ఘాంతపోయాడు. అతను యథాస్థితికి వచ్చేసరికి కరుణ బోల్ట్ తీసుకుని బయటికి వచ్చేసి బయట తలుపు గడియ వేసింది. లోపల సుధాకర్ అవమానంతో, చలితో ముడుచుకు పోతున్నాడు. బయట కరుణ ఆవేశంతో ఆయాసంతో దిక్కుతోచక చూస్తోంది.

రెండు వారాలు గడవలేదు. డూప్లే కారు గేటు ముందు ఆగింది. కరుణ నివ్వెరపోయింది. చేతులెత్తి మొక్కి ప్రాధేయపడే పని లేకుండా ఏ దేవుడిలా తనకి సహాయం చేశాడు ?

కారు దిగి పెద్ద పెద్ద పాకెట్లతో డ్రైవరు ముందు నడుస్తూంటే డూప్లే వెనుకగా నడుస్తున్నాడు. మెట్ల దగ్గర ఆయాసంతో నిలబడిపోయిన కరుణ వైపు ఓసారి చూసి లోపలికి వెళ్ళిపోయాడు.

కరుణ అతని వెనుకే అతని గదిలోకి వెళ్ళింది. డ్రైవర్ సెల్యూట్ చేసి వెళ్ళిపోయాడు. అతను వుండేది ఫర్లాంగు దూరంలో. అతను వెళ్ళిపోయాక ఆమె అతనితో అంది 'మీ తమ్ముడు నా గదిలో వున్నాడు సర్.'

ఈ మాటకి డూప్లే మొహం క్షణంలో రంగులు మారింది. అతను ఆమె వైపు ప్రశ్నార్థకంగా అనుమానంగా చూశాడు. కనుబొమ్మలు చిట్లించి 'వాడు నీ గదిలో ఎందుకున్నాడు ?' అని అడిగాడు.

'ఒకసారి మీరు రండి' కరుణ కంఠంలో ప్రాధేయత వినిపిస్తోంది.

అతను డ్రెస్ అయినా మార్చుకోకుండా ఆమె గదిలోకి వెళ్ళబోయాడు. బయట గొళ్ళెం పెట్టి వుంది. డూప్లే కొంత ఆశ్చర్యంతో తలుపు తెరిచాడు. ఆమె గది మధ్య నీళ్ళల్లో సుధాకర్ అచేతనంగా పడి వున్నాడు.

'వూఁ' దీర్ఘంగా విసుగ్గా నిట్టూర్చాడు డూప్లే.

'నువ్వు దర్శన్ గదిలో పడుకో' అని చెప్పేసి తను తన గదిలోకి వెళిపోయాడు.

సంక్రాంతి గోరంటలు

డాక్టర్. దాశరథి

శివాలయావరణంలో
నవనవలాడే ఆకుపచ్చ కొమ్మల్లో
విచ్చుకున్న పచ్చగన్నేరు సుమ దళాన
వచ్చి కురిసింది తొలిమంచు సోన

చిరుబుట్టనిండా గన్నేరు పూలు
సిగనిండా సాంద్ర తమశ్శకలాలు;
జవ్వని పూజకు వెళుతోంది
స్వాగతం చెబుతోంది నంది

సంక్రాంతి శుభ సమయంలో
చలికి భయపడని తొలి సంధ్యలో
బాలభాను పరమ సుకుమార కిరణాలు
బాలామణిబుగ్గపై కురిశాయి చుంబనాలు

ఆమె మనసులో ఉన్నదంతా భక్తి
ఆమె కనులలో వున్నదెంతో రక్తి
భక్తికి రక్తికి మధ్య గల ఉల్లిపొర తెర
భక్త పరాధీనుడైన స్వామికే ఉడుగర

చిరు చలిలో, చిరు వేడిలో పులకింతలు
చిత్రకారుని కుంచియకు గిలిగింతలు;
పరమ శివుని ఆలయంలో జేగంటలు
ధ్వనిస్తున్నాయి కవిత్వపు గోరంటలు



అతనికి ఏ విధంగానూ ఆలోచించాలని లేదు. సుధాకర్ ఆమె గదిలోకి వెళ్ళడం ముమ్మాటికీ అతనిదే తప్పు. కానీ ఆమె తన కారు శబ్దం విని బయటికి వచ్చిందేమో? యిందులో తప్పు ఎవరిది ఎంతవరకూ వుందో తెలుసుకోవాలి. ఈ రాత్రి గడిస్తేగానీ తను ఏ సంగతీ తేల్చుకోలేడు. అతని అంతరంగం కుతకుత లాడుతోంది. చాలా దూరం ప్రయాణం చేసి వుండడం వల్ల శరీరం అలసిపోయింది. యిలా తను వీలూ వివరం, సమయం సందర్భం లేకుండా వచ్చినప్పుడు ఎవరూ తనని గురించి పట్టించుకోరు తనే అందరితో చెప్పేశాడు. పదకొండు గంటలు దాటితే ఎవర్నీ తన కోసం ఎదురు చూడద్దని.

కరుణ యిన్నేళ్ళల్లో తనకూ, తన యింటికీ చేసిన సేవ యింతా అంతా కాదు. ఆ పిల్లకి ముష్టి మూడు వందలు యిచ్చి ఋణ విముక్తుడు కావాలనుకోవడం కేవలం భ్రమ. ఈ పిల్ల ఎంత గుణవంతురాలో యిన్నేళ్ళల్లో తనకు తెలియనిది కాదు. ఇంటి యజమానిగా తనకు గౌరవం యిచ్చి తను పర్మిషన్ యిస్తేగాని సినిమాకి కూడా వెళ్ళని కరుణని అతను చెడుగా వూహించలేక పోతున్నాడు.

చాలాసేపటి వరకూ అతనికి నిద్ర పట్టలేదు. అటూ యిటూ దొర్లుతూ చివరికి ఎప్పుడో కళ్ళు మూసుకున్నాడు.

తెల్లవారింది. అందరి కంటే ముందు సుధాకర్ లేచాడు. అతను లేస్తూనే కార్యక్రమాలు పూర్తి చేసుకొని అన్నగారి గదిలోకి వచ్చాడు. శాస్త్రి గమనిస్తూనే వున్నాడు. అతను అప్పుడే షికారు వెళ్ళి వచ్చాడు.

'అన్నయ్యా.'

'వూఁ.'

'నువ్వు నా మాట వింటావా?'

'చెప్పు,' శాస్త్రి అతి శాంతంగా అడిగాడు.

'మనం గవర్నెస్‌ను తీసేసి వేరే ఆమెను పెట్టుకో అన్నయ్యా.'

'ఏమీ ?'

'ఆమె కారక్టర్ మంచిది కాదన్నయ్యా'

శాస్త్రి తమ్ముడి వైపు విచారించి చూశాడు. 'అలా కూర్చో. నువ్వేదో విగ్నానిలో అవుతున్నట్లు కనిపిస్తున్నావు. వూఁ చెప్పు...'

'ఆమె కారక్టర్ మంచిది కాదన్నయ్యా'

'ఆమెను నువ్వు యిదివరకు ఎప్పుడైనా చూశావా'

'ఆఁ'

'ఎక్కడ ?'

'జమ్మూ. గాంధీనగర్‌లో. డా॥ శ్రీ భార్గవ, డాక్టర్ మేనక కూతురు ఆమె. మేనక లేచిపోయింది. కూతురి మీద కూడా అనుమానం వచ్చి అతను అంటే తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు!

'నేను ఏంచేయను యిప్పుడు?' శాస్త్రి అడిగాడు.

'ఆమెకు రావలసిన డబ్బును లెక్కకట్టి యిచ్చేసి పంపేసేయి. పీడా [illegible]'





గవర్నెస్ కరుణ

'అవునూ' డూప్లే కనుబొమ్మలు చిట్లించాడు! 'నువ్వు రాత్రి ఆమె గదిలోకి వెళ్ళావు కదా, అక్కడ నీకేంపని ?'

సుధాకర్ సిగ్గుగా తల దించుకున్నాడు.

'చెప్పు'

'ఆమె గదిలో నేనెందుకుంటానన్నయ్యా. పిలిచింది కాబట్టి వెళ్ళాను. ఈలోగా నువ్వు వచ్చావు. నేను నీళ్ళల్లోకి చేరుకున్నాను.'

డూప్లేకి తోచనట్టు అనిపించింది. అతను కూర్చున్న కుర్చీ అతనికి ముళ్ళు గుచ్చుతున్నట్టు వుంది.

కరుణ కిటికీకి అవతల దూరంగా నిలుచుని డాలీతో ఏదో చెబుతోంది. డాలీ రెండు చేతులు పైకెత్తి ఆమె భుజాలమీద వేసి కిలకిలా నవ్వుతోంది. మనసుని సమ్మోహన పరిచే ఆమె మొహాన్ని కిటికీలోంచి యీ క్షణమే అతను చూశాడు. ఆమె కళ్ళు ఎండకి మెరుస్తూంటే అద్దం పట్టినట్టు కనిపిస్తోంది.

డూప్లే అటు మైమరచి చూస్తున్నాడు.

కరుణ ఆ పిల్ల చేతుల్ని సుతారంగా తీసేసి ముద్దు పెట్టుకుంటోంది. డాలీ ఆమె చీర చెంగుతో మొహం తుడుచుకుంది.

డూప్లేకి ఎప్పుడూ జ్ఞాపకం రాని మరుగు పడిపోయిన గతం కదులుతోంది. అనూరాధని పెళ్ళి చేసుకున్నాక బందరు దగ్గర వున్న వుప్పు సముద్రం దగ్గర షికారు వెళ్ళేవాడు. అప్పుడు నీరెండకి మొహం కడుక్కుని ఆమె కొంగుతో మొహం తుడుచుకునేవాడు. ఆమె కూడా అప్పుడప్పుడు ఈమెలాగే కొంగు లాక్కునేది. ఆ రోజులు ఏమైపోయాయి.

డూప్లే కదలికలేని హృదయం ఒక్కసారి వులిక్కిపడ్డట్లయింది. అతను దృష్టి యిటువైపు తిప్పుకున్నాడు. 'సుధా నువ్వు యింకా ఎన్నాళ్ళుండాలి యిక్కడ? నేను రేపో, ఎల్లుండో ఢిల్లీ వెడుతున్నాను. నువ్వు ఆ పిల్లమీద చెప్పేది ఎంత నిజమో యిద్దరం వెళ్ళి కనుక్కుంటే బాగుంటుంది కదా.'

పచ్చి వెలక్కాయ గొంతుకకి అడ్డు పడినట్లయింది సుధాకర్‌కి. అతను కంభీరంగా అన్నగారి వైపు చూశాడు: 'వస్తాను టిక్కెట్సు ఎప్పుడు బుక్ చేయించను?'

'రేపు ఫోన్‌చేసి చెబుతాను.' డూప్లే లేచి బయటికి వెళ్ళిపోయాడు.

సుధాకర్ తన ప్రశ్నకి సమాధానం దొరకకపోవడంవల్ల కాలు కాలిన పిల్లిలా అటూ యిటూ తిరగడం మొదలు పెట్టాడు.

డూప్లే యింట్లోంచి వెళ్ళిపోయినట్టు కారు హారన్ వినిపించింది.

* * *

డాలీ పెద్దదైంది. పదమూడేళ్ళకే ఆ పిల్ల తండ్రిని పోలడంవల్ల అందంగా, నిత్తుగా తయారైంది. చిన్నప్పుడు మేనత్త చేసిన వింతలన్నీ అపురూపంగా తోచాయి. అలా చేయకపోతే అరిష్టం అని మేనత్త తండ్రితో అంది.

అలా యథావిధిగా చేసినా చివరికి 'అరిష్టం' తప్పనేలేదు. డూప్లే తండ్రి కంటే కొంచెం ముందు తరంవాడు. అతనికి వేడుకలూ, వాడుకలూ, ఒప్పుకోలేదు. నిశ్శబ్దంగా ఆ పిల్లకి తలారా స్నానం చేయించి యింట్లోకి పంపించేయమన్నాడు దర్శన్‌తో.

అప్పుడే యీ సంఘటనలు జరిగి నాలుగు నెలలైపోయాయి. డాలీ స్కూలు నుంచి వచ్చేప్పుడు యిద్దరో ముగ్గురో బాడీ గార్డుల మాదిరి వుంటారు. వెళ్ళేప్పుడు తండ్రి వుండడంవల్లనో ఏమో ఒక్కర్తే కారులో వెళ్ళిపోతుంది.

చాలా రోజుల్నుంచీ డాలీలో కలుగుతున్న మార్పులు ఓ కంట కనిపెడుతూనే వుంది. తండ్రి వూళ్ళో లేనప్పుడు గంటల తరబడి ట్రాన్సిస్టర్ చెవులకి అతికించు కున్నట్టే వుంటోంది. తను అక్కడికీ ఒకటి రెండు సార్లు చెప్పి చూసింది. డాలీ నవ్వి 'నాకు చదవాలంటే భయంగా వుంది మిస్. నేను చదవను. బోర్ అనిపిస్తోంది' అంది.

కరుణ కళ్ళు ఆశ్చర్యంతో పెడల్పయాయి. 'నువ్వు... చదువుకోవా? చదువుకోక ఏం చేస్తావు డాలీ?'

డాలీ సమాధానం చెప్పలేదు.

దర్శన్‌కి తిరిగి జబ్బు చేసింది. పెద్దది అవడంవల్ల ఆమెకి ఫలానా వ్యాధి అని నిశ్చయంగా రావడం లేదు. వారం రోజులు పట్టుకున్న పీడ జ్వరానికే సగం అయి

పోయింది ఈసారి అదే జ్వరం మరీ క్రుంగ దీస్తోంది.

ఢిల్లీ వెళ్ళిన డాక్టర్ యింకా రాలేదు అతను అన్నట్లు సుధాకర్‌ని తీసుకు వెళ్ళ లేదు ఆఫీసు నుంచి అటే వెళ్ళిపోయాడు. ఆరు నెలల క్రితం వెళ్ళవలసిన అతను యిప్పుడు వెళ్ళాడు. అన్నతో వస్తానని చెప్పిన సుధాకర్ వున్నట్లుండి బందరు వెళ్ళాడు. తిరిగి రాలేదు యిన్నాళ్ళూ. పది రోజుల క్రితం వచ్చి ప్రస్తుతం యిక్కడే వున్నాడు. అతను వచ్చాడంటేనే కరుణకి తేళ్ళూ జెర్రులూ పాకుతున్నాయి దర్శన్‌ని ఏం చేయాలో ఆమెకు తెలియడం లేదు. చిన్నప్పుడు తనకి చాకిరీ చేసింది. యిప్పు డామెను ఆమె ఖర్మానికి వదలాలని లేదు. కరుణ పెళ్ళి చేస్తేగానీ వెళ్ళనని ఆమె బొందిలో ప్రాణం మొరాయిస్తోంది. కళ్ళల్లో వొత్తులు వేసుకుని ఆ శుభఘడియ కోసం చూస్తోంది. కానీ ఆ రోజు రావడం లేదు దర్శన్ ప్రాణం పోవడం లేదు.

సుధాకర్ ఈసారి వొదిలిపోదలుచుకోలేదు. అతను ప్రతి క్షణం ఆమె నీడలా వెన్నాడు తున్నాడు. నాయర్ని డాక్టర్ వచ్చే వరకూ వుండమని చెప్పింది.

గత్యంతరం లేని ఈ జీవితంలో డాక్టర్ ఆశ్రయం తప్ప మరో మార్గం కనిపించడం లేదు. ఇదే స్థిరమైన వుద్యోగం అనుకుని పిచ్చిదానిలా మరి ఏ వుద్యోగానికీ అప్లై చేయలేదు. యింతలోనే 'ఏజ్ బార్' అయి పోయింది.

రోగిష్టి దర్శన్‌తో ఈ యింట్లోంచి కాలు బయట పెట్టాలన్నా భయంగానే వుంది. కరుణ ఆలోచించి ఆలోచించి విసిగి పోతోంది.

ఆ రాత్రి బాగా తాగివున్నాడు సుధాకర్. కరుణ గదిలో డాలీ పడుకుంది. డాలీ యీ మధ్య తనకి తోచినప్పుడల్లా కరుణ గదిలోనే పడుకుంటోంది. కరుణనికానీ, డాలీనికానీ డాక్టర్ ఏమీ అనడం లేదు.

డాలీ అదమరచి నిద్రపోయింది. అప్పు డప్పుడు కరుణ మాదిరిగానే భుజాల వరకూ వున్న జుట్టుని మన్నగాడువ్వి రబ్బరుబాండు పెడుతూంటుంది. డాలీ చీర కడితే పొర బాటున చూసినవాళ్ళు కరుణా, డాలీ అక్కా చెల్లెళ్లనుకుంటారు.

మధ్య రాత్రివేళ డాలీ లేచి బాత్ రూమ్‌లో లైటు వేసింది. కరుణ మంచి నిద్రలో వుంది. ఆ యింట్లో చిన్న చిన్న విషయాలకి భయపడేవాళ్ళు లేరు. డాలీ చీకటికి భయపడి భయపడి చివరికి అలవాటు చేసుకుంది.

బాత్‌రూమ్‌లోంచి బయటికి వస్తూనే సుధాకర్ రెండు చేతుల్లో చిక్కుకు పోయింది. ఆ పిల్ల నోరు మెదపలేక పోతోంది. కాళ్ళూ చేతులూ తన్నుకుం టోంది సుధాకర్ బాగా తాగి పశుబలంతో వున్నాడు. అతనికి ఏమి తెలియడం లేదు. అతని చేతిని గట్టిగా కరిచేసి 'బచావ్' అంది డాలీ.

డాలీ పెట్టిన ఆ వెర్రికేక బంగ్లా అంతా ఒక్కసారి ప్రతిధ్వనించింది. కరుణ

బయటికి పరిగెత్తుకు వచ్చి చూసింది. అతని చేతిలో పిల్ల నిర్దాక్షిణ్యంగా నలిగి పోతోంది.

కరుణ డాక్టర్ గది తెరిచి ఎదురుగా వున్న రైఫిల్ తీసుకుని ట్రిగ్గర్ నొక్కింది. సుధాకర్ మత్తు వదిలిపోయింది. అతను కాలు పట్టుకుని చావుకేక పెట్టాడు.

డాలీ పరిగెత్తుకునివచ్చి కరుణ వొళ్ళో వాలిపోయింది. కరుణ శరీరం ఒక్కసారి చల్లబడి పోయింది. ఆమె ఆవేశంలో చేసిన పనికి యిప్పుడు విచారిస్తోంది. డాలీ ఆమెను పెనవేసుకుని వెక్కి వెక్కి ఏడుస్తూంటే 'నువ్వుపోయి పడుకో. ఏకు భయంలేదు' అని చెప్పి పంపేసి ఫామిలీ డాక్టర్‌కి ఫోన్ చేసింది.

డాక్టర్ చాలా డబ్బు ఖర్చుపెట్టి తమ్ముడికి బాగా వైద్యం చేయించాడు. అతను కారణం అడగనవసరం లేకుండా సుధాకర్ కట్టుకథ అల్లి చెప్పాడు. ఆ కథ గురించి అంతగా పట్టించుకోలేదు.

కరుణ ఈ మధ్య చాలా డల్‌గా వుంటోంది. దర్శన్ ఆమెను ఢిల్లీ ప్రయాణం కట్టిస్తోంది. దర్శన్ చెప్పే విషయాల్లో అర్థం వుందని గ్రహించింది కరుణ.

డాక్టర్ గదిలో కూర్చుని పుస్తకాలు చదువుతున్నాడు. డాక్టర్ పెదవుల మధ్య సందేహం బయటకు రానా? మాననా? అని కొట్టు మిట్టాడుతోంది. ఒకటా రెండా!? సరిగా గుర్తులేదు. చిన్నేళ్ళు గడిచిపోయాయి. కరుణ యీ యింటికి వచ్చింది. ఆలోచిస్తూంటే బాధ్యతలాంటిది ఏదో అతన్ని చీదరగా చూస్తోంది. వింత సేవా బిజినెస్, డబ్బు సంపాదించడం వీటి గురించే ఆలోచించాడు కానీ పెళ్ళి వయసులో వున్న పిల్ల యింకా అవివాహిత గానే వుందని ఒక్కసారి కూడా అనుకోలేదు. తను కన్నకూతుర్ని చచ్చినట్లు పెంచే ఓపిక లేక ఓ ఆయాగా నాలుగు మంచి మాటల్లో గవర్నెస్‌గా వూహించి తన యింట్లో కరుణకి ప్రత్యేకం అయిన స్థానం యిచ్చాడు.

ఆమె మంచి చెడులూ, కోరికలూ, వీటి గురించి మానవ మాత్రుడిగా వూహించలేక పోయాడు తమ్ముడు.

కరుణ అతని గదిలోకి వచ్చింది. సుధాకర్ యింకా ఆ యింట్లోనే వున్నాడు. అతన్ని తప్పించుకుంటూ బతికేందుకు ఆమెకు వోపికలేదు. డాలీ పెద్దదైంది. ఆమెకు బాగోగుల గురించి ఆలోచించే శక్తి పూర్తిగా పోయింది. డాక్టర్ వున్నాడు. చూసుకుంటాడు. లేనిపోని బంధాలు పెంచుకుని చివరికి ఏటూకాకుండా పోయేది తనే. తనకు రావలసిన డబ్బు ఏదో అడిగి తీసుకుంటే సరిపోతుంది.

ఇన్నిరకాలుగా ఆలోచిస్తూ అతని గదిలోకి అడుగు పెట్టింది. అతను ఖరీదైన సీసాలోంచి ఖరీదైన గ్లాసులోకి ద్రవాన్ని పోసుకుంటున్నాడు. మనసు బాగులేనప్పుడు రాత్రిపగలూతో నిమిత్తం లేదు అతనికి.

(ఇంకా ఉంది)



మీ ప్రియతమ నవలా రచయిత్రి

మాదిరెడ్డి సులోచన

నూతన నవలలు

మోహన రూప	–	10–00
లాహిరి	–	10–00
మరో ప్రేమ కథ	–	8–00
సంధ్యారాగం	–	7–50
అపరంజి	–	7–50
పుణ్యపురుషులు	–	7–50
గాజు బొమ్మలు	–	7–50
భార్య కోపవతీ....	–	6–00
నెరజాణలు-మగధీరులు	–	6–00
స్నేహ ప్రియ	–	6–00
ఇది నా దేశం	–	6–00
అమ్మకానికో అబ్బాయి – కొనటానికో కోమలి –		6–00

పాఠకుల కోరికపై వారి సెక్స్ సందేహాలను తీరుస్తూ - సమగ్రంగా ఆయా సెక్స్ సమస్యలను ఒక చోట చేర్చి విశదంగా తీర్చిదిద్దిన

డా॥ సమరం

సెక్స్-సైన్స్

4 సంపుటములు - ఒక్కొక్కటి 7-50

రీ ఎడిషన్ చేసి ఒ.మర్పిస్తున్నాము.

ప్రస్తుతకాల ఎన్నిక సమయంలో - ఉత్తమ సాహిత్యాన్ని అభిమానించి ఆదరించే గ్రంథాలయాలు పైవాటితోపాటు మరెన్నో మంచి పుస్తకాలు గల మా కాటలాగుకై నేడే వ్రాయండి. పరిశీలించండి !!

పాఠకుల మెచ్చిన నవలా మణిహారం!

గ్రంథాలయాలకు సాహిత్య మణికిరీటం!!

నవభారత్ వారి నవలలే!!!

ఎందు చేత?

- అవి ఉత్తమాభిరుచులకు దీటైనవి...
- యువతరాన్ని ఉజ్జ్వాత లూగించేవి...
- ఇంటిల్లిపాదీ ఇష్టపడి పోటీపడి చదివేవి...

పైగా

ఈనాడు వెలువడుతున్న నవలలతో పోలిస్తే ఎక్కువ పేజీలతో తక్కువ ధరకు లభించేవి

నవభారత్ సమర్పణలే!

1978 లో వెలువడిన మా నూతన నవలలు!

కొమ్మూరి వేణుగోపాలరావు

నవలలు

రైలు వెళ్ళిపోయింది	–	10–00
మనిషికి ఏం కావాలి ?	–	7–50
హౌస్ సర్జన్	–	7–50
సూర్యుడు దిగిపోయాడు	–	6–00

కె. రామలక్ష్మి రచనలు

డాక్టర్ ఐ లవ్ యూ	–	10–00
తిరుగుబాటు	–	6–00
చెలగాటం	–	6–00
దారితప్పిన తండ్రి	–	6–00
సుందరి / సావిత్రి	వికృతుల / పురుషోత్తం	7–50 / 6–00

అగ్నిపూలు

పారిపోయిన చిలక

అర్పణ

ప్రేమిస్తే ఏమవుతుంది ?

రాగమాలిక

రాగద్వేషాలు

శాంతి తీరం

తండ్రులూ. తీర్పు మీదే ?

తల్లిచాటు బిడ్డ

పూలనావ

అమృత హృదయాలు

యద్దనపూడి సులోచనారాణి	10–00
పురాణం సీత	7–50
డాక్టర్ కె.వి. కృష్ణకుమారి	7–50
,,	7–50
మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్	7–50
,,	7–50
చల్లిలం విజయలక్ష్మి	6–00
,,	6–00
కవనశర్మ	6–00
గోవిందరాజు సీతాదేవి	6–00
యలమంచిలి ఝాన్సీలక్ష్మి	7–50

ఒక శుభవార్త!

శ్రీ ఆరుద్ర

ఎన్నో ఏళ్ళు పరిశ్రమించి వెలువర్చిన ప్రశస్త రచన

సమగ్ర ఆంధ్ర సాహిత్యం

12 సంపుటాలతోపాటు కొత్తగా చేర్చిన మరో 4 సంపుటాలతో కలిపి 16 వాల్యూములు పునఃపరిశోధించి వివరణలతో సంస్కరించి త్వరలో మీకు సగర్వంగా సమర్పించబోతున్నాం.

నవభారత్ బుక్ హౌస్ ✦ ఏలూరు రోడ్డు, విజయవాడ-2

సైన్సులో సరదాలు

వంట ఇంట్లో సబ్మెరిన్

"సబ్మెరిన్" అంటే తెలుసు కదూ? నీళ్ళల్లో మునిగి ప్రయాణం చేయగల ఓడ. అందులో కొన్ని గదులలోకి నీళ్ళు రాకుండా జాగ్రత్తగా సీలు చేసేసి ఉంచుతారు. వాటిలో మనుష్యులు, యంత్రాలు ఆయుధాలు వగైరాలు ఉంటాయి. మరికొన్ని గదులు అవసరమైనప్పుడు తెరచుకుని నీళ్ళతో నిండి పోయే ఏర్పాటు ఉంటుంది. ఆ గదులలోకి నీళ్ళు ఎక్కగానే బరువు ఎక్కువై సబ్మెరిన్ నీళ్ళల్లో మునిగి పోతుంది. మళ్ళీ నీటి పైకి తేలాలి అంటే ఆ గదులలో చేరిన నీటిని బయటికి తోడేసి, గాలితో నింపే సదుపాయం ఉంటుంది. ఈ విధంగా కావాలనుకున్నప్పుడు నీటిలో మునిగి పోవడం గాని, నీటి పైకి తేలడం గాని చేయగలుగుతారు.

ఇంచు మించు ఇటువంటి సబ్మెరిన్ నమూనా మన ఇంట్లో తయారు చేసుకోవచ్చు. దీనికి కావలసిన సరంజామా ఏమంత ఖరీదైనది కాదు.

1 ఒక ఖాళీ హోమియోపతీ సీసా 2 పొడుగుపాటి గాజు జగ్ 3 పగిలి పోయిన రబ్బరు బుడగ


ఈ వస్తువులతో ఎవరు పడితే వాళ్ళే తయారు చేసుకునే పద్ధతి చూపిస్తా. గాజుజగ్‌లో ఇంచు మించు నిండుగా నీళ్ళు పొయ్యి.

ఒక డ్రాము సైజు ఖాళీ హోమియోపతీ మందు సీసా తీసుకుని అందులో సుమారు ముప్పావు వంతు నీళ్ళతో నింపి, మూతిని వేలితో మూసి, బోర్లించి జగ్గులోని నీళ్ళల్లో వదిలి పెట్టు. సీసాలో నీళ్ళు ఎక్కువగా పోస్తే అది జగ్గులోని నీళ్ళలో మునిగి పోయి అట్టడుక్కి చేరుకుంటుంది. సీసాలో నీళ్ళు తక్కువగా ఉంటే, నీళ్ళ మీద తేలుతూ ఉండి పోతుంది. నీళ్ళలో ఆ సీసా మునిగీ మునగనట్టు ఉండాలి. ఇది చాలా ముఖ్యం. ఈ తమాషా అంతా దీని మీదనే ఆధార పడి ఉంది. మూడు నాలుగు సార్లు ప్రయత్నిస్తే ఈ స్థితి రావడం కష్టం ఏమీ కాదు.

ఇప్పుడు పగిలిన రబ్బరు బుడగ ముక్కను సాగతీసి, జగ్గు మూతి మీద బిగించి, పురికొస తాటితో జారి పోకుండా బిగించికట్టు.

అంతే మన సబ్మెరిన్ తయారైంది.

రబ్బరు ముక్క మీద అరచెయ్యి పెట్టి, కిందికి అదుముతే మన గాజు సబ్మెరిన్ నీటి అడుగుకి వెళ్ళి పోతుంది. అరచెయ్యి నొక్కి ఉంచినంత సేపూ సబ్మెరిన్ మునిగే ఉంటుంది. అర చేతిని రబ్బరు ముక్క మీదనుంచి కొంచెం పైకి ఎత్తగానే సబ్మెరిన్ మెల్లిగా పైకి తేలుతుంది.




ఈ సబ్మెరిన్ నువ్వు చెప్పినట్టు వింటుందని నీ స్నేహితులతో కోతలు కోసెయ్యి. "కిందికిపో" అని ఆజ్ఞాపించి జగ్గు మూతి మీద ఉంచిన చేతిని మెల్లిగా కిందికి నొక్కు. సబ్మెరిన్ కిందికి వెడుతుంది. "పైకిరా" అని ఆజ్ఞాపించి, చేతిని కొంచెం పైకి ఎత్తు. సబ్మెరిన్ పైకి వస్తుంది. స్వల్పమైన నీ అరచేతి కదలికలు నీ స్నేహితులకు కనబడవు కనుక నువ్వు చెప్పినట్టు సబ్మెరిన్ వినడం చూచే వాళ్ళకు చాలా ఆశ్చర్యం కలిగిస్తుంది.

నువ్వు చేతిని కిందికి పైకి కదుపుతూ ఉన్నట్టు తెలిసినా సరే ఇంకా ఆశ్చర్యంగానే ఉంటుంది. ఏమంటే, నీ చెయ్యి సబ్మెరిన్‌ని కాదు సరికదా, ఆఖరికి జగ్గులోని నీళ్ళను కూడా ముట్టుకోవడం లేదుకదా. మరి సబ్మెరిన్ పైకీ కిందికీ కదలడానికి కారణం ఏమై ఉంటుందో?

రబ్బరు ముక్కతో చేసిన మూతను కిందికి నొక్కడం వల్ల జగ్గులోని నీటి మీద గాలి ఒత్తిడి ఎక్కువ అవుతుంది. ఈ ఒత్తిడి వల్ల సబ్మెరిన్ సీసాలోకి మరి కొన్ని నీళ్ళు ఎక్కుతాయి (సీసాలోపల గాలి దగ్గరగా నొక్కబడుతుంది.) సీసా బరువు ఎక్కువై కిందికి దిగుతుంది.

రబ్బరు మూతమీద చేతి బరువును తీసెయ్యగానే జగ్గులోని నీటిమీద గాలి ఒత్తిడి యధాస్థితికి వచ్చేస్తుంది. సబ్మెరిన్ సీసాలో ఒత్తిడి ఎక్కువగా ఉన్న గాలి, సీసాలోని నీటిని కొద్దిగా బయటికి తోసేస్తుంది. సీసా తేలిక అయి, పైకి తేలుతుంది.

డా॥ మహీధర నళినీమోహన్





వెలుగు వెనక

పి.వి.పార్థసారథి

ఆ వచ్చిన కుర్రాడు రాఘవయ్య మాస్టారికి ఖచ్చితంగా తెలీదు. అలా అని ఆ కుర్రాడి మొఖంమీద అనలేదు మాష్టారు. ఆ కుర్రాడే అన్నాడు, 'తన పేరు రామం' అనీ, 'తను ఫలానా సంవత్సరంలో, ఫలానా ఊళ్ళో మాష్టారి దగ్గర రెండో తరగతి చదివేన'నీను. రాఘవయ్య మాష్టారికి గుర్తు లేదు ఫలానా సంవత్సరంలో, ఫలానా ఊళ్ళో పని చేసినమాట నిజమేగాని, అప్పుడు ఈ రామం తనవద్ద రెండు చదివింది నిజమో కాదో మాష్టారికి గుర్తులేదు. మౌనంగా రామం చెప్పేది విన్నారు.

"నేను ఏమ్. బి. బి. యస్. చదివానండి" రామం అన్నాడు.

"సంతోషం!" అన్నారు మాష్టారు— తన దగ్గర రామం రెండు చదివే ఉంటే తన విద్యార్థి డాక్టరు అయినందుకు కొంచెం గర్వపడుతూ.

"హౌస్ సర్జన్సీ కూడా అయిందండి!"

"...ం!"

"ఏ ప్రభుత్వోద్యోగానికీ దరఖాస్తు చేయలేదండి!"

"అవకాశాలు లేకనా?" అన్నారు మాష్టారు.

"కాదండి. ఈ ఊళ్ళో ప్రాక్టీసు పెడదామనండి!"

ఈసారి మాష్టారికి ఆశ్చర్యంతో మాటలు రాలేదు.

రామం ప్రస్తుత విద్యా విధానం గురించి, నిరుద్యోగం గురించి ఇంకా రకరకాల అంశాలు గురించి చర్చించి, కారణంగా ఆ గ్రామంలో ప్రాక్టీసు పెట్టాలనుకొంటున్నట్టు తెలిపాడు.

రామం ఆలోచనా సరళికి మాష్టారు ముగ్ధులయ్యారు.

ప్రతి విద్యావంతుడూ రామంలా ఆలోచిస్తే దేశంలో నిరుద్యోగ రాక్షసి అంతరించటమేగాక, మారుమూల గ్రామసీమలకు విద్యాధికులవల్ల లభ్యమయ్యే సహాయాన్ని, తద్వారా సమాజ శ్రేయస్సు గురించి చర్చిస్తూ, ఇంకా అనేక విషయాలు ముచ్చటిస్తూ చివరగా రామంలాంటి అభ్యుదయ భావాలుగల యువకులకు తనలాంటి వారి సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు మాష్టారు.

రాఘవయ్య మాష్టారు ఆమాటలను మాటల్లోనే గాకుండా చేతల్లో కూడా చూపించి, ఆసాయంత్రం రామాన్ని మునసబుగారి వద్దకు తీసుకు వెళ్ళారు.

మునసబును చూసి రామం ఆశ్చర్యపడ్డాడు.

మునసబు — అంటే పుస్తకాల్లోనూ, సినిమాల్లోనూ చూపించే మునసబులా బుర్రమీసాలు, బానలాంటి బొజ్జ, పాదాల క్రింద పొరాడే పంచె, జరీకండువా—లాంటి వన్నీ ఉన్న వ్యక్తే మునసబు అని, మునసబుకో రూపం ఏర్పరచుకొన్నాడు రామం.

కాని ఈ మునసబు టెరికాటన్ — స్పోర్ట్సు బనియన్‌తో, నిగ నిగలాడే నిండు మొఖంలో మిలమిలా మెరుస్తూ పిసి కదా

నాయకుడిలా ఉన్నాడు. తన మనసులోని మునసబుకు, తనకు ప్రత్యక్షంగా ఉన్న మునసబుకు ఏవీ సంబంధం లేదనుకున్నాడు రామం.

అంతేకాదు, 'మునసబు కుర్రాడే క్రూర మునసబు!' అని కూడా అనుకొన్నాడు రామం.

డాక్టరు మునసబును 'క్రూర మునసబు' అనుకొన్నట్లుగానే మునసబు కూడా డాక్టర్ని, 'డాక్టరుకు పెద్ద వయసు లేదు కుర్రాడే. కుర్రడాక్టరు!' అని అనుకొన్నాడు.

తమ ఊళ్ళో కుర్ర డాక్టరు ప్రాక్టీసు పెడుతున్నందుకు కుర్ర మునసబుగారు చాలా సంతోషించటమే గాక తన అండదండలు ఎప్పుడూ ఉంటాయని అభయ హస్తమిచ్చారు.

దాన్ని చూసి రామం చాలా సంతోషించాడు.

ఈ ముక్క ఆనోటా ఈనోటా గ్రామం అంతా పాకింది. గ్రామస్థులు డాక్టర్ని వేనోళ్ళ పొగడటమే గాక తలా కాస్తా తమ చేయూత నిచ్చారు. ఫలితంగా మరో పది రోజుల్లో, రాఘవయ్య మాష్టారి పర్యవేక్షణలో, గ్రామానికి మధ్యగా ఉన్న ఖాళీ స్థలంలో, రెల్లు గడ్డితో కప్పబడిన 'హాస్పిటల్ భవనం' తయారయింది. వెదురు తడికలతో హాస్పిటల్‌ను డాక్టరు గారి కో గది, పరీక్షకో గది, మందూమాకుకో గది, పేషెంట్లు కూర్చోవటానికి వసారా–లాంటివన్నీ ఉన్నంతలోనే సర్ది ఉన్నంతగా తీర్చి దిద్దారు.

డాక్టరుగారు పట్టణం వెళ్ళి తనకు కావలసిన సరంజామా అంతా తెచ్చి హాస్పిటల్‌లో పొందుపరిచారు. ఓ శుభసమయాన గ్రామ మునసబుగారు హాస్పిటల్‌కు ప్రారంభోత్సవం చేశారు.

అలా ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, మరెక్కడో చదివి సంస్కారాన్నలవరచుకొన్న రామం అబద్ధం చెప్పాలంటే ప్రజాసేవ కోసం, నిజం చెప్పాలంటే జీవనోపాధికోసం ఆ వూళ్ళో హాస్పిటల్ ప్రారంభించాడు.

తను నిజమౌతోందా అన్న తన కోరిక నిజమయి ప్రత్యక్ష సాక్షిగా మిగలగానే రామం ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. రాఘవయ్య మాష్టారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

రకరకాల మనస్తత్వాలను పరిశీలించి, వివిధ రకాల పేషెంట్లను పరీక్షించి డాక్టరుగా తన బాధ్యత నాటికి నారు పాళ్ళా నిజాయితీగా నెరవేర్చి కాలక్షేపం చేయటమే గాక అంతో ఇంతో సంపాదించటమూ మొదలు పెట్టాడు రామం.

రామం పుణ్యమా అంటూ ఆ గ్రామం ఓ నెలరోజుల్నుంచి ఆరోగ్యంగా ఉంటోంది. ఈ నెల రోజులూ రామం హాస్పిటల్‌లోనే ఓ కుంపటి పెట్టుకుని తినో తినకో కాలక్షేపం చేశాడు. ఇక అలా కుదరటం లేదు. పేషెంట్ల రద్దీ ఎక్కువయింది. తీరుబడి తక్కువయింది. తన భార్య సీతను తీసుకు రావటానికి నిశ్చయించుకొన్నాడు రామం.

ఈ ముక్క మాష్టారి చెవిలోనూ, మునసబుగారి చెవిలోనూ వేశాడు. ఇద్దరూ ఆనందించి 'శుభం!' అన్నారు.

ఉండటానికి ఇల్లు లేదంటున్న రామానికి మునసబుగారు ఖాళీగా ఉన్న తను 'గెస్ట్ హౌస్' లాంటి చిన్న ఇల్లును శుభ్రపరచి రామానికి ఇచ్చారు.

రామం కృతజ్ఞతగా మునసబుగార్ని చూసి నమస్కరించాడు.

మునసబుగారు చిద్విలాసంగా నవ్వారు– ప్రజాసేవ చేసే మీలాంటి వారికి గ్రామాధికారిగా మీకు కావలసిన సహాయాన్నందించటం నా కనీస కర్తవ్యం అన్నట్లు.

మరో మూడు రోజులకల్లా రామం ఊరుకు వెళ్ళి సీతను వెంటబెట్టుకొని వచ్చి కొత్త ఇంట్లో దిగాడు. మరో ఆరు రోజులు ఆనందంగా ఆరోగ్యంగా గడిచి పోయాయ్.

సీతను తీసుకువచ్చిన వారం రోజులకు కుర్రమునసబుగారు రామం 'కుశలం' కనుక్కోవటానికి రామం ఇంటికి వచ్చారు.

"సౌకర్యం బాగుందా డాక్టరుగారూ?" తనని సాదరంగా ఆహ్వానించిన రామంతో అన్నారు మునసబుగారు.

"బాగుందండి!" రామం.

"ఇక్కడ చాలా బాగుంటుంది. అందుకే ఇక్కడ కట్టించాను ఈ ఇల్లు. ఈ ఇల్లంటే నాకు భలే ఇష్టం. మొన్నటివరకూ ఇక్కడే ఉండేవాణ్ణి. ఈ ఇల్లు కొంచెం ఇరుకుగా ఉందని ఈ మధ్యనే ఆ ఇంటికి వెళ్ళాను."

రామం ఏమీ మాట్లాడలేదు.

"ప్రాక్టీసు బాగా సాగుతోందా?" మునసబుగారే అన్నారు.

"మీ దయవల్ల!"

"మా దయ ఏముందండి, అది మీ చేతి చలవ!" చిరునవ్వు నవ్వారు మునసబుగారు పొగడ్తగా. ఇబ్బందిగా చూశాడు రామం, మునసబుగార్ని.


"అన్నట్లు ప్రక్క గ్రామం నుంచి కూడా పేషెంటు వస్తున్నారని విన్నాను నిజమా?" అన్నారు మునసబుగారు.

"నిజమేనండి!"

"శుభం!"

మరికొంచెంసేపు కుర్రమునసబుగారి మునలి సంభాషణ సాగాక సీత మునసబుగారికి రామానికి కాఫీ తీసుకువచ్చింది.

కాఫీ తెచ్చిన సీతను చూసి బ్రాన్పడి పోయేరు మునసబుగారు. ఆందానికే నిర్వచనం చెప్పగల అందం సీతది. ఆ



భూగర్భం నుంచి కరెంటు

మాగ్నెటో హైడ్రోడైనమిక్ విద్యుత్ జనరేటర్లను రూపొందించి, వానిని భారీ విస్తృత పారిశ్రామిక రంగంలో వినియోగించడంలో సోవియట్ యూనియన్ ప్రపంచంలో అగ్రస్థానం వహిస్తూ వుంది. ఈ జనరేటర్ల సాయంతో సరాసరి థర్మల్ శక్తి నుండి విద్యుత్ శక్తిని సృష్టించవచ్చు. 20,000 కిలోవాట్ల తొలి యం. హెచ్. డి. జనరేటర్ మాస్కో నగర విద్యుత్ సముదాయానికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తూ వుంది.

ఈ జనరేటర్‌ను ఇటీవల మరో కొత్త రంగంలో వినియోగించారు: అదే భూగర్భ విద్యుదన్వేషణా రంగం.

భూగర్భం నుండి ఒకటి, రెండు సెకండ్లలోనే శక్తివంతమైన విద్యుత్తును సేకరించడం సాధ్యమేనని ఈ జనరేటర్ రుజువు చేసింది. ఈ ప్రయోగం సందర్భంలో ప్రత్యేక విద్యుత్ పరిగ్రహణ పరికరాలను వాడడం జరిగింది. ఈ పద్ధతి ద్వారా భూమి పెంకులో 40 కిలో మీటర్ల అడుగున సేకరించబడిన, భూగర్భ విద్యుత్ విభాగం, భూగర్భంలో దాగిన అనేక పాతాళబిలాలను కనుగొనడానికీ, రాతి పొరల హద్దులను నిర్ధారించడానికీ శాస్త్రవేత్తలకు అవకాశం కల్పించింది.

వెలుగు వెనక

అందాన్ని చూసి చిత్తరువై అయ్యారు మునసబుగారు.

"నా భార్య సీత మునసబుగారూ!" అని పరిచయం చేశాడు రామం.

చలనం తెచ్చుకున్న కుర్రమునసబుగారు సీతను చూశారు. కాఫీ కప్పులు టీపాయ్ మీద పెట్టి, నమస్కరించి లోపలకు వెళ్ళిపోయింది సీత. సీతనే చూస్తున్న కుర్ర మునసబుగార్ని ఉద్దేశించి అన్నాడు రామం, కొద్దిగా బిడియపడుతూ.

"ప్రేమించి పెళ్ళి చేసుకున్నానండి!"

"చక్కగా ఉంది!" అన్నారు కుర్ర మునసబుగారు రామం వైపు చూడకుండా, సీత నుంచి దృష్టి మరల్చకుండా.

కుర్ర డాక్టరు తెగ ఇబ్బంది పడిపోయాడు. ప్రేమించి పెళ్ళి చేసుకోవటం చక్కగా ఉందో లేక పెళ్ళి చేసుకొన్న పెళ్ళాం చక్కగా ఉందో అర్థం కాలేదు కుర్ర డాక్టరుకు.

మరి కొంచెంసేపు అన్యమనస్కంగా సంభాషణ సాగించిన కుర్ర మునసబుగారు 'వెళ్ళి వస్తాను డాక్టరుగారూ!' అన్నారు— లోపలి గదులవైపు చూస్తూ.

"అప్పుడప్పుడు వస్తూండండి!" అని ఆహ్వానించాడు రామం.

"తప్పకుండా!" అన్నారు కుర్ర మునసబుగారు లోపలి గదులవైపు నుంచి చూపు మరల్చకుండా, రామం వైపు చూడకుండా.

ఈ పద్ధతి సుతరామూ నచ్చలేదు కుర్ర డాక్టరుకు. అయినా మర్యాదగా మూడడుగులు మునసబుగారి వెనకే వేసి, మునసబుగార్ని సాగనంపాడు.

పాపం కుర్ర మునసబు— ఉద్యోగం మాత్రం గౌరవప్రదమైన మునసబుగిరీయే గాని వయసు మాత్రం గౌరవ అగౌరవాలు తెలియని పైలాపచ్చీసు కుర్రది. ఇంట్లో రంభ లాంటి భార్య ఉన్నా వీధిని కనబడే వయసులో ఉన్న అందమైన అమ్మాయిలను చూచి మనసు పాడుచేసుకొనే పాడు రోగం కలవారు కుర్ర మునసబుగారు. సీతను చూసిన మొదటి క్షణం నుంచీ ఆయన హృదయం లయ తప్పింది. అంతే గాకుండా ఆ హృదయపు చీకటి పొరలలో సీత రూపం అందంగా అలజడి రేపుతోంది. ఫలితంగా వారం రోజులు యమ యాతన అనుభవించారో లేక ఏ యితర యాతన అనుభవించారో తెలియదుగాని వారం రోజులు తరువాత కుర్ర డాక్టరుగారి ఇంటికి మళ్ళా వచ్చారు కుర్ర మునసబుగారు.

అప్పుడు డాక్టరుగారు ఇంట్లో లేరు. డాక్టరుగారు ఇంట్లో ఉండరని మునసబుగారికి తెలుసు.

"డాక్టరుగారు ఇంట్లో లేరండి!" అంది సీత.

చిరునవ్వు నవ్వి లోపలికి వచ్చి కూర్చున్నారు మునసబుగారు.

మునసబుగారు ఏం చెబుతారా అని ఆందోళనగా చూస్తోంది సీత. డాక్టరుగారి భార్యతో ఎలా మొదలు పెట్టాలా అని ఆలోచిస్తున్నారు కుర్ర మునసబుగారు.

కొద్ది క్షణాలనంతరం గుండెనిండా ధైర్యాన్ని నింపుకొన్న కుర్ర మునసబుగారు వాటినిండా గాలి పీల్చుకొని అన్నారు.

"మీకు కనకాభిషేకం చేయిస్తానండి!"

సీత ఆశ్చర్యపోయింది. సీతే కాదు ఎవరయినా ఆశ్చర్యపోతారు. గాలికి తోడమ్మట తిరిగే 'అవారా' గాణ్ణి అమెరికా అధ్యక్షుణ్ణి చేస్తానంటే ఎవరయినా ఆశ్చర్యపోక ఆనందపడరు.

అలా ఉంది సీత పరిస్థితి.

"మీరు డాక్టరుగార్ని ప్రేమించి పెళ్ళి చేసుకొన్నారా?" అన్నారు కుర్రమునసబుగారు. మొదటి మాటకూ రెండో మాటకూ సంబంధం లేకుండా.

సీత ఏమీ మాట్లాడలేదు.

"మీరు చాలా అందంగా ఉన్నారు!"

(36వ పేజీ చూడండి)

ఒలంపిక్ పోటీదార్లకు వసతి గదులు

ఒలంపిక్ గ్రామంలోని హాస్టళ్లకు ఫర్నిచరు నమూనాను ఎన్నుకోవడం జరిగింది. దీనికిగాను జరిగిన పోటీలో అనేక విదేశీ సంస్థలు పాల్గొన్నాయి. సోవియట్‌లో తయారైన ఫర్నిచరు ఉత్తమమైనదిగా నిర్ణయించబడింది. క్రీడాకారులకు కేటాయించే గదులు లోపల సౌకర్యంగా వుండడమేగాక, చూపరులకు అందంగా వుండేలా తీర్చిదిద్దబడ్డాయి. ఒక గదిలో ఇద్దరు క్రీడాకారులు బసచేస్తారు. వీరిలో పొడవైన వారికి కూడా సరిపోయే విధంగా పడకలు ఏర్పాటు చేయబడ్డాయి. పడక ప్రక్కనే కుర్చీగా కూడా పనికివచ్చే బల్ల ఏర్పాటు చేయబడింది. ప్రతి ఒక్కరికీ ఒక వార్డ్‌రోబ్, ఒక అందమైన చిన్న బల్ల, మెత్తని కుర్చీలు గదిలో చాలా అందంగా అమరేలాగ ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటితోపాటు ఎలక్ట్రిక్ స్టౌతో కూడిన వంటగది, భోజన పదార్థాలు, భోజనశాల ఏర్పాటు జరిగింది. క్రీడాకారులు తమ స్వంత ఇండ్లలో వున్నట్లుగా చూడడానికి అవసరమైన సమస్త సదుపాయాలు కల్పించబడ్డాయి.

ఈ గదులలో క్రీడాకారుల తొలిజట్టు 1980 జూన్ 28వ తేదీన ప్రవేశిస్తుంది.

(గత సంచిక తరువాయి)


నీవెవ్వరిదానవు ? నీపరిస్థితి జాలి గొల్పుచున్నది. దుఃఖావేశ వివశవైయున్న నిన్ను జూచిన చాల కష్టములలోనున్నట్లు కన్పట్టుచున్నది.
అమ్మా! నాపతి జూదమాడి సర్వస్వము పోగొట్టుకొని అరణ్యములకు వచ్చెను నేను వారివెంట నడవలెనుంటిని కాని అతి ఆకలితోనున్న నాపతి, దైవఘటనచే గాఢనిద్రలోనున్న నన్ను విడిపోయెను ఆమహానుభావునన్వేషించుచు తిరుగుచుంటిని
అలాగా తల్లీ! దుఃఖింపకుము. ఈమందిరము నీదిగా భావించి నాయొద్దనుండుము. నీకేలోటు రానీయను నీపతిని వెదకుటకై భూసురోత్తముల నంపెదను ......
కృతజ్ఞురాలను మహాదేవీ!. నేను సైరంధ్రినైయుండియు ఒకరువిడచిన అన్నము ముట్టను నాపతినన్వేషించుటకు వెళ్లు బ్రాహ్మణులతో తప్ప అన్యపురుషులతో సంభాషింపను అట్లయిన యిచ్చట నుండగలను.
2-89 303
గుణవతీ! నీకిష్టమైనట్లే ఉండవచ్చు నాకుమార్తె సునంద నీకు తోడుగనుండ గలదు ఆమెతో మసలుచునుండిన నీకు కొంత దుఃఖోపశమనము కలుగును
ఏమి!! ఈ భయంకర అగ్నిజ్వాలల నుండి నాపేరున పిలిచి ఆర్తనాదము చేయుచున్న వారెవ్వరు?
నలమహారాజా! రక్షింపుము కదలలేకున్నాను. ఈ అగ్ని బారినుండి నన్ను రక్షింపుము
2-90 304
రాజా! నేను కర్కోటకుడను నాగకుమారుడను కర్మవశమున బ్రహ్మఋషి శాపమునకు గురియై కదల్లలేకున్నాను నన్ను రక్షింపు నీకు ప్రత్యుపకారము చేసెదను
నాగకుమారా! ఈ సరోవర తీరమున విడువమందువా? నీకిక అగ్నిభయము లేదు
రాజా! పది అడుగులు వేసి నన్ను విడువుము నీకు శ్రేయః ప్రాప్తి జేసెద
అబ్బా! కర్కోటకా! కాటు వేసితివా! ఇదియా నీ ప్రత్యుపకారము?
వికృత రూపము వచ్చెనని విచారించకుము నలమహారాజా!
2-91 305
నా విషము నీలోనున్నంత కాలము విషోరగ, రాక్షస, పిశాచ, శత్రునివహంబుల వలన భయముండదు
నీకు నిజరూపము కావలసినప్పుడు నన్ను తలంపుము అంత ఈ నాగవస్త్రము నీయొద్దకు వచ్చును ఇది ధరించినంతనే మీపూర్వపు రూపు మీకువచ్చును
చాల సంతోషము నాగకుమారా
ఇంతటినుండి నీవు బాహుకుడను పేరున అయోధ్యాధీశుడగు ఋతుపర్ణ మహారాజు కొలువున చేరి కాలక్షేపము చేయుము.. ఇక నాకు సెలవు
రూపు చెడి నలుడు బాహుకుడై కర్కోటకుని ఆదేశానుసారము ఇక్ష్వాకు కులజుడైన ఋతుపర్ణుని యొద్దకు బయలుదేరెను
2-92 306
[ఇంకా వుంది]

సీరియల్

ఆకర్షణ-వ్యామోహం



కమనశర్మ

శంకరరావు తను తిరిగి ఇండియా వెళ్ళిపోడానికి నిశ్చయం చేసుకొన్న విషయం ప్రొఫ్. బ్రౌన్‌తో చెప్పేసాడు. డిగ్రీ చేతికి రాగానే ప్రయాణం పెట్టుకొన్నాడు. పార్వతి ఉద్యోగం మానేసింది. వనజని, రంగస్వామిని విడిచిపెట్టి వెళ్ళడానికి చాలా బాధపడ్డారు. వనజ పెళ్ళికిగాను పార్వతి ఒక ఖరీదైన ప్రెజెంటు కొని "మీ అమ్మగారు లేరు. కనీసం నీ అక్క స్థానంలో నిలబడి నీ పెళ్ళి జరిపించాల్సిన నేను, తప్పక వెళ్ళిపోతున్నాను. శంకరరావుగారికి మూడేళ్ళే వాళ్ళ కాలేజీ సెలవు యిచ్చింది" అంది వనజ చేతిలో పెడ్తూ. వనజతో అవిధమైన చుట్టరికం కలుపుకోడానికి ఆస్ట్రేలియా వచ్చిన కొత్తలో భయపడింది. కాని ఆ క్షణాన్న పార్వతి మనస్ఫూర్తిగా ఆ మాటలంది.

"మీరీ దేశం వచ్చినరోజున నేనే మిమ్మల్ని రిసీవ్ చేసుకొన్నాను. కాని ఈరోజున మీరు వెళ్ళిపోతుంటే ఎయిర్‌పోర్ట్‌కి రాలేని పరిస్థితుల్లో వున్నాను. ఏమనుకోకండి" అన్నాడు రంగస్వామి.

"డోంట్‌సే దట్!" అన్నాడు శంకరరావు రంగస్వామి భుజంమీద చెయ్యి వేస్తూ.

వనజ పార్వతికి బొట్టుపెట్టి చీర ఇచ్చింది. బాబుకి ఓ పెద్ద హెలికాప్టర్ బొమ్మ యిచ్చింది. దాన్ని చూడగానే బాబుకి జరిగిన ప్రమాదం, ఓ ప్రాణాన్ని రక్షించటానికి కొన్ని వందలమైళ్ళ నుంచి హెలికాప్టర్ రావటం గుర్తుకువచ్చింది శంకరరావుకి. మనిషి ప్రాణానికి కిక్కడున్న విలువ తను వెళ్ళబోతున్న స్వంత దేశంలో లేదు.

మెల్‌బోర్న్‌లో బయల్దేరి సిడ్నీలో ఒకరోజు గడిపి కాంటాస్‌లో సింగపూర్ చేరుకోడానికి సిడ్నీ విమానాశ్రయం చేరారు. అక్కడ విమానంకోసం వెయిట్‌చేస్తుంటే భారతీయుల దుస్తుల్లో వున్న ఆస్ట్రేలియన్ దంపతులు వచ్చి పలకరించారు,

"మేము ఇండియా వెళ్తున్నాం. మీరో?" అంటూ.

"మేము అక్కడకే! అయితే సింగపూర్‌లో ఒకరోజు ఆగుతాం" అంది పార్వతి.

కబుర్లలో వాళ్ళకి భారతదేశపు సంస్కృతిపట్ల చాలా గౌరవం అని చెప్పారు. వాళ్ళ దుస్తులా విషయం తెలియజేస్తూనే వున్నాయి!

(గత సంచిక తరువాయి)

"మాకు మీ దుస్తులంటే చాలా గౌరవం. అందుకనే మీ దేశం వెళ్తూ అవి ధరించాము. కాని మాకు ఆశ్చర్యం కలిగించే విషయం మీలో కొంతమంది మా దేశం వచ్చి వేషధారణలో మమ్మల్ని అనుకరించటం" అంది ఆ వనిత.

శంకరరావు నవ్వి "మీరు నన్ను క్షమిస్తే ఒక మాటంటాను. మావాళ్ళ మాక్సీలు అవీ వేసుకొని మీలా వుండాలనుకోడం ఎల్లాంటి వ్యామోహమో, మీరు మాలా చీరలు, పంచెలు కట్టుకోవాలనుకోడం అల్లాంటి వ్యామోహం కాదా! ఇవి ఆయా దేశ వాతావరణాలనుబట్టి సాంఘికావసరాలనుబట్టి ఏళ్ళతరబడి మారుతూవచ్చి అత్యనుకూలంగా తయారై స్థిరపడినవి. ఒకటి గౌరవం అయినది, మరొకటి కానిదీ అన్నది ఒప్పుకోను. ప్రతిదాంట్లోను అందం ఆకర్షణ, గౌరవం వున్నాయి. చూసేవాళ్ళనుబట్టి, సమయాన్నిబట్టి కన్పిస్తాయి" అన్నాడు.

"ఒక దేశంవారివి మరొకరికి నప్పవంటారా? భారతదేశీయులై మీకు మీ దేశపు ఔన్నత్యంమీద గౌరవం లేకపోవడం ఆశ్చర్యం" అన్నాడతను.

"నేను ఆమాట అనలేదు. మావి మాకెంత గౌరవప్రదమో మీవి మీకు అంతే! నేను మెల్‌బోర్న్‌లో పంచెలు కట్టుకొనే తిరిగాను. అందులో అగౌరవమైనది వున్నదని నేననుకోలేదు. భారతీయుడిగా, భారతీయుల దుస్తులపట్ల గౌరవం వుంది. కాని నేనుకూడా ముచ్చటపడి కోట్లు పాంట్లు కొనుక్కున్నాను. తొడుక్కున్నాను. పార్వతి కూడా మేక్సీలు కొనుక్కొని ధరిస్తే అది ఒక ఆకర్షణ, కుతూహలం మాత్రమే! మీరు చీరలు కొనుక్కొని సింగారించుకొంటే అది అలంకారపట్ల స్త్రీలకి సహజంగా వుండే మోజు కిందే అనుకొంటున్నాను" అన్నాడు శంకరరావు.

"నేను వివేకానంద ఉపన్యాసాలు చదివి ప్రభావితురాల్నయ్యాను. మీ దేశంపట్ల గౌరవం పెంచుకొన్నాను" అంది ఆ వనిత.

"మా ఆలోచనావిధానాలు మీకు నచ్చవచ్చు. మాకు మీ పాశ్చాత్యుల ఆలోచనా విధానాలు నచ్చవచ్చు. మా స్వాతంత్ర్యయోధుల్లో చాలామంది పాశ్చాత్యుల ఆలోచనా విధానాన్ని అలవరుచుకొన్న వారే. కాని ప్రతివారు పరాయివాటిని వాళ్ళకి అనుగుణంగా మార్చుకోవాలి! రామకృష్ణ పరమహంస ఒకచోట 'పర ధర్మం యెంత ఆకర్షణీయంగా కనిపించినా అది స్వధర్మంకాదు. భూమి మీది ప్రాణులు సూర్యుడెంత ఆకర్షణీయంగా కనిపించినా అక్కడికి పోరాదు' అంటాడు."

"మీరు మిగిలిన భారతీయుల్లా మీ దేశపు గొప్పలు చెప్పడంలేదు. కాని వాళ్ళెవర్లు మీ అంత వెల్ ఇన్‌ఫార్మ్‌డ్ అని అనిపించలేదు.'

"థాంక్స్! నాకు మా దేశంలోను మీ దేశంలోను ఒకరకం జనం తగిలారు. ఆ రెండు జాతుల అభిప్రాయం పరస్పర విరుధాలైన సూక్ష్మంగా ఆలోచిస్తే ఒకటే! మేం గొప్పవాళ్ళం. ఆ విషయం విదేశీయులు కూడా ఒప్పుకొంటున్నారు. అందులో అనుమానంలేదు' అన్నది. ఇందులో పరస్పరం విరుద్ధమైనది ఈ రెండు జాతులు రెండు దేశాలకి చెందటం. పోతే ఈ జాతులు రెండింటికి అహంభావం కామన్."

"అంతేనంటారా!" అన్నాడా ఆస్ట్రేలియన్.

"నా ఉద్దేశంలో మాలో కొన్ని మంచి గుణాలున్నాయి. కొన్ని బలహీనతలున్నాయి. మా సొసైటీలో కొన్ని లోపాలున్నాయి. కొన్ని సుఖాలున్నాయి. మీలోను మీ సొసైటీలోను అంతే! అవి అల్లా ఎందుకున్నాయంటే వాటి వాటి చరిత్రలు కారణం. ఒకదాన్ని పూర్తిగా తీసేసి దాని బదులు మరోదాన్ని పూర్తిగా సబ్‌స్టిట్యూట్ చెయ్యడం మంచిపని కాదు. మా రెలిజన్‌లో చాలా స్టుపిడిటీస్ వున్నాయి. మీదాంట్లోను వున్నాయి. వాటిని తొలగించి చూస్తే రెండు మతాల్లోను పెద్ద భేదం వుండదు. రెండూ మానవతావాదాన్నే బోధిస్తాయి. ఆస్ట్రేలియాలో వున్నప్పుడు క్రిస్‌మస్ వేడుకల్లోను ఇండియాలో వున్ననాడు సంక్రాంతి వేడుకల్లోను పాల్గొనలేనివాడు చుట్టూ వున్న ఆనందంలో పాలుపంచుకోలేనివాడు దుఃఖంలోను పంచుకోలేడు."

"మీరు నాస్తికూలా?" అని అడిగింది ఆస్ట్రేలియన్ వనిత.

"పూర్తిగాకాదు."

జరిగిన కథ-14. కొత్త జీవితం గడపటానికి స్వదేశం నుండి ఆస్ట్రేలియా వెళ్ళిన శంకరరావుని, పార్వతిని — రంగస్వామి, ప్రొ. బ్రౌన్‌లు సాదరంగా ఆహ్వానించి వాళ్ళ ఫ్లాట్‌కి తీసుకు వెళ్తారు. పార్వతి టీచర్ ఉద్యోగానికి ప్రయత్నించి నిరాశ చెందుతుంది. తర్వాత కొన్నాళ్ళకు ఒక బట్టల కంపెనీలో ఉద్యోగానికి చేరుతుంది. ఉన్నంతలో 'వినాయక చవితి' పండుగ జరుపుకుంటారు శంకరరావు దంపతులు. శంకరరావు పనిచేస్తున్న యూనివర్శిటీలోని విద్యార్థులు తమ జీతాలు తగ్గించాలని ఆందోళన చేస్తూంటారు. శంకరరావు, రంగస్వామి కారును కొందామని ప్రయత్నాలు జరుపుతుంటాడు. హరే రామ, హరే కృష్ణ సమాజంలో చేరిన హారీకి అతని తల్లి 'జోన్' పడే బాధను తెల్పి, ఇంటికి వచ్చేయమంటాడు శంకరరావు. స్మిత్‌ల ఇంటికి భోజనానికి వెళ్తారు శంకరరావు, పార్వతి. పాశ్చాత్య నాగరికతా మోజులో పడిన భర్త కోసం వేషధారణ మార్చుకున్నా, షీల వ్యామోహంలో పడిన శంకరం దేశం కాని దేశంలో తనకి అన్యాయం చేస్తాడేమోనని వాపోతుంది పార్వతి. ఒకళ్ళమీద ఒకళ్ళు నిఘా వేసుకుంటూ ఉంటారు శంకరం దంపతులు. షీలతో అతిచనువుగా ప్రవర్తించినందుకు కృష్ణని శంకరరావు క్షమాపణలు కోరుకుంటాడు. ఆ వాతావరణం మారిస్తేగాని శంకరం దక్కడనుకొని స్వదేశాగమనానికి సిద్ధం చేస్తుంది పార్వతి. ఇంతలో కారు ప్రమాదంలో రంగస్వామి భార్య లక్ష్మి చనిపోతుంది.


కళ్ళకు కాటుక రేఖ, ముఖాన మెరిసే కుంకుమ బొట్టు, సిగలో ముద్దబంతి పూలు,
ఒళ్ళంతా వయ్యారి విమల్ పరికిణీ, ఓణి.
విమల్ వారి ప్రత్యేక కానుక
పరికిణి
కో ఆర్డినేట్స్
ప్రతి పరికిణీ కో-ఆర్డినేట్
తోనూ పరికిణీ, జాకెట్, ఓణి
ఈ మూడూ ఒకే పేకెట్‌లో
లభిస్తాయి—మీకు నచ్చే
తీరులో. అవి 20
ఉత్రూతలూపే డిజైన్లలో,
రంగుల్లో.
VIMAL
A RELIANCE PRODUCT
పరికిణి
కో ఆర్డినేట్స్
కంటికి ఇంపు, వంటికి సొంపు

ఆకర్షణ-వ్యామోహం



''అంటే !''

''రెలిజన్‌లో మూడు భాగాలు మానవతా వాదాన్ని బోధించే భాగం పెద్ద భాగం. వినోదాలు వేడుకలు, ప్రార్థనలు లాంటి ప్రమాదరహితభాగం రెండోది మూడోది దేవుడికో పేరు పెట్టి ఆ దేవుడి పేరు మీద ప్రజల్ని బెదిరించడానికిగాను పూజార్లు ఏర్పరచిన భాగం ఇది లేకపోతే ప్రపంచంలో నీతి నిలబడదని వీళ్ళు వాదిస్తారు తమకి నిజంగా నమ్మకపోయినా. ఈ మూడో భాగం పట్ల నాకు నమ్మకంలేదు మొదటిదానిపట్ల విపరీతమైన నమ్మకం వుంది. రెండో భాగం పట్ల అభ్యంతరంలేదు ''

''వెరీ ఇంటరెస్టింగ్. మీ దేశం వెళ్లి మేము సాధించేది ఏమీ లేదంటారు ?''

''అల్లా అనను. మానవతావాదం పెంపొందాలంటే మరో ప్రాంతంవారి గురించి తెలుసుకోవాలి. మరో ప్రాంతంవారి గురించి తెలియాలిఅంటే యాత్రలు చెయ్యాలి. క్రిస్టియానిటిలో లేని మంచి హిందూమతంలోను, హిందూమతంలో లేనిది క్రిస్టియానిటీలోను వుంటుందనుకోను. మతాల వ్యామోహంలో దేశాటనలు చేస్తే ప్రపంచం సరిగ్గా కనపడదు. దుస్తులు, వేషధారణ అవసరంబట్టి ఏర్పడ్డవాటిగా కాక గౌరవం, అగౌరవం అంటగట్టి చేస్తూపోతే ఆరోగ్యాలు దెబ్బతింటాయి నడుము సరిగ్గా కవర్ చేసుకోక ఇండియన్ ఆడవాళ్లందరికి ఆస్ట్రేలియాలో నడుంనొప్పులు వచ్చాయి ''

''ఈయనతో మీరు చర్చలుచేస్తూవుంటే మీ ప్లేన్ వెళ్లిపోగలదు. ఈయన ఇండియాలో లెక్చరర్. ఉపన్యాసాలివ్వడం ఈయన వృత్తి'' అంది పార్వతి మధ్యలో కల్పించుకొని.

''ఆయనతో మేము ఏకీభవించినా ఏకీభవించక పోయినా ఆయన చెప్పినదాంట్లో ఆలోచించదగ్గ విషయాలు వున్నాయని అనిపిస్తోంది భారత దేశాన్ని గుడ్డిగౌరవంతో కాక కళ్లు విప్పుకొని గమనిస్తాం'' అన్నారు వాళ్లిద్దరు


''బెజవాడలో గోరా అని ఒక ఆయన వున్నాడు ఆయన్ని కలుసుకోండి గాంధీ అంత గొప్పవాడు. ఇద్దరు దార్లు వేరైనా ఇద్దరి లక్ష్యం ఒకటే ! ఇద్దరి చిత్తశుద్ధి ఒకటే ! మాకు బతికున్న గాంధీ ఆయన'' అన్నాడు శంకరరావు. ఆపైన కాయితంమీద తన ఎడ్రస్ యిచ్చాడు; ఆ చుట్టుపట్ల వున్నప్పుడు వచ్చి ఒకటి రెండు రోజులు తమతోపాటు గడపమని ఆహ్వానిస్తూ.

బాబు, శంకరరావు పార్వతి కాంటాస్‌లో బయల్దేరి సింగపూర్‌లో దిగి, ఎయిర్‌లైన్సువారు కుదిర్చిన హోటలుకి జేరుకొన్నారు అదో పెద్ద హోటలు. రాత్రిపూట దీపాల వెలుగులో కళ్లు జిగేలుమనేలా వుంది.

సింగపూర్ ఈక్వేటర్‌మీద వుంది. ఎయిర్ కన్‌డిషన్డ్ రూములోకి వెళ్లి వేసుకొన్న స్వెట్టర్లు ఓవర్‌కోట్లు మంచాలమీద పారేసి చన్నీళ్లస్నానం చేస్తేగాని ప్రాణం తేరుకోలేదు. టెంపరేచర్ తొంభై డిగ్రీలు ఫారెన్‌హీట్ వుంది. పైగా గాలిలో చమటపోసేలా తేమ.

బట్టలు మార్చుకొని డైనింగ్ హాల్‌కి వెళ్లారు. అక్కడ వెజిటేరియన్ ఫుడ్ కావాలంటే వాళ్లు తెల్లమొహంవేసి ఆఖరికి మిల్క్ షేక్స్ పట్టుకువచ్చి పెట్టారు. అవి తాగి మనిషికి ఎనిమిదేసి సింగపూర్ డాలర్లు ఖరీదు వున్న కూపన్‌లు ఎయిర్‌లైన్సు వాళ్లిచ్చినవి వాళ్లకి దానంచేసి తిరిగివచ్చారు. అలిసిపోయి వుండటంచేత ఆకలి తీరకపోయినా రూములో పడుకోగానే మత్తుగా నిద్రపోయారు.

మర్నాడు పొద్దున్న కార్న్‌ఫ్లేక్స్, బ్రెడ్, కాఫీ తీసుకొని ఊరు మీద పడ్డారు టాక్సీ ఎక్కి. ఆస్ట్రేలియా వెళ్లేటప్పుడు ఇదే సింగపూర్‌లో విమానం చెడిపోయి భోజనాలు ఆలస్యం అయితే

సంక్రాంతి దృశ్యాలు

ఫోటోలు : ఎస్. శివన్నారాయణ.

ఏమన్నా కొనుక్కునితిందామంటే ప్రభుత్వంవారు ఇచ్చిన ఫారిన్ ఎక్చేంజి అక్కడే అయిపోతుందేమో నన్న భయంతో, ఎంతో పొదుపుగా వాడుకోవడం గుర్తుకువచ్చింది శంకరరావుకి.

షాపింగ్ సెంటర్లో దింపుతూ టాక్సీ డ్రైవర్ అడిగాడు "ఏమన్నా కొంటారా ?" అని.

"లేదు ఫ్రెంఢ్సుంటే చూడటానికి వచ్చాం" అన్నాడు శంకరరావు. శంకరరావుని ఆస్ట్రేలియాలో చాలా మంది హెచ్చరించారు "సింగపూర్‌లో టాక్సీడ్రైవర్లు, పాదచారులు అందరు బ్రోకర్లే! వాళ్లు మిమ్మల్ని వాళ్లకి తెలిసిన షాపులకి తీసుకువెళ్లి మీచేత కొనిపించి షాపువాళ్ల దగ్గర కమీషన్ వసూలుచేసుకొంటారు. షాపువాళ్ళు ఈ బ్రోకర్లను చూడగానే వాళ్ల కివ్వాల్సిన కమిషన్ కూడా మన బిల్లులో తెలివిగా కలిపేస్తారు ధరలు పెంచి. జాగ్రత్త" అంటూ.

సింగపూర్ ఫ్రీపోర్టు అవడంవల్ల అన్నీ చవక. అందుకని షాపింగ్‌కోసం శంకరరావులాంటి వాళ్ళు చాలామంది దిగుతారుట. వాళ్లకి గైడ్సుగా బ్రోకర్లు తయారవుతారు. చాలామందికి అదే జీవనంట సింగపూరులో.

బజారులో దిగిన శంకరరావు, పార్వతిని బాబుని తీసుకొని ఇండియన్ హోటలుకు వెళ్ళాడు. అక్కడ పొట్ట పట్టినన్ని దోశెలు, ఇడ్లీలు పెట్టించాడు. రాత్రి వరకు భోజనం లేకపోయినా పరవాలేదు.

దోశెలు తిని కిళ్లీ వేసుకొన్న పార్వతి "ఇండియా వెళ్తున్నామంటే మల్లెపూలు తెలుగు సినిమాలు అన్నీ ఉంటాయన్న ఊహ చాలా ఆనందం కలిగిస్తోంది" అంది.

"నాగేశ్వరరావుమీద ఎన్టీ రామారావుమీద బెంగపెట్టుకొన్నావా ?" అని శంకరరావు హాస్యం చేసాడు.

"మీకు మహా జ్యోతిలక్ష్మి డాన్సున్న సినిమా చూడాలన్న కోరిక లేనట్టు". అంది పార్వతి.

ఇండియాకి మరో ఇరవైనాలుగు గంటల్లో వెళ్ళిపోతున్నామన్న ఆనందంలో మునిగిపోయారిద్దరు. సింగపూరు రాగానే ఇండియాకి చేరిన భావం సగం వచ్చేసింది. షాపింగ్ కొంత చేసుకొని చీరలు కొనడానికి బయల్దేరారు. వీళ్లిద్దరు తెలుగు మాట్లాడుకొంటూ నడుస్తుంటే ఒకామె వచ్చి "మీరు తెలుగువారా ?" అంది అరవ తెలుగు యాసతో.

"అవును" అంది పార్వతి. ఆవిడతో మాటలు పెంచుకోవద్దని శంకరరావు చేస్తున్న సౌంజ్ఞలను పట్టించుకోకుండా, "మీరో ?" అని అడిగింది.

"మేము తెలుగువాళ్లమే! నాయుళ్లం. నేనిక్కడ డాక్టర్ని" అంది.

ఆమె ఆపైన "ఎక్కడకి వెళ్తున్నారు ?" అని అడిగింది.

"చీరలు కొనడానికి" అంది పార్వతి తెలుగు ఆవిడ కంపెనీ దొరికినందుకు సంతోషిస్తూ ఫలానా షాపుకి అనికూడా చెప్పింది.

"పదండి నేను అక్కడికే" అంది ఆమె దారితీస్తూ.

పై వారమే!

ప్రారంభం!

జీవిత మాధుర్యం

రచన:

సరలక్ష్మీదేవి

చీరలు కొన్నాక వచ్చినామె "సెలవమ్మా! మీ స్నేహితులెవరైనా సింగపూరు వస్తే నా ఎడ్రసియ్యండి" అంటు ఎడ్రస్చిచ్చి వెళ్లిపోయింది.

పార్వతి "చాలా మంచిఆవిడ కదండి" అంది.

"చాలా మంచి ఆవిడే! ఆవిడ డాక్టరేమిటి నా మొహం! మంత్రసానిలా ఉంది" అన్నాడు శంకరరావు.

"పోనీ మంత్రసానే! కాని తన పని మానుకొని మనకి తోడు వచ్చింది కదా!"

"మనం ఇండియాకి సగం దూరం వచ్చాం. అప్పుడే ఇండియాలో ఉండే మోసాలు మొదలయ్యాయి."

"మీరు నష్టపోయినదేమిటో ?"

"ఆవిడ మనతో రావటంవల్ల షాపువాడు ఆవిడకివ్వాల్సిన కమిషన్ మన బిల్లులో కలిపేయడమే!"

"ఆడవాళ్లలో బ్రోకర్లుండరు."

"అల్లాగా ? పోనీ మనిద్దరం వెనక్కి అదే షాపుకు వెళ్లి చూద్దాం. ఇప్పుడావిడ అక్కడ తన కమిషన్ వసూలుచేసుకొంటూ వుంటుందని నా నమ్మకం."

"అక్కడుండదు అని నా నమ్మకం."

"సరే పందెం. ఆవిడ వుంటే మనం ఇండియా వెళ్లాక నువ్వు ఒక నెలపాటు తెలుగు సినిమాలు చూడకూడదు. నేను ఓడిపోతే రామారావు సినిమా, నాగేశ్వరరావు సినిమా ఒకేరోజున చూపిస్తాను."

"పందెం వద్దులెండి. కుతూహలంకి వెళ్లి చూద్దాం."

ఇద్దరు ఆ చీరల కొట్టు దగ్గరకి వెళ్లేసరికి ఆ నాయుళ్లావిడ ఓ చీర ఇమ్మని షాపతను బ్లాక్ పీస్ మాత్రమే ఇస్తానంటున్నాడు. పార్వతిని

[32వ పేజీ చూడండి]

'హషిష్' దొంగరవాణా అపూర్వంగా చేసిన యువచతుష్టయం ఆటకట్టు!



రిచర్డ్ బూటన్

అది 1975 జూన్ 18 బుధవారం. ఆ రోజు బొంబాయిలో కుండపోతగా వర్షం కురిసింది

పగలంతా తడిబట్టలతో, నానిపోయిన బూట్లలో చాలా చికాగ్గా గడిచిపోయింది సూర్యాస్తమయం తర్వాత వాతావరణం కాస్త మెరుగయ్యే సూచనలు కన్పించాయి రాత్రి 10 గంటల ప్రాంతంలో శాంతా క్రజ్ పోలీసు స్టేషన్‌కి చెందిన కానిస్టేబిల్ ఒకతను అత్యవసరమైన సందేశాన్నొకదాన్ని తీసుకువచ్చాడు

టెలెక్స్ సందేశం

కెనడాలోని నార్కొటిక్స్ సెంట్రల్ బ్యూరో (ఎన్ సి బి) నించి భారత ప్రభుత్వ కేంద్ర నేర పరిశోధక సంస్థ ఇంటర్‌పోల్ విభాగం ద్వార గ్రేటర్ బొంబాయి పోలీసు కమీషనర్‌కి వచ్చిన టెలెక్స్ సందేశం అది అక్రమంగా కెనడాలో మాదకద్రవ్యాలని దిగుమతి చేస్తున్నారన్న ఆరోపణపై జూన్ 10వ తేదీన కీట్ ఎర్నెస్ట్ ఫ్రెడరిక్ కొరీసా (25), వేన్‌డేవిడ్ ఈ హాంగ్ (26), జాన్‌బ్రియాన్‌స్కీవెన్ (25) అనే ముగ్గురు యువకుల్ని కెనడాలో అరెస్టు చేశారు బొంబాయి నుంచి విమానం ద్వార కెనడాకు చిన్న చిన్న తపాలా బంగీలలో మాదకద్రవ్యాలని పంపించే ఒక సంస్థ పనిచేస్తున్నట్లు కూడా ఎన్ సి బి. టొరంటో విభాగం దృష్టికి వచ్చింది అర కిలో బరువున్న అలాంటి బంగీ నొకదాన్ని వారు స్వాధీనం చేసుకోడం జరిగింది బొంబాయి నించి రిచర్డ్ బూటన్ అనే 20 సంవత్సరాల యువకుడు అలాంటి బంగీలను కెనడా పంపిస్తున్నట్లు కూడా ఆ సందేశంలో పేర్కొన్నారు.

ఆ రిచర్డ్ బూటన్‌ని పట్టుకుని, అతను హషిష్‌ని అక్రమ రవాణా చేస్తున్నట్లు నిరూపించడానికి తగిన సాక్ష్యాధారాలని సంపాదించవలసిందిగా ఎన్. సి. బి భారత పోలీసుశాఖని అర్థించింది

నేనప్పుడు బొంబాయి నేర పరిశోధకశాఖ 'డ్రగ్స్' విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాను. బొంబాయిలోని అన్ని హోటళ్లలో ఆ విదేశీయుని ఉనికిని గూర్చి వాకబు చెయ్యమని నేను నా బృందాన్ని రంగంలోకి దింపాను మా కృషి ఫలించింది రిచర్డ్ బూటన్ నేతాజీ సుభాస్ రోడ్డులో ఉన్న ఒక ఖరీదైన హోటల్‌లో ఉన్నట్లు సమాచారం దొరికింది

హొటల్ గదిపై దాడి

మర్నాడు ఉదయం 11 గంలకు అనుమానితుడు తన గదిలో ఉన్నాడని తెలిసి నా బృందంతో, సాక్షులతో అతని గదిపై దాడి వేశాను

రిచర్డ్ బూటన్ దగ్గర బ్రిటిష్ పాస్‌పోర్టు ఉంది పుట్టినప్పట్నుంచీ కెనడాలోనే ఉంటున్నాడు తానొక ఫర్నిచర్ తయారీదారునిగా చెప్పుకున్నాడు మంచి వొంటి రంగు, సాధారణమైన ఎత్తు, ఎల్చని శరీరం, పొడుగ్గా ఉన్న జుట్టు, మాట్లాడేటప్పుడు కళ్లని అట్నుంచి యిటూ, ఇట్నుంచి అటూ తిప్పుతూ, ప్రశ్నలకి సమాధానాలు చెప్పేటప్పుడు చాలా తొందరగా ఆలోచిస్తున్నట్లు కన్పించాడు అతని తెలివితేటలు వయసుకి మించినవిగ ఉన్నాయన్పించింది

అతనిదగ్గరున్న పాస్‌పోర్టు ద్వారా ఏప్రిల్ 4వ తేదీన భారతదేశానికి వచ్చాడని తెలిసింది అంతకుముందు 1972లో ఒకసారి వచ్చి నాలుగు నెలలున్నాడు 1973లో ఒక నెల, 1974లో రెండుసార్లు వచ్చి కొద్ది కొద్ది రోజులు ఉండి వెళ్లాడు 1975 ఫిబ్రవరిలో పదిహేను రోజులు మకాం పెట్టి వెళ్లాడు. తక్కువ జాతి రత్నాల వ్యాపార నిమిత్తం తాను తరచుగా భారతదేశం వచ్చానని, అంతకన్నా మరేం లేదని అన్నాడు



మాదక ద్రవ్యాన్నందించే మొక్క

అనుమానాన్ని ధృవపరచిన సోదా

అతని గదిలో ''స్మిత్–కరోనా'' టైపు మిషన్, స్టేషనరీ సామగ్రి, సీళ్లు వేయడానికి ఉపయోగించే టేపులు, లక్క, రబ్బరు స్టాంపులు ఎనిమిది, తపాలా ఫారాలు, టైపు చేసిన సమాచారం గల కొన్ని కాగితాలు దొరికాయి కానీ మాదకద్రవ్యం ఏదీ అతని గదిలో దొరకలేదు కెనడాలోని అంటారియో జిల్లాలోని ఆటవస్తువుల వ్యాపార సంస్థలు రెండిటి పేర ఇన్‌స్యూర్ చేసిన రెండు తపాలా బంగీలని పంపినట్లు అక్కడ దొరికిన తపాలా రసీదులవల్ల తెలిసింది ఆ రెండూ కెనడాలోని పోస్టుబాక్సు నెంబర్ల కేరాఫ్ చిరునామా గలవి. ఇక్కడనుంచి పంపినవారి చిరునామా ఉండవలసినచోట ఒకదాంట్లో 'మెట్‌జ్లర్ రబ్బర్ బోటింగ్ మాన్యుఫాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, నవ్‌రోజ్, బిల్డింగ్, బీచ్‌కాండీ, బొంబాయి' అని ఉంది రెండో రసీదుపై 'ధామస్‌కుక్ అండ్ సన్స్, నారిమన్ పాయింట్, బొంబాయి' అని ఉంది మొదటి సంస్థగానీ, రెండో సంస్థ శాఖగానీ ఆ చిరునామాలలో లేవని వాకబు చేయగా తెలిసిపోయింది ఆ తపాలా రసీదులకీ తనకీ ఎలాంటి సంబంధం లేదని బూటన్ అనడంతో పరిస్థితి అంతా గందరగోళంగా, అయోమయంగా తయారైంది

ఇక అతని సూట్‌కేస్‌లో దొరికిన ఎనిమిది రబ్బరుస్టాంపులలో మూడు బొంబాయిలోని ఆట వస్తువుల వ్యాపార సంస్థలవి ఒకటి ప్రపంచ ఖ్యాతి వున్న ధామస్‌కుక్ అండ్ సన్స్‌ది దానిలో జాగ్రత్తగా చూస్తేగానీ కన్పించని అక్షర దోషం (ధామస్‌కూక్ అండ్ సన్స్) వుంది వాటి సంగతి కూడా తనకేం తెలీదని బుకాయించాడు రిచర్డ్ బూటన్ దాంతో నా కతనిపై గల అనుమానం మరింత బలపడింది అక్కడ మాదకద్రవ్యం ఏదీ దొరక్కపోయినా కెనడాలోని తన సహచరులకు బొంబాయి నుంచి హషిష్‌ని అక్రమంగా రవాణా చేయడంలో అతనికి ప్రధానమైన పాత్ర వుందని ఆ గదిలో దొరికిన వస్తువులు, టెలెక్స్ సందేశంలోని విషయాలు కలిపి చూస్తే అర్థమైంది బూటన్‌ని అరెస్టు చేయడానికి సందేహించాల్సిన అవసరం నాకు కన్పించలేదు. వెంటనే అతన్ని అరెస్టు చేసి ఆ విషయాన్ని కెనడాలోని ఎన్ సి. బి కి తెలియచేయడం జరిగిపోయింది.



కథనం : వి. జి. సహస్రబుద్ధే : పోలీసు అసిస్టెంట్ కమిషనర్, గ్రేటర్ బొంబాయి

కెనడాలోని పెద్ద వ్యాపార కేంద్రాలలో టొరంటో ఒకటి అంటారియో సరస్సు తీరాన వున్న అంటారియో రాష్ట్రానికది ముఖ్య పట్నం కెనడాలోని ఇతర నగరాలతో ఇది రహదార్లతో కలపబడి వుంది

హషీష్ దొంగరవాణా పథకం

హషిష్ లేక ఛరస్ అనే మాదకద్రవ్యాన్ని పొగాకుతో కలిపి సిగిరెట్లలా చేసి పొగ పీలుస్తారు కొందరు పొగాకు నమిలినట్లు నోట్లో వేసుకుని నముల్తారు ఈ మాదకద్రవ్యం ఒక మొక్క ద్వారా లభిస్తుంది దాన్ని వృక్ష శాస్త్రంలో ''కెన్నబిస్ ఇండికా' అంటారు ఆడ మొక్కలోని కొంత భాగాన్ని హషిష్ అంటారు ఎండిన ఆకులు, మొగ్గల్ని ''భంగు'' అని, మరికొన్ని భాగాల్ని ''గంజా''యని అంటారు ఇందులోని ముఖ్య రసాయనిక పదార్థం ''కెన్నబిస్'' అన్నది



బూటస్ ఉన్న 5-నక్షత్రాల హోటల్

టెట్రాహైడ్రోక్లోరైడ్ కెన్నబినాల్ అనే విషపదార్థం. దానివల్ల మానవజాతికి కలిగే హాని అంతా యింతా కాదు. పోలీసు శాఖ, కస్టమ్స్ వారూ ఈ మాదకద్రవ్యాలని అక్రమ రవాణా చేసేవారు అనుసరించే పద్ధతులని ఎన్నిటినో కనిపెట్టి వాటిని నిరోధిస్తున్నారు. సితార్‌లలో, పెంపుడు పక్షుల పంజరాల అడుగున వుండే రహస్య అరలలో, టెన్నిస్ రాకెట్ల పిడులలో వీటి అక్రమ రవాణా జరుగుతూవుంటుంది కొన్ని సందర్భాలలో ఎగుమతిచేసే జీడిపప్పు డబ్బాలలో కూడా యిది భారతదేశంనించి అక్రమరవాణా అవుతూ వుంటుంది

* * *

కోర్టు ద్వారా నిర్బంధానికి ఉత్తర్వు పొందిన తర్వాత బూటస్‌ని ప్రశ్నించడానికి ప్రయత్నిస్తే తనకసలేమీ తెలియదని, నిరపరాధి, అమాయకుడైన విదేశీయుడ్ని అరెస్టుచేసి అకారణంగా యిబ్బందికి గురిచేసినట్లు నన్నాతను నిందించాడు తన సాధారణ కార్యక్రమాల గురించి అడిగిన ప్రశ్నలకే బదులు చెప్పేవాడు. తక్కువజాతి రత్నాల వ్యాపారరీత్యానే తాను కాశ్మీర్, గోవా వెళ్లినట్లుగా, తాజ్‌మహల్ సందర్శించడానికి ఆగ్రా వెళ్లినట్లుగా చెప్పాడు అక్రమ రవాణాకు సంబంధించిన ప్రశ్నలకి పెదవి కదపకుండా బింకంగా వుండేవాడు తాను అమాయకుడినని, తనకేం తెలియదని అనేవాడు. బొంబాయిలోని తన విదేశీ దౌత్య కార్యాలయంతో ఇంటర్‌వ్యూ కావాలన్నాడు అందుకు నేనెలాంటి అభ్యంతరం చెప్పలేదు. కొందరు న్యాయవాదులతో ఫోన్‌లో సంప్రదింపులు జరిపాడు. కానీ స్థానిక వ్యక్తుల హామీలనిమాత్రం సంపాదించలేకపోయాడు

బొంబాయిలో చాలా ఖరీదైన, విలాసవంతమైన హోటళ్లలో వుండేవాడు హోటల్‌నించే కెనడాకి ఫోన్లు చేస్తుండేవాడు కెనడాలో వున్న అతని సహచరులకి వార్తలు పంపడం, డబ్బు విషయంలో లావాదేవీలు బొంబాయిలోని ఒక విదేశీ ట్రావెల్ ఏజన్సీ ద్వారా జరుగుతూ వుండేవి టెలెక్స్ సందేశాల ద్వారా ఎప్పటి వార్తలు అప్పుడు పంపిస్తూ వుండేవాడు. ట్రావెలర్స్ చెక్కుల రూపంలో అతనికి డబ్బు అందేది. అతని వద్ద అంటారియో మ్యాపు కూడా వుంది అందులో ఒక్కో గ్రామానికి ఒక సంఖ్య గుర్తు పెట్టాడు మొత్తం మూడు గ్రూపులుగా ఆ గ్రామాల్ని విభజించాడు. వాటి వరుస కూడా క్రమంగా లేదు. టొరంటోనించి వెళ్లే మూడు రహదార్లపై ఆ గ్రామాలు వున్నాయి. మరో కాగితంపై బొంబాయి నగరంలోని పోస్టాఫీసులు, వాటి పని వేళలు, ఇంకొక కాగితంలో కెనడాలోని గ్రామీణ ప్రాంతాల పోస్టుబాక్సు నెంబర్లు, బినామీ వ్యక్తుల, సంస్థల పేర్లమీద వున్నవి కన్పించాయి. ఇదంతా చాలా అద్భుతంగా కన్పించింది నాకు. కానీ కాస్త ఆలోచించినమీదట అనుమానితుడు చిన్న చిన్న తపాలాబంగీలని బొంబాయిలోని వివిధ పోస్టాఫీసులనించి కెనడా పంపిస్తున్నట్లు అర్థమైంది.

[ఇంకా వుంది]

సినిమా విశేషాలు

కృష్ణంరాజు కథానాయకుడుగా "రంగూన్ రౌడీ"

''కటకటాల రుద్రయ్య'' వంటి సూపర్ సక్సెస్ చిత్రాన్ని నిర్మించిన శ్రీ వడ్డె శోభనాద్రి (విజయమాధవీ పిక్చర్స్) మరో మాస్ అప్పీల్ కథాంశం గొన్న చిత్రాన్ని తలపెట్టారు.

అగ్ర దర్శకుడు శ్రీ దాసరి వ్రాసిన ఆ కథకు ''రంగూన్ రౌడీ'' అని పేరిడినట్టు... టైటిల్ పాత్రను... శ్రీ కృష్ణంరాజు పోషిస్తున్నట్టు, నిర్మాతలలో ఒకరైన శ్రీ వడ్డె రమేష్ తెలిపారు.

బహుళ ప్రచారంలో వున్న ''రంగూన్ రౌడీ'' నాటకానికి, తన కథావస్తువుకు ఎలాంటిసామ్యమూ లేదని... దర్శక... కథకుడు శ్రీ దాసరి వివరించారు. మార్చిలో షూటింగు ప్రారంభం కానున్నట్టు చెప్పారు



కలియుగ మహాభారతం'లో పి. ఎల్. నారాయణ

విజయలో సరిత

సరితకు చక్కటిపాత్ర దొరికింది శ్యాంప్రసాద్ ఆర్ట్స్ వారి ''విజయ'' చిత్రంలో సరితను హీరోయిన్‌గా బుక్ చేసినట్టు శ్రీ విజయ బాపినీడు (నిర్మాత) చెప్పారు. ''మరో చరిత్ర'' తర్వాత ఎవ్వరూ బుక్‌చేయడానికి సాహసించని సమయంలో ''సరిత''కు తమ చిత్రంలో ముఖ్య భూమిక విచ్చి తన ప్రత్యేకతను మరోసారి ప్రస్ఫుట పరచారు. మరో మంచిపని కూడా చేశారు బాపినీడు. శ్రీ దాసరి నారాయణరావు దగ్గర ఎన్నో చిత్రాలకు కో-డైరెక్టర్‌గా పని చేసిన శ్రీ దుర్గానాగేశ్వరరావును తమ ''విజయ'' చిత్రానికి దర్శకుడిగా ఎన్నుకున్నారు. డిశంబర్ 9 నుండి ''విజయ'' షూటింగ్ రెగ్యులర్‌గా జరుగుతుంది. శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో మురళీమోహన్, మోహన్‌బాబు తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు.



'మావారి మంచితనం'లో వాణిశ్రీ, ఎన్. టి. ఆర్.

మోహన్‌కు అక్కినేని చేసిన బాస?

మురళీమోహన్‌కు "ఇకపై త్రాగను" అని బాసచేశారు అక్కినేని. అంటే అంతవరకు పక్కా త్రాగుబోతుగా పదిమందిలో పేరుపడ్డారనేగా అర్థం. "నేను డాక్టర్స్ సలహామీద ఒకే ఒక పెగ్ తీసుకుంటాను ప్రతిరోజు భోంచేశాక" అని ఒకానొక సందర్భంలో అక్కినేనిగారు అన్నట్టు గుర్తు. మరి మురళీమోహన్ ప్రామిస్ చేయించు కునేంతగా ఎప్పుడు త్రాగారు అనేదే యిప్పటి ప్రశ్న. అందుకు సమాధానం నేను చెబుతాను, అంటూ ఇలా చెప్పారు దర్శక, కథకుడు శ్రీ దాసరి నారాయణరావు.

లక్ష్మి ఫిలిం కంబైన్స్ నిర్మిస్తున్న "రావణుడే రాముడైతే?" చిత్రంలో "నాగు"గా నటిస్తున్న అక్కినేనిగార్ని త్రాగుబోతుగా చిత్రించాను. ఒకసారి త్రాగి రోడ్డుమీద పడిపోయిన నాగుని తనవెంట తీసుకువెళ్ళి సపర్యలు చేయిస్తాడు మురళీమోహన్. కైపు దిగాక కళ్ళు తెరిచి చూస్తాడు నాగు. తాగుడు యెందుకు మానేయకూడదు అని నాగుని ప్రశ్నిస్తాడు మురళి. "చచ్చిపోయే నన్ను బ్రతికించావ్. ఇంకా నాలాంటి వాళ్లను ఎంతమందిని బ్రతికించాలో నువ్వు" "ఇలాగే త్రాగుతూవుంటే అదే నిన్ను చంపేస్తుంది ఒకనాడు. ఇకపై త్రాగనని మాటివ్వు" అంటాడు మురళి. అలాగే తమ్ముడూ అంటూ చేతిలో చెయ్యేసి ప్రమాణం చేస్తాడు నాగు. ఇది అసలు కథ.

శ్రీమతి కృష్ణవేణి సమర్పణలో శ్రీమతి యస్.ఆర్. అనూరాధాదేవి నిర్మిస్తున్న ఈ చిత్రంలో జయచిత్ర, లత, జయమాలిని, ఉషాచౌదరి, మంజుభార్గవి మహిళా తారాగణం. మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, కె. వి. చలం, మాడా మగ తారాగణం.

శ్రీ క్రాంతి ప్రొడక్షన్స్ "క్రాంతి"

చిత్రం రికార్డింగ్ డిశంబర్ 6 వ తేదీ వాహినీలో ప్రారంభమైంది. శ్రీ ఆత్రేయ వ్రాసిన "గుడ్‌బై ... గుడ్‌బై" అనే డ్యూయెట్టును కె. వి. మహదేవన్ సంగీత దర్శకత్వంలో సుశీల, బాలసుబ్రమణ్యం పాడారు. చిత్రంలో ఈ పాటను రంగనాథ్, జయంతిలతో చిత్రీకరిస్తారు.

స్క్రీన్‌ప్లే వ్రాయడంలో ఓ స్పెషల్

సినిమా

క్రెడిట్‌ను సంపాదించిన శ్రీ భీమేశ్వరరావు దర్శకత్వంలో డిశంబర్ 13 వ హోటల్ శ్రీలేఖలో ప్రారంభమైన ఈ ప్రబోధాత్మక చిత్రం మరి షెడ్యూలు అన్నవరం, హంసవరం, వేమవరం సముద్రతీరం ప్రాంతాలలో జరుగుతుంది. డిశంబర్ 15కి మొదటి షెడ్యూల్ పూర్తయినట్టే.

జయంతి, రంగనాథ్ ముఖ్య పాత్రలను పోషిస్తున్న "క్రాంతి" చిత్రానికి సముద్రాల మాటలను, మహదేవన్ స్వరాలను, యోగానంద్ ఫోటోగ్రఫీని సమకూరుస్తున్నారు. శ్రీ భీమేశ్వరరావు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రానికి శ్రీ సి. హెచ్. ఈశ్వరయ్య, శ్రీ కె. యు. యస్ భాస్కరరావు నిర్వహణ.

మోహన్‌బాబు సన్యాసం పుచ్చుకుంటాడా ?

హిందీ రంగంలో వినోద్‌ఖన్నా వున్నట్టుండి ఒక రోజు "నేను సన్యాసం పుచ్చుకుంటున్నాను" అనే సింపుల్ స్టేట్‌మెంట్ ఒకటి పారేసి నిర్మాతల గుండెల్లో అలజడిని రేపాడు. "ఇదేం పాడుబుద్ధి? మాంచి స్వింగ్‌లో వున్నపుడు సన్యాసం, గిన్యాసం అంటూ పిచ్చి పిచ్చి ప్రకటన లిస్తావేమిటి?" అని శ్రేయోభిలాషులు కొందరు వినోద్‌ఖన్నాను విమర్శించారు. "మాఫ్‌కరోం (క్షమించండి) భాయీయోం. లీవ్ మి అండ్ లెట్ మి లివ్" అనేసి చీకూ, చింతా లేకుండా వుండిపోయాడు వినోద్‌ఖన్నా.

'రామబాణం'లో లత, కృష్ణంరాజు





'ఇద్దరూ అసాధ్యులే'లో గీతా, కృష్ణ

తెలుగు సినిమా రంగంలో ఇటీవల కొందరికి గొప్ప అనుమానం ఒకటొచ్చింది. "మోహన్‌బాబు సన్యాసం పుచ్చుకుంటున్నాడటగా" అని అక్కడక్కడ వినిపించసాగింది. "మీరు... సన్యాసం... ప్రచారం" ఏమిటది అనడిగాను.

"అయ్యో రాము. మీ పత్రికలవారిదాకా వచ్చిందా ఈ వార్త. నేను శబరిమలై వెళ్లడానికని మెడలో మాల వేసుకున్నాను. కాషాయ రంగు దుస్తులు ధరించాను. నా వేషం చూచి ఎవరైనా అపోహపడివుంటారు. అంతే... సన్యాసమా! ఇప్పుడా! నాన్‌సెన్స్" అన్నారు మోహన్‌బాబు.



"చిన్నప్పుడెప్పుడో మీకిలాంటి ఆలోచన వుండేదని మీ మిత్రులు కొందరు చెప్పగా విన్నాను. నిజమేనా?" అనడిగాను.

"నేను వ్యాసాశ్రమంలో చదువుకునే రోజుల్లో అక్కడి వాతావరణం, ప్రశాంతత, అవన్నీ చూచి జీవితాంతం ఇలాగే గడిపేస్తే ఎంత బాగుంటుంది అనుకునేవాడ్ని. రోజు రోజుకు ఆ కోరిక నాలో ప్రబలంగా పెరిగిపోసాగింది. నా వూహల్ని పసిగట్టిన నా తండ్రి నన్ను వెంటనే అక్కడ్నుంచి మార్పించి వేరేదగ్గర చేర్చారు. ఆ రోజులు తల్చుకుంటేనే ఎంతో హాయిగా వుంటుంది. కానీ గృహస్థాశ్రమంలోకి ప్రవేశించి ఇంకా అలాంటి ఆలోచనల్నే పెట్టుకుంటే, ఏమిటి ప్రయోజనం చెప్పండి. ఆనాడు గనుక ట్రాక్ మారకుండా వుండివుంటే, ఈనాడు కొందరనుకుంటున్నట్టుగా నేను సన్యాసిగానే మారేవాడ్నేమో!" అన్నారు మోహన్‌బాబు.

మోహన్‌బాబుది చాలా వింత మనస్తత్వం. సిగరెట్లు కాల్చడు కానీ, కారులో ఎప్పుడూ మూడు రకాల ఫారిన్ సిగరెట్లు పెట్టేలుంటాయి. ఎందుకని అడిగితే సెట్లో సడెన్‌గా సిగరెట్ కాల్చాలంటారనుకోండి, వెతుక్కోనవసరం లేకుండానే ఈ సిగరెట్ తీసి వాడేస్తుంటాను అంటారు మోహన్‌బాబు.

"కొత్త సంవత్సరంలో ఒక చిత్రాన్ని నిర్మించే ప్రయత్నాల్లో వున్నట్టు తెలుస్తోంది. ఎంతవరకొచ్చింది మీ ట్రయల్?" అనడిగాను.

"తొందరలో ఒక అగ్రదర్శకుడి దర్శకత్వంలో ఒక చిత్రాన్ని నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నాను. "ఎప్పట్నుంచి?" అని మాత్రం నన్ను అడక్కండి" అన్నారు మోహన్‌బాబు.

ఫిబ్రవరి నుంచి సత్య చిత్ర కొత్త చిత్రం!

సత్య చిత్ర అధినేతలైన శ్రీ సత్యనారాయణ, శ్రీ సూర్యనారాయణ ఫిబ్రవరి నుంచి మరొక భారీ వర్ణ చిత్రాన్ని తలపెట్టినట్టు తెలుస్తోంది. కృష్ణ, జయప్రద హీరో, హీరోయిన్లుగా నటించే ఆ స్కోప్ వర్ణ చిత్రానికి పి. సాంబశివరావు దర్శకత్వం వహిస్తారు. "కుమారరాజా" చిత్రానికి పని చేసిన టెక్నికల్ యూనిట్టే ఈ చిత్రానికి కూడా పని చేస్తుంది.

విజయా పిక్చర్స్ తదుపరి [హిందీ] చిత్రానికి దాసరి దర్శకత్వం

"స్వర్గ్ ... నరక్" చిత్రం ఎంతో సంతృప్తికరంగా వచ్చినందుకు, విజయా పిక్చర్స్ అధినేత శ్రీ నాగిరెడ్డి శ్రీ దాసరికి ఒక కానుకను ఇచ్చారు. అదేమిటనగా విజయా పిక్చర్స్ నిర్మించనున్న తదుపరి హిందీ చిత్రానికి శ్రీ దాసరిని దర్శకుడుగా ఎంపికచేశారు.


"ఈసారి ఒక జానపద కథను రూపొందించాలనుకుంటున్నాను", అన్నారు శ్రీ దాసరి.

– శ్రీనివాస్

పత్రాల పేట్'లో జయమాలిని



* లోకం పోకడ ★ ఓమెన్ *



జి. వి. జి. పేజీ

కొత్త నటి కోసం అన్వేషణ

''14–15 ఏళ్ళ కొత్త అమ్మాయిని ముఖ్య పాత్రలో పరిచయం చేయబోతున్నాం,'' అన్నారు విజయనిర్మల ఈమె దర్శకత్వంలో విజయకృష్ణ మూవీస్ నిర్మించే ''సంఘం చెక్కిన శిల్పాలు''లో ఈమెతోపాటు సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, కృష్ణకుమారి ఇంతవరకు ఎన్నికయ్యారు.

విజయనిర్మల దర్శకత్వంలో ఎ ఎన్ ఆర్., కృష్ణ నటిస్తున్న శ్రీ విజయకృష్ణ మూవీస్ ''హేమాహేమీలు'' చిత్రానికి హైదరాబాద్‌కు 40 కిలోమీటర్ల దూరంలో ఘటకేసర్ – బీబీనగర్ మధ్య ఉన్న రైలు మార్గంపై పతాక సన్నివేశాలను చిత్రీకరించారు ఇందుకోసం ప్రత్యేకంగా ఒక ట్రెయిన్‌ను, హెలికాప్టర్‌ను బుక్ చేశారు



'కుక్కకాటుకి చెప్పుదెబ్బ'లో చిరంజీవి, రజని

దర్శకుడుగా యోగి

ఆదుర్తి సుబ్బారావు, తాపీ చాణక్య, బి. ఎస్. నారాయణ, దీపక్‌ల వద్ద సహదర్శకుడుగా పని చేసిన యోగి తొలిసారిగా సుప్రభాత ఆర్ట్ ప్రొడక్షన్స్ ''రారా కృష్ణయ్య'' అనే వర్ణ చిత్రానికి దర్శకత్వం నెరప బోతున్నారు. చంద్రమోహన్, మాధవి, జగ్గయ్య, శరత్‌బాబు, గుమ్మడి, రమణమూర్తి, ఈశ్వరరావు, సాక్షి రంగారావు, పూసల, రాళ్ళపల్లి, రమాప్రభ, నిర్మల, పల్లవి నటవర్గం. నలభైరోజులపాటు కోనసీమలో షూటింగ్ జరుగుతుందని నిర్మాతలు కొత్త సాంబశివరావు, అనుమోలు బాలాజీ చంద్రశేఖర్ తెలియజేశారు. గోపి రచయిత. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం సంగీత దర్శకుడు. వి. ఎస్. ఆర్. స్వామి ఛాయాగ్రాహకుడు. శిల్పం కూర్పు, ప్రొడక్షన్ శాఖలను తోట, వెంకటరత్నం, పొట్టి నరసింహారావు నిర్వహిస్తున్నారు.



'ప్రెసిడెంటు పేరమ్మ'లో కవిత

కమలహాసన్ సహాయకుడు ఫేవర్‌లూబా

కమలహాసన్‌కు షూటింగ్‌లలో సహాయపడే నౌకరు కుర్రాడిని "ఒరేయ్, ఫేవర్‌లూబా, ఇలా రా!" అని పిలుస్తూంటే, "అదేం పేరండీ — రిస్ట్‌వాచ్ పేరు?" అని అడిగాను. "వీడి పేరు బాలు నేను 'ఒరేయ్, బాలూ, ఇలా రా!' అని పిలిచాననుకోండి. నేను డైరెక్టర్ బాలచందర్‌గారి సెట్‌లోనో, టి. ఎస్. బాలుగారి సెట్‌లోనో ఉండొచ్చు. లేకపోతే కెమెరామన్ బాలు మహేంద్రాసో, నేపథ్య గాయకుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యమో దగ్గర ఉండొచ్చు. వీళ్ళందరి ముద్దు పేర్లు 'బాలు'. అంచేత, లేనిపోని కన్‌ఫ్యూషన్ ఎందుకని వీడి పేరు 'బాలూ'ను తిరగేసి 'లూబా'గా మార్చా. అది చాలదని ముందు 'ఫేవర్' తగిలించా," అన్నారు కమలహాసన్.

చిత్రాల పేర్లు

ఎన్. టి. ఆర్., వాణిశ్రీలతో బి. ఎ. సుబ్బారావు దర్శకత్వంలో అట్లూరి పుండరీకాక్షయ్య నిర్మించిన భాస్కర చిత్ర వారి వర్ణ చిత్రం పేరు 'మావారి మంచితనం".

కృష్ణ, సత్యనారాయణ ప్రభృతులతో ఎస్ పి. రాజారాం దర్శకత్వంలో తయారయ్యే శ్రీ ఉదయ్ ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రానికి 'ధైర్యవంతుడు" అని పేరు పెట్టారు.

ఎవరికైనా 1980 లోనే...

"ఎవరికైనా 1980 లోనే," అన్నారు శోభన్‌బాబు ఒక నిర్మాతతో. అంటూ, తను నటించే చిత్రాల గురించి ఆ నిర్మాతకు వివరించారిలా ... దీపక్ దర్శకత్వంలో ప్రభాకరరెడ్డి నిర్మించే కవితా ఫిలిమ్స్ "మాంగల్య భాగ్యం"లో ద్విపాత్రాభినయంచేసే ఆయన సరసన శారద, శ్రీదేవి నటిస్తున్నారు. బోయిన సుబ్బారావు దర్శకత్వంలో టి. త్రివిక్రమరావు నిర్మించే "చిన్నారి చెల్లెమ్మ"లో జయసుధ నాయిక; చెల్లెమ్మ శ్రీదేవి. జనవరి 21 నుంచి డి. రామానాయుడు సురేష్ ప్రొడక్షన్స్ పతాకంలో కె. బాపయ్య దర్శకత్వంలో నిర్మించే చిత్రంలో ఆయనతోపాటు కృష్ణ, చంద్రమోహన్, జయసుధ, జయప్రద, శ్రీదేవి, అంజలీదేవి, సత్యనారాయణ, గుమ్మడి, అల్లురామలింగయ్య ప్రభృతులు పాల్గొంటారు. ఫిబ్రవరినించి వి. మధుసూదనరావు దర్శకత్వంలో కె. ఛటర్జీ నిర్మించే సమతా మూవీస్ "జూదగాడు"లో జయసుధ నాయిక. మార్చిలో బాపు దర్శకత్వంలో అట్లూరి హనుమంతరావు నిర్మించే శాంతిశ్రీ వారి చిత్రంలో జయప్రద నాయిక. ఏప్రిల్‌నించి దాసరి నారాయణరావు రచన, దర్శకత్వంలో కాకర్ల కృష్ణ నిర్మించే "సిరిపురంలో ఓ సిన్నోడు"లో శోభన్ సరసన జయసుధ, సుభాషిణి నటిస్తారు. ఇవి కాక దాసరి దర్శకత్వంలో యువ చిత్ర నిర్మించే చిత్రంలో, బోయిన సుబ్బారావు దర్శకత్వంలో లక్ష్మయ్య చౌదరి నిర్మించే చిత్రంలో, కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో క్రాంతికుమార్ నిర్మించే చిత్రంలో, సురేష్ ప్రొడక్షన్స్ "శాంతినికేతన్" చిత్రంలో శోభన్ హీరో.

హెలెం వివాహం

ఫాన్‌శాందు అనే 30 ఏళ్ళ చైనా దేశస్థుని నటి–నర్తకి హెలెం జనవరి 21న మద్రాసులోని మీనాక్షి కల్యాణమండపంలో వివాహమాడబోతోంది. నాస్తికవాది రావిపూడి వెంకటాద్రి అధ్యక్షతన, లవణం నిర్వహణలో పూలమాలల మార్పిడితో హేతువాద పద్ధతిలో ఈ వివాహం జరిగిన మర్నాడు రిజిస్ట్రార్ ఎదుట వివాహం నమోదు అవుతుంది. వరుడు బెంగళూరు కంటోన్మెంట్‌లోని 'చింగ్‌లాంగ్' చైనీస్ రెస్టారెంట్ యజమాని. లాహోర్‌లో జన్మించాడు. తొమ్మిదేళ్ళ క్రితం కమలా సర్కస్, జెమినీ సర్కస్‌లలో హారిజాంటల్ బార్స్‌మీద ఫీట్స్ చేసేవాడట. ఆ తర్వాత "స్నేబాయ్" అనే హిందీ చిత్రంలో విలన్‌గా నటించాడు. అందులో హెలెం హీరోయిన్. అప్పుడే వాళ్ళ మనసులు కలిశాయి. "మన్మథలీల" తప్ప హెలెం నటించిన చిత్రాలన్నీ ఆయన చూశాడట. హనీమూన్‌కు సింగపూర్, సింహళం, జపాన్ వెళ్ళాక హెలెం బెంగళూరులోనే స్థిరనివాస మేర్పరచుకొని సినిమాలకు స్వస్తి చెప్తుందట. ఆమె తండ్రి సుత్తా శ్రీనివాసరావు అభ్యుదయ రచయిత, నాస్తికవాది.

'లక్ష్మీపూజ'లో నరసింహరాజు, జయమాలిని





"రాముా గెలుపు నీదే"లో జయమాలిని, మోహన్‌బాబు

"ముాడు పువ్వులు — ఆరు కాయలు"లో హలం, కృష్ణ



జి. ఎ. జి. పే జీ

కొమ్మినేని కొత్త చిత్రం

"డిసెంబర్ 17న హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ప్రారంభం. 26 నుంచి అన్నపూర్ణా స్టూడియోలో ఇన్‌డోర్ షూటింగ్. రెండవ షెడ్యూల్ జనవరి 20 నుంచి 31 వరకు, మూడవ షెడ్యూల్ ఫిబ్రవరి 1 నుంచి 25 వరకు కొత్తగూడెం పరిసరాలలో జరుగుతాయి," అని తెలియజేశారు హేమా ఆర్ట్ ఫిలిమ్స్ పతాకంలో కె. రామచంద్రరావు నిర్మించే "చెయ్యెత్తి జైకొట్టు" చిత్రానికి దర్శకత్వం నెరపే కొమ్మినేని శేషగిరిరావు. కృష్ణంరాజు, గిరిబాబు, నూతన్‌ప్రసాద్, గోకిన రామారావు, సారథి, హరిప్రసాద్ (శివరంజని హీరో), త్యాగరాజు, జయభాస్కర్, కాకరాల, పొట్టిప్రసాద్, పి. ఎల్. నారాయణ, రాజశేఖర్, గీత, పల్లవి, సుమంగళి, ఝాన్సీ, మోహిని, బేబీరోహిణి వగైరా తారాగణం. సత్యానంద్ సంభాషణలకర్త. జె. వి. రాఘవులు స్వరకల్పనలో వేటూరి, వీటూరి గీతాలు రాశారు. ఛాయ, శిల్పం, కూర్పు, సహకార దర్శకత్వం, ప్రొడక్షన్‌ను వి. ఎస్. ఆర్. కృష్ణారావు, భాస్కరరాజు, అంకిరెడ్డి, సి. పుల్లారావు, బాబూరావు నిర్వహిస్తున్నారు.

కొమ్మినేని దర్శకత్వంలో ఏడిద నా ..శ్వరరావు, ఆకాశం శ్రీరాములు నిర్మించిన పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్ "తాయారమ్మ — బంగారయ్య" చిత్రాన్ని ఇటీవల రాష్ట్రపతి భవన్‌లో డాక్టర్ నీలం సంజీవరెడ్డిగారు తిలకించి, ప్రశంసించారు.

జీవనలీల

చాలాకాలంగా చిత్ర పరిశ్రమలో ఉంటూ అన్ని శాఖలలోనూ అనుభవం పూర్ణంగా గడించిన శ్రీనివాసమూర్తి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్ కె. వి. రెడ్డి నిర్మించిన సత్యశ్రీ ఫిలిమ్స్ "జీవనలీల" చిత్రంలోని నాలుగు పాటలను ఇటీవల విన్నాను. సి. నారాయణరెడ్డి, గోపి, అత్తిల్లి రామకృష్ణ, లక్ష్మీనరసింహశాస్త్రి రాసిన ఆ పాటలను సుశీల, వాణీజయరాం, బాలసుబ్రహ్మణ్యం, ఆనంద్ ఎంతో మధురంగా గానం చేశారు. విశ్వనాథ్, శ్రీసత్య, సి. రామమోహనరావు, సూర్యప్రకాశరావు, జయకుమార్, బాలబాబు, కె. కె. శర్మ, సునీతాదేవి, సుధ వగైరా పాత కొత్త నటీనట సమ్మేళనంతో విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ చిత్రానికి పి. భాస్కర్, ఎన్. ఎస్. రావ్ సంభాషణలు రాశారు. టి. వి. బాలు ఛాయాగ్రాహకుడు.

డబ్బుకేం తొందర ?

హిందీ నటి సింపిల్ కపాడియా ఒక తమిళ చిత్రంలో జయశంకర్ పక్కన నాయికగా నటిస్తోంది. ఆ చిత్ర నిర్మాత తిలక్, ఆమెకు పారితోషికంలో అడ్వాన్స్‌గా కొంత సైకం ఇవ్వబోతే, "డబ్బుకు ఇవ్వడేం తొందర ? మీరు అన్ని జిల్లాలకూ మీ చిత్రాన్ని విక్రయించిన తర్వాత ఇవ్వొచ్చులెండి," అందట.

"వియ్యాలవారి కయ్యాలు"లో మంచి కేసు

''భాగ్యం, అర్జంట్‌గా బట్టలు సర్దు. కేం పెళ్ళాలి,'' అన్నాడు మాధవరావు (రావు గోపాల రావు) హడావిడిగా ఇంట్లోకి వస్తూ.

''ఎక్కడికి ప్రయాణం ?'' అంది భార్య (ఎస్. వరలక్ష్మి).

''అడిగావూ?'' ఇంక నేను కేసు గెల్చినట్టే... అమలాపురం కేసుకి హాజరవ్వాలి. ఇన్నాళ్ళకు ఒక మంచి కేసు వచ్చిందని సంబరపడ్తూంటే, అపశకునం పలకనేవలికావు.''

''కలకత్తా వెళ్ళిన అబ్బాయి ఇంతవరకు రాలేదని నేనెంత కుమిలిపోతున్నానో మీరేమీ పట్టించుకోకుండా హాయిగా కోర్టుని—పనని తిరుగుతున్నారు. ఈ రోజు అబ్బాయి తిరిగి రాకపోతే, నేనే కలకత్తా వెళ్ళి పోలీసు రిపోర్టిస్తాను.''

''పోలీసు రిపోర్టివ్వడానికి వాడు నీ మెళ్ళో నగలు తెంపుకుపోయాడా ?...ఇంకేం మాట్లాడకు. కోర్టు పనిమీద మొదటిసారిగా పొరుగూరు వెళ్తున్న శ్రీవారికి నవ్వుతూ వీడ్కోలివ్వాలోయ్!''


''ఎదురు రానా ?''

''వద్దులే... కేసు గెలవాలి మరి.''

కృష్ణ, జయప్రద నాయకా నాయికలుగా కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి, నూరి రంగయ్య నిర్మించిన విష్ణుప్రియా ఆర్ట్ పిక్చర్స్ స్కోప్ కలర్ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.




'అమ్మాయికావాలి'లో సుభాషిణి, మోహన్



జి. వి. జి. పేజీ

"కుక్కకాటుకి చెప్పుదెబ్బ"లో మాజీ జవాన్



కొండయ్య (పి. ఎల్. నారాయణ) తూలుతూ వచ్చేసరికి చాకలి కనకం (పల్లవి) ''యేసుకొచ్చావా పీకల్దాకా తెల్లసుక్క ?'' అంది.

''ఓల్రైటుగా. మారాజులు తాగేది ఎర్రమందురా...మాలాటోల్లకిచ్చేది తెల్లమందురా. మారాజుల కేసేది సూదిమందురా. మాబోటోల్లకిచ్చేది నాటుమందురా !'' అంటూ కొండయ్య, అల్లుడు రంగ (లక్ష్మీకాంత్) వంక చూసి, ''యేంరా అల్లుడూ ! యేందిరా నువ్వు సతుకుతున్నావ్ ? సదువుకుంటే తెలివి అబ్బుద్దా — తెలివి? సారాయికొట్టు కనకయ్య యేం సదువుకున్నాడురా — రెండు లక్షలు సంపాయించాడురా. బాగా సదువుకుని, దారిన పోయేవాళ్ళందరికీ సదువు సెప్పించిన కుటుంబరావుగారిక్కి యేముందిరా — యింటి చుట్టూ అప్పులోళ్ళు వుండార్రా ... అందుకే పెద్దోళ్ళు సెప్పింది — సదువుకున్నోళ్ళ కంటే మనం మేలు అన్నార్రా !'' అన్నాడు.

'సుక్కపడితే వొళ్ళు పెయి తెలీదు. ఏవన్నా అంటే, తాసిల్దారు జవాన్నంటావ్ ! యిలా పీకలదాకా పగలూ రేతిరీ తాగే కొలువు పోగొట్టుకున్నావ్. పేరుమాత్తరం మిగిలిపోయింది — తాసిల్దారు జవానని...'' అంది కనకం.

''వచ్చిన పేరెక్కడికి పోద్ది ? మంత్రిగారి పదవి పోతే, మాజీ మంత్రి అంటారు. జవానుగాడి పదవి పోతే, మాజీ జవాను అంటారు నిలబడిపోయింది మన పేరు ... ఆ మాజీ తాగేది సీమ సరకురా ... ఈ మాజీ తాగేది నాటుసరకురా...'' అంటూ కొండయ్య తన లోకంలో తాను వుండిపోయాడు.

ఈరంకి శర్మ దర్శకత్వంలో చలసాని గోపి నిర్మాతగా చేగొండి హరిబాబు సమర్పించే ''కుక్కకాటుకు చెప్పుదెబ్బ'' చిత్రానికి సి. ఎస్. రావ్ రచయిత. ఆత్రేయ గీతాలకు విశ్వనాథం బాణీలు కూర్చారు. ఆర్. రఘునాథరెడ్డి ఛాయాగ్రాహకుడు. గోపీకృష్ణా ఇంటర్నేషనల్ పతాకంలో తయారైన ఈ చిత్రం త్వరలో విడుదలవుతుంది.

'ఇద్దరూ అసాధ్యులే'లో హెలెన్

ఆకర్షణ - వ్యామోహం

[23వ పేజీ తరువాయి]

చూసి ఆ నాయురాలు కంగారుపడి షాపువాడిస్తానన్న బ్లౌజు పీసు తీసుకొని కనుమరుగైంది. అక్కడ్నుంచి పార్వతి శంకరరావు దర్జీ కొట్టుకు వెళ్ళి, అక్కడ కొన్న చీరలకి అంచులు కుట్టించారు. అలా కుట్టిస్తే కస్టమ్స్‌వాళ్ళు పేచీపెట్టరని వాళ్ళకి ఆస్ట్రేలియాలో స్నేహితులు సలహా యిచ్చారు.

ఆదయ్యాక బాబుకి బొమ్మలు, తనకి కెమేరా స్లైడు ప్రొజెక్టర్ కొని శంకరరావు పార్వతిని బంగారపు కొట్లకి తీసుకువెళ్ళాడు. అక్కడ ఇరవైనాలుగుకారెట్ల బంగారం కొట్లనిండా పడి మూలుగుతోంది. పార్వతి ఒక నెక్లెస్ కొనుక్కుంది.

''ఇంత బంగారం చూస్తుంటే కళ్ళు చెదురుతోంది. ఇల్లాంటి దేశంలో వున్నవాళ్ళదే అదృష్టం'' అంది పార్వతి.

''ఇందాకటి డాక్టరమ్మలాగా నువ్వు కూడా సంపాదిద్దువు !''

''ఎందుకన్నిసార్లు ఆవిడ నాడిపోసుకొంటారు. విదేశంలో వున్న ఒక తెలుగు ఆడపడుచుకి మన పేరు మీద ఒక రవికగుడ్డ పెట్టామనుకొంటే పోలా !'' అంది పార్వతి.

హోటలుకి వచ్చి రూమ్‌లో కొన్న వస్తువులు పడేసి డైనింగ్ హాలుకి వెళ్ళారు. అక్కడ స్పెగెటి ఒక్కటే వెజిటేరియన్‌డిష్ వుంది. దాంతోపాటు యిచ్చిన చట్నీ టొమాటో చట్నీ అనుకొని తినటం మొదలుపెట్టిన తరువాత అది మిన్స్‌డ్‌మీట్ పచ్చడి అని తెలిసి భోజనం వదిలేసి రూమ్‌కి వెళ్ళిపోయారు.

''వీడికి ఉత్తపుణ్యానికి ముప్ఫై డాలర్లు దానం చేశాం'' అంది పార్వతి.

''సింగపూర్‌లో వున్న ఒక తురక సోదరుడికి మన పేరుమీదుగా ముప్ఫై డాలర్లిచ్చామన్న తృప్తి మిగిలింది'' అన్నాడు శంకరరావు నవ్వుతూ!

సాయంత్రం అయిదు గంటలకల్లా ఎయిర్‌లైన్సు వాళ్ళ వాన్ వచ్చింది. ప్లేన్ ఆరున్నర గంటలకు సామాన్లు తీసుకొని బాబు నెత్తుకొని శంకరరావు పార్వతి బయల్దేరారు ఏరోడ్రోమ్‌కి. అక్కడ కూలీలు ఆ సామాన్లను చెకింగ్ ఇన్ కౌంటర్ దగ్గర దింపి కూలీ తీసుకొని వెళ్ళిపోయారు. ఒకొక్కళ్ళ సామానే తూస్తూ శంకరరావు దగ్గరకి వచ్చేసరికి ప్లేను ''ఆలస్యంగా వస్తోంది కదా ఈ సామాన్లు తరువాత అప్పచెప్పకోవచ్చు'' అంటూ ఓ మీసాలతను వచ్చి ఆ వస్తూన్న యువతిని లోపలికి ఎక్కడికో కబుర్లు చెప్పకోడానికి పట్టుకుపోయాడు.

శంకరరావు దిగ్బ్రాంతుడైపోయాడు. తన సామాన్లతో తనకి నచ్చినచోట కూర్చున్నవాడూ కాదు. లగేజీ ఇచ్చేసి చేతులు దులుపుకొని హాయిగా తిరగగలిగినవాడూ కాదు. పక్కనున్నవాళ్ళని ప్లేన్ ఎంత లేటని అడిగాడు. మూడు గంటలన్నారు. ఒక గంట ఓపికపట్టి ''ఇక్కడ ఎవర్లూ లేరా ?'' అంటూ గట్టిగా అరిచాడు. ఎయిర్‌లైన్సువాళ్ళు పరిగెత్తుకువచ్చారు. ''లగేజ్ అప్పచెప్పకోరా ?'' అని అడిగాడు.

వాళ్ళు ''ప్లేన్ కింకా టైముంది'' అన్నారు.


''ప్లేన్ వచ్చేవరకు ఇక్కడ పడిగాపులు కాయడానికి నాకు సహనం లేదు. ఇప్పటికి గంటైంది. నాతోపాటే ఈ పదిమంది వెయిట్ చేస్తున్నారు.''



రంగోలీ ముచ్చట







మా కుటుంబానికి,
ఎన్నో కప్పుల కమ్మని
చిక్కని టీ--రుబికి
మా కృతజ్ఞతలు !

లిప్టన్
రుబి
డస్ట్

LRDC/CAS-1/78 TEL

ఆకర్షణ - వ్యామోహం

"నవ్ బ్లైవ్స్ ప్లేన్స్ గెట్ డి లేడ్! యు నో!" అన్నాడొకడు చాలా స్మార్ట్‌గా.

"కాదనను. కొంపలంటుకుపోయినట్టు మిమ్మల్ని హోటల్సుంచి అయిదు గంటలకే ఎందుకు తెచ్చారు? తెచ్చినవాళ్లు సామాన్లు ఎందుకు అప్పజెప్పకోరు? పాసెంజర్స్ ఇంతసేపు క్యూలో నిలబడిఉంటే మీకు చీమ కుట్టినట్టయినా లేదా? మిమ్మల్ని ప్లేన్స్ ఎందుకాలస్యం అవాలి అని ఎవరు నిలదీసారు మీకింగ్లీషు అర్థం కాదా?" అని కోప్పడ్డాడు.

దాంతో శంకరరావు వెనకాతలవాళ్లు, వాళ్ల నోళ్లు కూడా సహాయం ఇచ్చారు, ఎయిర్‌లైన్సు సిబ్బందిని తిట్టడానికి పెద్ద గొడవగా తయారయ్యే సరికి అంతకుముందు అంతర్థానమైన అమ్మాయి ఊడిపడి చురుకుగా సామాన్లు అప్పచెప్పకొంది.

తొమ్మిదిగంటలకి సెక్యూరిటీచెక్ చేసి లోపలికి వదిలారు. భోజనం గురించిన బాధ మొదలైంది శంకరరావుకి. అక్కడ ఎవర్నో అడిగితే "ఇదిగో ఈవిడే మీ హోస్టెస్" అన్నారు. శంకరరావు ఆమెను సమీపించి "మేము వెజిటేరియన్స్‌మి. ఆ విషయం సరిగ్గా నోటయిందో లేదో కొంచెం చెక్‌చేసి చెప్తారా?" అని అడిగాడు.

"మీరు ముందుగా ఇన్‌ఫామ్ చేసుంటే ఎందుకు అవదు?"

"ఎందుకవదంటే నాకేం తెల్సు? ఆ డిస్కషన్‌లో నా కింటరెస్టు లేదు. నేను ఇన్‌ఫామ్ చేసాను. ఆ కబురు మీ కందిందా లేదా అన్నదే నా బాధ అవకపోతే ఇప్పుడు నోట్ చేసుకోండి"

"ఇన్‌ఫామ్ చేస్తే అయ్యేవుంటుంది" అని ఆమె నిర్లక్ష్యంగా కదిలిపోతుంటే, ఆమెను శంకరరావు చెయ్యి అడ్డుపెట్టి ఆపాడు.

"నేను ఇండియా నుంచి ఆస్ట్రేలియా వెస్తూ ప్లేన్‌లో సరిపోయినంతమందికి వెజిటేరియన్ ఫుడ్ ఏర్పాటు చెయ్యకపోడంవల్ల సగం ఆకలితో చేరాము నిన్న ఆస్ట్రేలియన్స్‌కి, మలేషియన్స్‌కి వెజిటేరియనిజమ్ అంటే ఏమిటో తెలియక మాకు వాళ్లు తిండి ఏర్పాటు చెయ్యలేకపోతే తిండిలేక మాడాము ఇప్పుడు మీకు మా గురించిన మెసేజి అందిందా? అందకపోతే నోట్ చేసుకొని తిండి పెట్టండి అని అడిగితే ఏదో అడగరానిది అడిగినట్టు తల విదిలించి వెళ్లిపోతే వాట్ డు యూ మీన్! ఎయిరిండియా వాళ్ల కళ్లకి 'ఫారినర్సే'గాని ఇండియన్లానరన్న మాట నిజం అనుకోవాల్సివస్తుంది. ఇండియా చేరకుండానే మాకు ఇండియా పరిస్థితులను చేస్తు చూపిస్తున్నారు. తిండికోసం వెంటపడే ముష్టివాడితో మాట్లాడినట్టు మాట్లాడటం ఎయిరిండియా హోస్టెస్‌కి తగదు గుర్తుంచుకోండి!" అన్నాడు

విమానం వచ్చాక జనం ఎక్కారు. ప్లేన్ టేకాఫ్ అయ్యాక భోజనాల సర్వింగ్ మొదలైంది. శంకరరావు దగ్గరకు వచ్చేసరికి "వుయ్ హేవ్ షార్ట్ సప్లై ఆఫ్ వెజిటేరియన్ స్టఫ్. కొంచెం సర్దుకోవాలి" అంటూ మెకానికల్‌గా ఎక్స్‌క్యూజెస్ చెప్పిన ఎయిర్ హోస్టెస్ శంకరరావు మొహంలోకి చూసి గతుక్కుమంది.

"ఇన్‌ఫామ్ చేసిన కొండొకచో ప్రయోజనం వుండదు. వెజిటేరియన్‌గా పుట్టి, వెజిటేరియన్‌గా వుండిపోయినవాడిది తప్పు. మీదికాదు. ఒకొక్కసారి ప్లేన్సు ఆలస్యం అవుతాయి. ఒకొక్కసారి సరిపోయినంత వెజిటేరియన్‌స్టఫ్ ఉండదు పాసెంజర్స్ సర్దుకోవడం నేర్చుకోవాలి. వెయ్యిమంది ప్రయాణీకుల్లో ఏ ఒక్కడికో జరుగుతుంది. మీకు ఆ ఒకడు నంబరు కాని ఆ ఒక్కడికి మిగిలిన తొమ్మిది వందల తొంభైతొమ్మిదిమంది తినడంవల్ల కడుపు నిండదు. గుర్తుంచుకోండి. నెక్స్ట్ టైమ్ ఎవరన్నా ఏదైనా అడుగుతుంటే ఎదురు ప్రశ్నలు వెయ్యక ఎందుకడుగుతున్నాడో అని ఆగి అర్థం చేసుకోండి" అన్నాడు శంకరరావు.

పార్వతి ఇంక చాలు అన్నట్టుగా శంకరరావు చెయ్యి గుంజింది. "పవిత్ర భారతదేశం చేరుతున్నాం. మనుషులంతా శాంతమూర్తులు. గాంధీజీ మనవాడు. కరుణామయుడు బుద్ధుడు మనవాడు" అంటున్న శంకరరావుతో,

"అందరు మనకేసే చూస్తున్నారు ఆపండి" అంది పార్వతి.

"అల్లా చూసినవాళ్లలో నిన్న పొద్దున్నుంచి అన్నం తిననివాళ్లున్నారా? ఇవాళ పొద్దున్న దోశెలు తిన్నాంకనక నీరసంతో కళ్లు బైర్లు కమ్మలేదు. అంతే!" అన్నాడు. శంకరరావు పార్వతి మొహం కేసి చూసి "ఆల్ రైట్ నోరు మూసుకొంటాను మనం మన దేశం వెళ్తున్నాం మనవాళ్లు మనకోసం ఎదురుచూస్తూ ఉంటారు. మనల్ని చూసి వాళ్లు ఆనందిస్తారు ఇల్లాంటి సంతోషకరమైన విషయాలు మాట్లాడుకొందాం సరేనా" అన్నాడు

రాత్రి రెండు గంటలకి మెడ్రాసులో ప్లేను దిగింది. ఆస్ట్రేలియా వెళ్తున్నప్పుడు ప్లేన్ ప్రయాణపు సరదా ఏ మూలా లేదు. విసుగ్గా, ఆకలిగా సాగింది. అలిసిపోయి దిగారు శంకరరావు, పార్వతి బాబుని తీసుకొని.

సామాన్లు రావటం మొదలైంది. అక్కడ పోర్టర్ వచ్చి ఎవరి సామాన్లని వాళ్లు గుర్తుపట్టడానికి అటు రమ్మన్నాడు. అక్కడకి వెళ్తే ఒక ఆఫీసరు "ఇక్కడ అందరు మూగితే ఎల్లా దూరంగా వెళ్లి నిలబడండి" అని కోప్పడ్డాడు. శంకరరావు అందరితోపాటు మళ్లీ దూరంగా వెళ్లి నిలబడ్డాడు.

శంకరరావుని ఎవరూ పిలవలేదు బాబు, పార్వతి కుర్చీల్లో నిద్రపోతున్నారు. శంకరరావు పక్కన నిలబడ్డ అతను, తన పక్కనున్నవాడితో చెప్తున్నాడు "రెండు బాటిల్స్ తెచ్చాను. అందులో ఒకటి ముడుపుగా ఇచ్చేస్తాను వీళ్లకి ఫారిన్ బాటిల్స్ అన్నా సెంట్లన్నా గొప్ప క్రేజ్, అవిస్తే మిగిలినవి ఏ పేచీలేకుండా క్లియర్ చేస్తారు."

శంకరరావు ఆశ్చర్యపోయాడు. ఇంతలో యింకో ఆఫీసర్ వచ్చి "ఇక్కడ నిలబడిపోతే అక్కడ మీ సామాన్లేవో మాకెల్లా తెలుస్తాయి. వచ్చి ఐడెంటిఫై చెయ్యండి" అన్నాడు. శంకరరావు పేట్రేగిపోయాడు.

"ఇందాక ఇంకో ఆఫీసర్ మమల్ని అటుకేసి వస్తే మా మర్యాదదక్కదని బెదిరించాడు. మీరేమో రాకపోతే ఎల్లా? అని విసుక్కుంటున్నారు. ఘనత వహించిన భారతప్రభుత్వపు గౌరవనీయులైన భృత్యులెవరికి సరిగ్గా ప్యాసింజర్స్ తెలియవను కొంటాను. అందుకే అందరు తలోలాగ చెప్తున్నారు. వై డోంట్ యూ డిస్ప్లే ఎ ఫ్లో ఛార్ట్? కొంచెం మిగిలిన దేశాల్ని చూసైనా నేర్చుకోవాలి."

కస్టమ్స్ ఆఫీసర్ ఆశ్చర్యపోయాడు ఇంతవరకు అందరు తమని చూసి బెదిరినవాళ్లేకాని ఎదురుతిరిగి డబాయించినవాళ్లు లేరు

పక్కనున్న అతను శంకరరావుని "వడ్డించేయగలదు గురుడు జాగ్రత్త!" అంటూ హెచ్చరించాడు.

శంకరరావు పార్వతిని నిద్రలేపి బాబుని ఎత్తుకొని సామాన్లు క్లియర్‌చేసే చోటికి నడిచాడు. అక్కడ క్లియర్ అవటానికి నిరీక్షిస్తూ "నాకు వెనక్కి ఆస్ట్రేలియా వెళ్లిపోవాలనుంది" అన్నాడు.

"పరదేశం ఎంత ఆకర్షణీయంగావున్నా అది మనది కాదు. మనం మన దేశంలోనే వుండి దాన్ని ఆకర్షణీయంగా చేసుకోవాలి! యిలా అన్నది రామకృష్ణపరమహంస కదూ!" అంది పార్వతి నవ్వుతూ.


అవును మన దేశాన్ని బాగుచేసుకోవాలేగాని దాన్నుంచి పారిపోవటం భీరుల లక్షణం అనుకొన్నాడు శంకరరావు.


(అయిపోయింది)

"సంక్రాంతీ సాక్షాత్కారం"


'ఎక్కడున్నావు, సంక్రాంతీ!
ఎందునా కనపడదు నీ కాంతి?'—
"ఇక్కడా — కొండకోనమీద భాయీ!
ఎక్కి అందగలగాలి నా స్థాయి!"
'గిరిశిఖర మారోహించేను, సంక్రాంతీ!
మరి అక్కడా లేవు; ఇంకెక్కడో నీ క్రాంతి?' —
"పరవళ్ల తొక్కే లహరిలో ఉంది నువ్వు
తరించవలసి ఉన్నదింకెంతోదవ్వు!"
'అధిగమించే నెన్నో నదీ నదాలు,
అంటలేకపోయేను నీ పదాలు!
చెప్పవూ, ఎక్కడో నీ చిద్విలాసం;
చెప్పవూ సంక్రాంతీ! నీపై విలాసం?'—
"అన్వేషించు నీవు రాసే పదాలలో;
అక్కడే వుంటాను అక్షర పథాలలో!"
'అయితే అగపించు అనుగ్రహించి,
అర్పించే ఈ గీతాంజలి గ్రహించి.'—
"అప్పుడే లాభం లేదు నేస్తం
ఎంతో వున్నాను నేను నీకు ముందు;
అక్షరాలా భారతమంత అంగలేస్తే
సాక్షాత్కరించకపోనులే ముమ్ముందు!"

— "సస్యశ్రీ"








టి.వి.ఫిలింస్
ఏది పాపం
ఏది పుణ్యం
ఈస్ట్‌మన్ కలర్
A
దర్శకత్వం:
కె. వాసు
సంగీతం:
సత్యం
నిర్మాతలు:
కె. మహేంద్ర-త్రిపురమల్లు వెంకటేశవర్మ

ASSOCIATED

వెలుగు వెనక

(18 వ పేజీ తరువాయి)

అన్నారు కుర్రమునసబుగారు మళ్ళా రెండో మాటకీ మూడోమాటకీ సంబంధంలేకుండా.

పరాయి పురుషుడు తన అందాన్ని పొగుడుతోంటే ఏ సంసార స్త్రీకైనా అసహ్యంతప్ప ఆహ్లాదం కలగదు. తన అందం మాటటుంచి ఆ మనిషిని చూస్తోంటే సీతకు అసహ్యం వేసింది.

"మీరు ఒకసారి ఊఁ అంటే మీకు కనకాభిషేకం చేయిస్తాను!" అన్నారు కుర్రమునసబుగారు మరలా ఒకటి-నాలుగు మాటలకు బంధుత్వాన్ని కలగజేస్తూ.

సీత గుండెలు గుభేలు మన్నాయి.

సీత అమాయకురాలేంకాదు. డాక్టరు చదివిన ఓ కుర్రాణ్ణి ప్రేమించి, అతని చేత ప్రేమించబడి పెళ్ళి చేసుకొన్న అసాధ్యురాలు. కుర్రమునసబు మాటల్లోని 'ఊఁ!' అన్న అక్షరం అర్థం అర్థం కాకపోవటానికి ఆమేం పసిపాప కాదు - ప్రాయంలో ఉన్న పడతి.

కుర్రమునసబు వైపు భయం భయంగా చూసింది.

ఆయన కళ్ళల్లో ప్రస్ఫుటంగా ద్యోతకమవుతోన్న ఆకలి చూపులు ఆమెను మరింత వణికింప చేశాయి.

ఒక్కంగలో లోపలి గదిలోకి వెళ్ళిపోయి తలుపులు దభాల్న వేసుకొని గడియ పెట్టేసుకొంది.

ఊహించని ఈ పరిణామానికి మ్రాన్పడి పోయారు కుర్రమునసబుగారు.

ఆ సాయంత్రానికి - డాక్టరుగారు ఇంట్లో లేని సమయంలో మునసబుగారు డాక్టరుగారి ఇంటికి వెళ్ళారన్న సంగతి ఆనోటా ఈనోటా పాకి ఆ గ్రామం మ్రాన్పడి పోయింది.

హాస్పిటల్లో పేషెంట్లను పరీక్షించటం పూర్తయ్యాక, హాస్పిటల్ మూసి ఇంటికి వస్తున్న రామాన్ని ఆ గ్రామం అంతా ఆశ్చర్యంగానూ, సానుభూతిగానూ చూసింది.

ఇంటికి వచ్చాక, స్నాన పానాదులు పూర్తయ్యాక, మంచంమీద పడుకొన్న రామం గుండెలమీద తల పెట్టుకొని అంది సీత.

తమిళ చిత్రాల ముందంజ

ఒకప్పుడు తెలుగు చిత్రాలను ''యిరుగు ... పొరుగు'' వాళ్లు అంటే తమిళ...హిందీ నిర్మాతలు కొనేవాళ్ళు.

కానీ, యీనాడు జరుగుతున్నది ఆనాటి ఆచారానికి వ్యతిరేకమైనది.

తమిళంలో ఎన్నెన్ని మంచి కథలు వస్తున్నాయో, తెలుగు నిర్మాతలు ఒకసారి ఆలోచించగలరా ?

తెలుగులో కొంగ్రొత్త కథలను వ్రాయగల సమర్థులు లేకకాదు ... మన నిర్మాతలకు ఓపిక... శ్రద్ధ మునుపటివలె లేకేమో అనిపిస్తుంది.

ఒక చిత్రాన్ని పక్షంరోజుల్లో నిర్మించాలన్న ఆరాటం కనిపిస్తున్నదేగాని, ఒక మంచి చిత్రాన్ని నిర్మించడానికి వలసిన వ్యవధిని స్పేర్ చెయ్యగల మనసు అగుపించడంలేదు.

ఆరోజుల్లో శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీ సి. పుల్లయ్య ఒక చిత్రాన్ని నిర్మించడానికి నవమాసాలు తీసుకునేవారు. ఈరోజులలో అలాంటి క్రమశిక్షణ లోపించడంవల్ల...రీమేక్స్‌పై నిర్మాతలు ఆశపడడంవల్ల ... ఉత్తమ శ్రేణి చిత్రాలు సంవత్సరానికి అయిదారుకూడా రావడం కష్టసాధ్యంగా కనిపిస్తూంది.

''స్టార్ వేల్యూ''పై మోజు తగ్గించి ... ''స్టోరీ వేల్యూ''పై మనసు కేంద్రీకృతం చేస్తే... తెలుగు చిత్రసీమ బంగారుసీమ కాగలదు. కొత్త సంవత్సరం కొంత ఉపశాంతిని కలిగిస్తుందేమో !

మేము మగాడిగా పుడితే?

కొందరు ఆడ తారల్ని మీరు మగాడిగా పుడితే ఎవర్ని ప్రేమిస్తారు అనడిగితే ఈ క్రింది విధంగా సమాధానం ఇచ్చారు.

జయచిత్ర : అందం, చందం, రెండు భాషల్లో (తమిళం, ఇంగ్లీషు) సరళంగా మాట్లాడ గలిగిన ప్రతిభ, అనవసర ప్రసంగాలకు పోకూడదనే పట్టుదల గల జయలలితగార్నే లౌవ్ చేస్తాను.

రోజారమణి : నేను ఏ సినిమా స్టార్‌ను లౌవ్ చేయను. చక్కటి కుటుంబ స్త్రీనే ఎన్నుకుంటాను. కారణాలు అడక్కండి.


శోభ : లేతమనసు, చిగురువయసు, బంగారు మేని సొగసు వున్న శ్రీదేవినే ప్రేమిస్తాను.

రేఖ : కళ్లు తెరచినా, మూసినా మరచిపోలేని అందాన్ని తన సొంతం చేసుకున్న నీతూసింగ్‌ను పెండ్లి చేసుకుంటాను.

పర్‌వీన్‌బాబీ : నాకు ఒకరు చాలరు. ఇద్దరు కావాలి. వయసు వున్నందువల్ల నీతూసింగ్‌ను, అందంగా వున్నందువల్ల హేమమాలినిని కోరుకుంటాను.

నీతూసింగ్ : సంసార స్త్రీ లక్షణాలున్న జయబాధురినే నేను లైక్ చేస్తాను.

నాగేష్, మురళీమోహన్



ఇది విన్నారా ?

★ సెక్స్‌బాంబ్ జయమాలిని ఇకమీదట స్టంట్ చిత్రాల్లో కథానాయికగా నటించదట. ఎందుకని అని అడిగితే ''కరాటే కమల'' అనే చిత్రంలో విలన్‌తో స్టంట్ చేసే దృశ్యాల్లో చాలా స్ట్రెయిన్ తీసుకోవల్సివచ్చింది. నడుములు పట్టేసి, నాల్గు రోజులు మరణయాతన పడ్డాను. అందుకే ఇకమీదట స్టంట్ చిత్రాల్లో ఫయిట్ దృశ్యాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను'' అంది జయమాలిని. వివిధ భంగిమల డాన్సులైతే సునాయాసంగా చేస్తుందిగానీ పాపం! స్టంట్ చేయమంటూ, ఆయాసం కన్పించకూడదంటే ఎలా ?

★ నటి సత్యప్రియను సినిమాల్లో బుక్ చేయాలని వాళ్లింటికి వెళ్లే నిర్మాతలు ఆమె చెల్లెళ్ళి చూచి ''సినిమాల్లో నటిస్తావా'' అని అడుగుతున్నారట. అందుకు ఆ అమ్మాయి ''నేను బాగా చదువుకోవాలనుకుంటున్నాను'' అంటూందట. సమాధానం బాగానే వుంది. అదే స్టడీ మైండ్‌తో వుంటే సరి. అప్పుడే ఎలా చెప్పడం? అక్క స్టార్ అయినపుడు చెల్లెలు స్టార్ కాకూడదా?

★ ఒక హిందీ చిత్రం షూటింగ్‌లో హార్స్‌పై రైడ్ చేస్తూ క్రిందపడిపోయింది, ''సీతామాలక్ష్మి'' హీరోయిన్ తాళ్లూరి రామేశ్వరి. కంటికి బలమైన గాయం తగిలింది. అందమైన ఆ కళ్లను నార్మల్ స్టేజికి తీసుకురావడానికి డాక్టర్లు శతవిధాల ప్రయత్నిస్తున్నారట. కానీ ఆమె నిర్మాతలు మాత్రం రామేశ్వరిపై ఆశలు వదులుకుని వేరేవాళ్లకోసం వెతుక్కుంటున్నారట. రామేశ్వరి నటించాల్సిన హిందీ ''అమరదీపం'' చిత్రంలో ఇప్పుడు షబనా అజ్మీ నటిస్తుందట. రామేశ్వరి విశాల నేత్రాల్ని చూచి విధికే కన్ను కుట్టింది. ఇక రామేశ్వరి ఫ్యూచర్ ఏమిటో ?

★ ''డాన్'' హిందీ చిత్రంలో అమితాబచన్ డైలాగ్స్‌తోకూడిన రికార్డ్ అన్ని రికార్డ్ సేల్స్‌ను అధిగమించి, లతామంగేష్కర్ లాంటి గాయనికే ఒక విధమైన ఆందోళనను కల్గించిందట. రికార్డ్ సేల్స్‌లో కొత్త రికార్డ్ సృష్టించిన ఆ పాట ''కైకే పాన్ బనారస్‌వాలా'' అనే పల్లవితో ప్రారంభమౌతుంది. తెలుగులో ఆమధ్య ''ముత్యాల ముగ్గు'' చిత్రంలో రావు గోపాలరావు డైలాగ్ రికార్డ్ కూడా ఓ సంచలనాన్ని కల్గించాయనే చెప్పాలి.



'రామబాణం'లో కృష్ణంరాజు

విశేష వార్తలు

★ శ్రీ భాస్కర చిత్ర పతాకం క్రింద శ్రీ బి. ఏ. సుబ్బారావు దర్శకత్వంలో శ్రీ ఏ. పుండరీకాక్షయ్య నిర్మిస్తున్న నర్తన చిత్రానికి ''మావారి మంచితనం'' అని పేరు పెట్టారు. ఈ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు, కుమారి వాణిశ్రీ ప్రధాన జంట.

★ గోపీకృష్ణా ఇంటర్నేషనల్ పతాకం క్రింద శ్రీ చేగొండి హరిబాబు, శ్రీ చలసాని గోపి నిర్మిస్తున్న చిత్రానికి ''కుక్కకాటుకి చెప్పుదెబ్బ'' అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి ఈరంకి శర్మ దర్శకుడు.

★ శ్రీ ఉదయ్ ఆర్ట్ పిక్చర్స్ పతాకం క్రింద శ్రీ యస్. పి. రాజారాం దర్శకత్వంలో యస్. పి. వెంకన్నబాబు నిర్మించే చిత్రానికి ''ధైర్యవంతుడు'' అని పేరు పెట్టారు. ఈ చిత్రంలో కృష్ణ, సత్యనారాయణ ప్రధాన పాత్రధారులు.

★ విజయలక్ష్మీ మూవీస్ అధినేత శ్రీ జి. వి. యస్. రాజు ఈసారి ఒక ఫోక్‌లోర్ చిత్రాన్ని నిర్మించాలనే ఆలోచనలో వున్నారు.

శ్రీనివాస్



విజయ్యాలవారి కన్యాకుమారి'లో కృష్ణ, జయప్రద

జి. ఎ. జి. పేజీ

"అంతులేని వింతకథ"లో అసలు కథ

సావిత్రి పాత్రలో జయంతి, మీనా పాత్రలో మాధవి ఉన్నారు. "జయంతిగారూ! మీరు 'క్లో' డైలాగ్ చెప్పండి... స్టార్ట్!" అన్నారు డైరెక్టర్ మోహన్‌దాస్. కె. ఎస్. రామకృష్ణారావు కెమెరాకు చలనం కల్గించారు.

"ఎవరికివారే తన తల్లిని ఒక దేవతగా ఊహించుకుంటారు. కాని, ఆమె కూడా ఒక మామూలు ఆడదేననీ, ఆమెలోనూ తప్పు ఉండొచ్చని ఎందుకనుకోరు? కన్నెపిల్ల మనసు ఆ కన్నతల్లికే తెలుసు. కాని, ఆ తల్లి మనసు తెలియాలంటే ఈ పిల్ల తల్లి కావాలి. అందుచేత, ఈ దాగుడుమూతలాటలో ఈ అవకతవకలూ, ఈ ఆత్మహత్యా ప్రయత్నాలూ తప్పు."

"లేదమ్మా లేదు. నేనిక ఏ ఆత్మహత్యా చేసుకోను. నువ్వు చెప్పినదాంట్లో నిజం గ్రహించాను. నీ తప్పేమీ లేదని తెలుసుకున్నాను."

"యుక్త వయస్సు రాగానే ప్రేమో — ఏమో తెలియని స్థితిలో ఆడపిల్ల పడిపోతుంది. పరిస్థితులు అనుకూలిస్తే ఫరవాలేదు. లేకపోతే దారీ తెన్నూలేని స్థితిలో చిక్కుకుంటుంది. అలాంటప్పుడు దొరికినవాడితో ఏ దారైనా వెళ్ళాలి. రాజీపడిపోయి బ్రతకాలి. నూటికి తొంభైమంది ఆడపిల్లల కథ ఇదే. నా కథా అదే... పెళ్ళికాని ప్రేమ తప్పే అయినా, పెళ్ళయ్యాక గత ప్రేమను త్యజించాను. భర్తనే పూజించాను. జారవిడుచుకున్న అదృష్టాన్ని పదిహేడేళ్ళ తర్వాత మరల పొందే అవకాశం వచ్చినా — నేనంగీకరించలేదమ్మా. ఆనందరావుగారి భార్యగానే తెరముందుకు వచ్చాను. వారి భార్యగానే తెర వెనక్కు పోతున్నాను. అదే హిందూ స్త్రీ ధర్మం గనుక."

"అమ్మా!" అంటూ మీనా బావురుమంది.

కె. రాఘవ నిర్మించిన ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వర్ణ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకుడే రాశారు. రమేష్‌నాయుడు స్వరలహరిలో సి. నారాయణరెడ్డి గీతాలు రాశారు. ఈ చిత్రంతో రంజిత్ అనే కొత్త నటుణ్ని పరిచయం చేస్తున్నారు.

"రామబాణం"లో కోర్టు బయట కోలాహలం

ధనుంజయరావు పాత్రలో జగ్గయ్య, రామకృష్ణారావు పాత్రలో సత్యనారాయణ గంభీరంగా కోర్టు వెలుపలకు వచ్చారు.

"అది నువ్వనుకున్నంత సులభంకాదు, మిస్టర్ ధనుంజయరావ్!"

"అవునో—కాదో కోర్టులో తేల్చుకుంటాను."

"కోర్టు నీకు లాయరయ్యాకే తెలుసు. నాకు చిన్నప్పట్నించీ తెలుసు... తెలిసి తెలిసి నువ్వింత రిస్క్ తీసుకోదలచుకుంటే నాకేమీ అభ్యంతరం లేదు. కాని, కత్తిని కౌగిలించుకుంటే దక్కేది నెత్తురే!"

మల్లెమాల చిత్రానువాదం, మాటలు, పాటలు రాసిన కౌముదీవారి "రామబాణం" వర్ణ చిత్రానికి ఈశ్వరరెడ్డి దర్శకుడు. ఎం. ఎస్. రెడ్డి నిర్మాత.

"మరో సీత కథ"లో సీతాన్వేషణ

జానీ (మాధవ) "అయ్యా, నీ సీతని తీసుకొచ్చాను," అంటూ కొందరు అమ్మాయిలను వెంటబెట్టుకొచ్చాడు. వెంకయ్య (మిక్కిలినేని) చకితుడై, "ఎవరయ్యా వీళ్ళు?" అన్నాడు.

"వీళ్ళలో నీ కూతురుందేమో చూసుకో!"

"నా కూతురు వయస్సు పదిహేడేళ్ళయ్యా."

"చంపావ్! ఆ మాట ముందు చెప్పలేదేం? ఇంకా నయం—ఏడేళ్ళవాళ్ళని ఏరుకొద్దామనుకున్నా ననలు."

"నా బిడ్డ పుత్తడి బొమ్మలా ఉంటుందయ్యా. ఇట్లాంటి కళా కాంతి లేని మొహం కాదు. బిచ్చుకత్తె సరదాకి వేషం వేసిన రాజకుమార్తెలాగుంటుంది. బీదరికం నటిస్తున్న లచ్చాధికారుల బిడ్డలాగుంటది. పొమ్మను యీ ళ్ళను. రేతిరంతా కంటిమీద కునుకు లేదురా! నా బిడ్డ కళ్ళముందు కదలాడ్తానే ఉంది. ఏడుందో — ఏం చేస్తాందో పిచ్చితల్లి!" అంటూ వెంకయ్య మోచేతుల్లో తల దాచుకునేసరికి జానీ తీవిగా ఆ యువతుల వంక తిరిగాడు. "చూడండమ్మా! వన్—టూ—త్రీ అనేసరికి ఎవరిళ్ళకి వారు పారిపోవాలి. ఎవరు ముందు పరుగెడ్తారో చూద్దాం... వన్...టూ...త్రీ!" అనేసరికి పాపం వాళ్ళు పరుగు లంకించుకున్నారు.

ఎస్. గోపాలకృష్ణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. ఎం. షణ్ముగం నిర్మించే పి. ఎం. ఎస్. ప్రొడక్షన్స్ "మరో సీత కథ" విడుదలకు సిద్ధమవుతోంది.

జూదగాడు ప్రారంభోత్సవం

"ఫిబ్రవరి 3న షూటింగ్ ప్రారంభం," అన్నారు సమతా మూవీస్ "జూదగాడు" వర్ణ చిత్ర నిర్మాత కె. చటర్జీ. వి. మధుసూదనరావు దర్శకత్వం వహించే ఈ చిత్రానికి జనవరి 1న జెమినీలో "మల్లెలవేళ, అల్లరివేళ" అనే ఆత్రేయ గీతం, చక్రవర్తి సంగీతంలో సుశీల, ఆనంద్ పాడగా రికార్డు చేయబడింది. శోభన్‌బాబు, జయసుధ, శ్రీధర్, జగ్గయ్య, జయమాలిని వగైరా నటవర్గం. ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలకర్త. ఛాయ, శిల్పం, కూర్పులను విలియమ్స్, ఎస్. కృష్ణారావు, అంకిరెడ్డి నిర్వహిస్తారు.

బాలల చిత్రోత్సవాలు



అంతర్జాతీయ బాలల సంవత్సరం 1979 సందర్భంగా చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ (ఇండియా) వారు సమర్పిస్తున్న బాలల చిత్రాలలో కాకినేని ప్రకాశరావు తెలుగులో ఫ్యూజీ కలర్‌లో నిర్మించిన "గంగాభవానీ" చిత్రం కూడా ఒకటి. ఇదిగాక మరి ఆరు చిత్రాలను జనవరి 12 నుంచి ప్రారంభించి, విజయవాడ, విశాఖపట్నాలలో ప్రదర్శించారు. పై బొమ్మ "గంగాభవానీ" చిత్రంలోనిది. ముగ్గురు పిల్లల సాహస కృత్యాలు యిందులో చిత్రితాలు.

తుల:— వ్యతిరేకమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

వృశ్చికం: సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

ధనుస్సు:— అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును.

స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

మకరం:— రావలసిన డబ్బు అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

కుంభం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఒందోళన కలుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు.


స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది విలాస వస్తువులు కొంటారు.

మీనం: మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాసకు గురికాగలరు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్ ●

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.



జి. వి. జి. పేజీ

ప్రెసిడెంట్ పేరమ్మలో పార్టీ ఫిరాయింపు

మాజీ ప్రెసిడెంటు రాయుడుగారి ఇంటి ముందు పంచాయతీబోర్డు సభ్యులు తలలు వంచుకుని తచ్చాడుతున్నారు. ఇంతలో రాయుడుగారు రావడం చూసి అతివినయంగా ఆయన ముందు వాలారు. ఒకరు కాళ్ళకు నీళ్ళందిస్తే, మరొకరు తువాలు పట్టుకొచ్చారు. హడావిడి అంతా చూసి వాళ్ళ సంగతి పసిగట్టిన రాయుడుగారు ఎగతాళిగా అంటించారు : "ఎండ మారిందనుకుంటాను మళ్ళీ గొడుగు మార్చారు ?"

"నిత్తెం ఎండంటే ఎండకాదండి. వడదెబ్బ కొట్టేసింది," ఒప్పేసుకున్నాడు సుబ్రయ్య.



'ఏడడుగుల అనుబంధం'లో జయసుధ, శశిరేఖ

"ఇక్కడ తుఫానుదెబ్బకొడితే మళ్ళీ అటు తుర్రుమంటారన్నమాట ?" నిగ్గదీశాడు రాయుడు.

"అయ్‌బాబో, అయ్‌బాబో ! కిందటి సారంటేనండీ — ఈడండీ — ఆడి పెళ్ళాం ఆడికి పురెక్కించిందని నాకు కిర్రెక్కించాడండీ. లేకపోతే మీ పాదాలొదిలేవాళ్ళటండీ?" అంటూ చెమక్కులు సుదికి నెట్టాడు సుబ్రయ్య.

అంతలో సరప్ప అందుకొని, "ఉండుండసె... తప్పయిపోయిందని వప్పేసుకున్నాం. లెంపలేసుకున్నాం. అయ్యగారేమో సెమించేశారు," అని ఇంకా ఏదో చెప్పబోతుంటే అడ్డుతగిలాడు రాయుడు : "మిమ్మల్నా క్షమించేది ? ఏడు జన్మలదాకా మీరు చేసిన నెథవ పనికి మిమ్మల్ని క్షమించేది లేదురా. చేతులెత్తి ఆవిడ్ని గౌరవించారు కదరా ? వెళ్లండి. అక్కడికే వెళ్లి ఆ చేతులే చాపి అడగండి. ఆవిడే మిమ్మల్ని ఉద్ధరిస్తుంది," అంటూ గర్జించాడు.

"పాపం ! వీళ్ళని చూస్తే గుండె తరుక్కుపోతోందండీ. ఇంక మీరు ఏమన్నా నోరెత్తరు. ఈసారికి క్షమించండి," సిఫార్సు చేశాడు గుమాస్తా గోకర్ణం.

"సరే ... ఇకనుంచైనా బుద్ధిగా వుండండి. వెళ్లండి !" అంటూ ఆఖరుకు క్షమాభిక్షపెట్టి, వాళ్ళను తన పక్షంలోకి చేర్చుకున్నాడు రాయుడు.

పార్టీ ఫిరాయింపు రాజకీయాలను డైరెక్టర్ కె. విశ్వనాథ్ నైపుణ్యంగా చిత్రీకరించిన కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ "ప్రెసిడెంట్ పేరమ్మ" వర్ణ చిత్రాన్ని డి. వి. ఎస్. రాజు బహుజనరంజకంగా నిర్మిస్తున్నారు. కవిత, నూతన్‌ప్రసాద్, రాజ్‌బాబు, గోకిన రామారావు, రమణమూర్తి, భీమరాజు, కె. వి. చలం, సాక్షి రంగారావు, సి. హెచ్. కృష్ణమూర్తి, మంజుభార్గవి, రమాప్రభ, జానకి, మూన్మి, నూతన నటుడు రవికిరణ్ పాత్రధారులు. దాసం గోపాలకృష్ణ, జి. కె. రాము, చక్రవర్తి, సూరపనేని కళాధర్, జి. జి. కృష్ణారావు, పి. వి రామారావు, నండూరి విజయ్ ప్రభృతులు సాంకేతికవర్గం.

తొలి సైకలాజికల్ చిత్రం నిమజ్జనం

"అతి ఆచార పరాయణత్వం గల ఒక బ్రాహ్మణ కుటుంబంలో జరిగిన ఊహాతీతమైన సంఘటన ఆధారంగా రచింపబడుతున్న సెల్యులాయిడ్ కావ్యం — నిమజ్జనం," అన్నారు రెడ్ రోజ్ ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న బి. ఎస్. నారాయణ. ఈ చిత్ర నిర్మాత — జర్నలిస్టు, ఎం. ఎల్. సి., అయిన కె. కేశవరావు "కథను ఆహ్లాదకరంగా, సూటిగా, సునిశితంగా చెప్పడం మా ప్రధానోద్దేశ్యం," అన్నారు. ఈ అవగాహన వున్నవాళ్ళు కొత్తకోణంలో సరికొత్త పంథాలో చిత్రాలను అందించడానికి ఈ నూతన వత్సరంలో ముమ్మరంగా ప్రయత్నాలు చేయడం ముదావహం. శారద, బోసుబాబు, చక్రపాణి, ఎం. వి. రామారావు ప్రభృతులు "నిమజ్జనం"లో పాత్రధారులు. నివాస్ ఛాయాగ్రాహకుడు.

త్రిమూర్తి కంబైన్స్ తొలి చిత్రానికి స్టూడియో ఫ్లోర్ బయట కుగ్రామం సెట్

వాహిని స్టూడియో పదవ ఫ్లోర్ బయట ఖాళీ ప్రదేశంలో దాదాపు 120 గుడిసెలతో ఒక కుగ్రామం సెట్ వేశారు. "ఇక్కడ ఈ నెల 6 నుంచి 8 వరకు షూటింగ్ జరుగుతుంది. "ఇప్పుడు 9 వ ఫ్లోర్‌లో క్లబ్ డాన్స్ షూటింగ్ వుంది. రండి !" అంటూ ఆహ్వానించారు పి. బాల్జి. ఆయనతో కలిసి యు. సూర్యనారాయణ బాబు ఈ వర్ణ చిత్రాన్ని కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. క్లబ్ సెట్‌లో "నాలో వుందిరా నా పొగరు. నా పొంగుకి ఎవరూ తగరు" అనే ఆర్ద్ర గీతాన్ని కృష్ణ, జయమాలిని, అల్లురామలింగయ్యలపై చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రంలో ఇంకా జయప్రద, సత్యనారాయణ, మోహన్‌బాబు, నాగభూషణం, పద్మనాభం, ప్రసాద్‌బాబు, త్యాగరాజు, రావికొండలరావు, భాస్కరరెడ్డి, ఇందు, పండరీబాయి నటిస్తున్నారు. మాటలు, సంగీతం, ఛాయ, శిల్పం శాఖలను భమిడిపాటి, సత్యం, పుష్పాల గోపీకృష్ణ, ఎస్ కృష్ణారావు నిర్వహిస్తున్నారు.

శతదినోత్సవాలు

ఈ నెల 6 న "శివరంజని" శతదినోత్సవం అనంతరం వందరోజుల వేడుకలు జరుపుకోబోయే దాసరి దర్శకత్వం నెఱపిన మరో చిత్రం విజయ మాధవీ వారి "కటకటాల రుద్రయ్య". గత సంవత్సరం ఘనవిజయం సాధించిన ఈ స్కోప్ కలర్ చిత్రం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, తెనాలి, నెల్లూరు కేంద్రాలలో వందరోజులు అధిగమించే సందర్భంగా ఈ నెల 21 న మద్రాసు విజయా గార్డెన్స్‌లో శతదినోత్సవం భారీయెత్తున జరుగుతుంది. డాక్టర్ ఎ. ఎన్. ఆర్. అధ్యక్షత వహిస్తారు. జితేంద్ర ముఖ్య అతిథి. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు శివాజీగణేశన్ మొమెంటోలు అందజేస్తారు.

బాపు దర్శకత్వం వహించిన జయకృష్ణా మూవీస్ "మన వూరి పాండవులు" శతదినోత్సవం ఫిబ్రవరి 17 న. ఈ సందర్భంగా బాపు చలన చిత్రోత్సవం ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది. బాపు దర్శకత్వం వహించిన 8 చిత్రాలను రోజుకొకటి చొప్పున శాంతి థియేటర్‌లో ప్రదర్శిస్తారు.

మామా-అల్లుడు

మనిషి!" అని మనసులోనే తిట్టుకుని చక్కా వచ్చేశాం కూతుళ్ళమంతా.

"ఏమే అమ్మాయిలూ! నా కర్మకి వచ్చొందిలేస్తారులే...? నాగతి ఇంక అధోగతే నటే?" అని గోడు గోడు మంటూ మళ్ళీ ఉత్తరాలు రాసింది మా అమ్మ. మా ముగ్గురు అక్కయ్యలు కన్నీళ్ళతో మొర పెట్టుకుని ... మా బావల్ని మా నాన్న దగ్గరికి రాయభారం పంపారు-బుద్ధి గరప టానికి. వాళ్ల ముగ్గుర్ని ముక్కచీవాట్లేసి పంపాడట మా నాన్న.

"ఏమయ్యా? మీ పెళ్ళాల్నేలు కుంటు న్నారా? లేక విడిచి పెడుతున్నారా? మీరు "బారు" కెడుతున్నారా లేకపోతే బజారు భామినుల దగ్గర కెడుతున్నారా? అని నేనెప్పుడన్నా మిమ్మల్ని అడిగానటయ్యా? తగుదునమ్మా! అంటూ వచ్చారు మీకేమన్నా బట్టలు కుట్టించుకోవాలని మోజుంటే అంతా తలా అయిదొందలు పట్టుకెళ్ళండి! అంతేగానీ నా స్వంత విషయాల్లో జోక్యం కలిగించుకోకండి – తాతకి దగ్గులు నేర్పినట్టుగా. మీ అత్త నా పెళ్ళాం! నా యిష్టం! నేను తిట్టినా, కొట్టినా, బజారు పరుకుతో పోయినా, పతివ్రతా ధర్మాన్ననుసరించి నోరు మూసు కుని పడివుండాల్సిందే!" అన్నాట్ట.

"మొండి ముండావాడు!" అని లోలో పలే తిట్టుకుని తిరిగి వచ్చేశారట మా బావయ్యలు. ఇప్పుడు మా అమ్మ బాధగా రాసిన ఉత్తరంలోని సంగతేమిటో తెలుసా?" మళ్లీ ఆగింది ఇందు.

"అబ్బా! ఇందూ చెప్పు త్వరగా" తొందర పెట్టాడు రామారావు.

నలుగురు కూతుళ్ళు... మొదటి ముగ్గురల్లుళ్ళూ నా కన్నీళ్ళ వాకే మిగిల్చారు! ఇకపోతే... మీ ఆయనొక్కడే మిగిలింది... పైగా మీ ఆయన రచయిత కదా! నాటికలు గట్రా రాస్తాడు గదా! ఏదైనా మార్గం ఆలోచించి మామగార్ని తప్పుదారిలో పడకుండా చెయ్యమను. ఇప్పి ళ్ళగా రాకపోయినా... ఈ ఒక్కసారయినా దయచేసి వచ్చి మీ మామగారితో మాట్లాడి వారిని సరిదిద్దమను. ఇక మీ ఆయన కూడా చెయ్యలేకపోతే నాకు నుయ్యో... గొయ్యో... శరణ్యం వుండనే వుంది అని రాసిందండీ! మా అమ్మ!"

మళ్లీ కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిప్పు కుందిఇందు.

పమిట కొంగుతో ఆమె కన్నీళ్లద్ది–ధైర్యం చెప్పాడు రామారావు. "నట్టుప్ప డెలా వున్నా ... ఆపదలో ఆదుకోటం మానవత్వం. నువ్వు ధైర్యంగా వుండు! ఏదో ప్లాను ఆలోచించి... ప్లానువేసి... మామగారి ఆట కట్టిస్తాగా...! ఏదీ? ఒక్క సారి నవ్వు..." అన్నాడు.

ఆ సినిమా డైలాగుకి అచ్చం సినిమా హీరోయిన్ నవ్వినట్టే నవ్వింది ఇందు.

"ఒక్క నవ్వే చాలదమ్మాయ్! ఒక్క ము ... కూడా!" హాస్యారు సరుమ్మా అన్నాడు రామారావు

"ఛీ! పొండి! మీకు వేళాపాళా లేదు" అని ఈసారి ఇందు సినిమా డైలాగు వల్లిం చటం రామారావు ఆ ముచ్చట మూడుసార్లు తీర్చుకోటం రెండు క్షణాల్లో జరిగిపోయింది. బరువెక్కిన వాతావరణం ఆ విధంగా తేలికై పోయింది.

* * *

"ఇందూ! ఆఫీసుకు మూడురోజులు సెలవు పెట్టేశాను. మామగారి శృంగభంగా నికి చక్కని పథకం ఆలోచించాను. ఇవ్వాళే మన ప్రయాణం. ఓ అరగంటలో రడీ అవ్వు"

నీరసంగా మొహం పెట్టింది ఇందు. కంగారు పడిపోయాడు రామారావు.

"మా నాన్నని మీరు మార్చగలరం టారా?" సందేహం వెలిబుచ్చింది.

"ఓస్! ఇంతేనోయ్ నీ అనుమానం?! నాలోని నాటికా రచయిత మీద నీకేమి నమ్మకం లేనట్టుందే. చూస్తుండు! మామగార్ని రెండు రోజుల్లో మూడు చెరువుల నీళ్ళు తాగించి అత్తగారి కొంగు పుచ్చుకు తిరిగేట్టు చేస్తాను" అన్నాడు రామారావు సగర్వంగా.


"ఏమో! అంతా శ్రీవారిదే భారం"

అరగంటలో బయలుదేరి గుడివాడ బస్సె క్కారు రామారావు ఇందులు.

మధ్యాన్నానికల్లా మామగారింటికి జేరాడు రామారావు అర్ధాంగితో సహా.

రామచంద్రయ్యగారు అప్పుడే భోజనం చేసి పడక్కుర్చీలో విశ్రాంతి తీసుకుంటు న్నాడు. సీతమ్మ ఆయన పక్కగా నేలమీద కూర్చుని ఏవో కుటుంబ విషయాలు ముచ్చటిస్తోంది.

ఉత్తరం పత్తరం లేకుండా వాకిట్లో రిక్షా దిగుతున్న అల్లుణ్ణి కూతుర్ని చూసి రామచంద్రయ్యగారు-సీతమ్మలు నిర్ఘాంత పోయారు. ఉలిక్కిపడ్డ రామచంద్రయ్య గారు రెండు క్షణాల్లో తేరుకుని "రండి అల్లుడుగారు! రండి!" అంటూ అమిత మైన మర్యాద చేశారు. "కులాసాయేనా? అల్లుడుగారూ!" అని పలకరించి–కూతురి భుజంమీద ప్రేమగా చెయ్యేసి లోపలికి తీసు



వెళ్ళింది సీతమ్మ. రిక్షావాడు సామాన్లు లోపలపెట్టి డబ్బులు తీసుకుని వెళ్ళిపోయాడు. రామారావు ఇవ్వబోతుంటే వారించి తను ఇచ్చి పంపేశారు రామచంద్రయ్యగారు.

"ఏం కాకా పడుతున్నావురా? నాయనా? అన్నీ దొంగవేషాలు-శృంగార నాయకుడు!" అనుకున్నాడు రామారావు మనస్సులో.

ఓ అరగంటలో కూతురి సహాయంకూడా తీసుకుని పంచభక్ష్య పరమాన్నాలు తయారు చేసింది సీతమ్మ. భోజనాలదగ్గిర అల్లుడికి కొసరి కొసరి వడ్డింపజేశారు రామచంద్రయ్యగారు.

భోజనాలయిన తరువాత రామారావుకీ, ఇందుకీ-ప్రత్యేకమైన గది చూపించి రెస్టు తీసుకోమన్నారు. భుక్తాయాసంగా వున్న రామారావుకి కునుకు పట్టేసింది. ఇందు మీద చెయ్యేసి నిద్రలోకి జారిపోయాడు. అయిదుగంటలకల్లా తట్టి లేపింది ఇందు. "ఏమిటోయ్?" అన్నాడు రామారావు బద్ధకంగా లేచి ఒళ్ళు విరుచుకుంటూ.

"అవిగో! వాటిని చూడండి" అంది అక్కడున్న టేబులు మీద పెట్టినవి చూపిస్తూ.

టెరీవూల్ పాంటింగు క్లాత్-టెరిన్ షర్టుపీసు - ఓ ట్రాన్సిస్టరు - ఓ ఆటోమాటిక్ వాచి.

గిర్రి గంతేసి నట్టయింది రామారావుకి. సంతోషంతో కాదు-ఆశ్చర్యంతో.

"ఎవరికివన్నీ?" అన్నాడు విస్మయంగా.

"ఇంకెవరికో అయితే మీ కెందుకు చూపిస్తాను. ఇవన్నీ మీకేట. మా నాన్న బజారుకెళ్ళి పెట్టుకొచ్చారు."

'నా కిష్టం వుండదని నీకు తెలీదూ' అని రామారావు ఏదో అనబోతున్నాడు.

అతన్ని చెప్పనీయకుండానే అతని మొహం దగ్గరకి లాక్కుని గొంతు తగ్గించి చెప్పింది ఇందు.

"తీసుకోనంటే మా నాన్నకి అనుమానం వచ్చి వ్యవహారం బెడిసిపోతుంది. అందుకని వీటిని దయచేసి తప్పక స్వీకరించండి. అంతే కానీ మా నాన్న కాకాలో మాత్రం పడకండి. ఇవన్నీ ఎర జూపించి మిమ్మల్ని మంచి చేసుకుని తను మంచి వాణ్ణనిపించుకోవాలని చూస్తున్నాడు. మీరు అదేమీ నమ్మకండి. దేనిదారి దానిదే. మీ పథకం ప్రకారం కానీయండి" ముఖ్యంగా మావగారు... అప్పైన అత్తగారు మరీ మరీ బలవంతం చేయటంతో అర్ధాంగి హెచ్చరిక గుర్తొరావటంతో తీసుకోక తప్పలేదు రామారావుకి. పరిస్థితిని ఒకసారి సమీక్షించుకుని... తన ప్లాను రేపు ప్రయోగిద్దామనుకున్నాడు రామారావు.

మరునాటి రోజు సాయంత్రం - చల్లని గాలులు వీస్తున్నవేళ- కనుచీకట్లు ముసురుకుంటున్నవేళ ఇద్దరూ డాబామీద కూర్చున్నారు.

"మావగారూ! ఇన్నాళ్ళూ నేను మిమ్మల్నేమీ అడగలేదు. ఇవ్వాళ నోరు తెరిచి అడుగుతున్నాను. నా కోరిక తీర్చాలిమీరు."

"చరమాంకం"

– వేమకోటి

నటించలేను ; నటించలేను
ఈ జీవితం మధ్య ఉండలేను
నిజాయితీ లేని నిండు గుండెల మధ్య
మమకారం లేని మానవతల మధ్య
నేను మనలేను ; నేమనలేను.
నాలో ప్రవహిస్తున్న చీమూ నెత్తురు,
యిన్నాళ్ళుగా జ్వలించిన మేధస్సు
యివన్నీధర్మాగ్రహణంలో చిక్కుకున్నాయి
స్వార్థం, సంస్కారాన్ని
ముద్దు పెట్టుకుంటూ,
సమాజానికి అహం రంగుపులుముతోంది.
నేను దానికి బానిస కాకుండానే
పలాయనమే చరమాంక మని
తెలుసుకున్న జీవితంలో
నేను నటించలేను;మరి నటించను.

"ఏమిటో అడుగు బాబూ! ఇన్నాళ్ళకు మా యింటికి వచ్చావు. నిన్ను కాదంటానా? ఏం కావాలి రాలీ సైకిలు కావాలా? బజాజ్ స్కూటర్ కావాలా?"

"ఛ! అవేమీ వద్దు మావగారూ! వాటిలో ఏం మజా వుంటుంది!"

ఆశ్చర్యపోయారు రామచంద్రయ్యగారు. ఇదేమిటి అల్లుడి ధోరణిలా వుంది?!

"ఏం నటిస్తున్నావురా ముసలినక్కా నీ వంగి వంగి వేషాలు నా దగ్గిర కాదు. నేను నాటికా రచయితను మిస్టర్" స్వగతం పలుక్కున్నాడు-రామారావు.

"చెప్పు బాబూ" అన్నారు.

"నాకు మీ అమ్మాయి దగ్గిర సుఖం పాతపడిపోయింది. బజారుచిలకలు కావాలి" ధైర్యంచేసి అనేశాడు రామారావు - కాదు నాటికా రచయిత.

దాదాపు అరిచినట్టుగా అన్నారు రామచంద్రయ్యగారు.

"అల్లుడూ! మతి వుండే మాట్లాడుతున్నావా? నా కన్నతల్లికి అన్యాయం చెయ్యకు."

"ఏం చెపుతారు మావగారూ? మీరు అత్తగారికి అన్యాయం చెయ్యటంలా? పార్వతీదేవిలాంటి అత్తగారేం పాపం చేసిందని ఆమెనలా చిత్తక్షోభకి గురిచేస్తున్నారు?"

"బాబూ! రామారావ్! ఏమిటి నువన్నేది? నేను మీ అత్తగారికి..."


"తెలియనట్టు మాట్లాడకండి. మీ చేతిలో డబ్బువుంది- మీ వంట్లో ఓపికుంది -మిమ్మల్ని కులాసాల్లో తేల్చే విలాసినులు కావాలటగా?"

మీరు అత్తగారికి ఆమె చేతనయింది చేసుకోమని గడువిచ్చారటగా. నేనూ వస్తాను మీతో. మీకు అత్తగారు కాకుండా కొత్త ప్రియురాలు ఎలా కావాలో నాకు ఇందు కాకుండా మరో ఇందువదన కావాలి పదండి ముందుకు! పదండి తోసుకు! వ్యభిచార గృహాల్ని పావనం చేద్దాం!" ఆవేశంగా అన్నాడు రామారావు. అతనిలోని రచయిత ఉబికి ఉబికి వస్తున్నాడు బయటికి.

"అల్లుడూ! ఈ రామచంద్రయ్యంటే ఏమనుకుంటున్నావో...ఏమో...?సాక్షాత్తూ శ్రీరామచంద్రుడి లాంటివాడు. ఏకపత్నీవ్రతుడు! పరస్త్రీతో పొందు కలలో కూడా ఒప్పుకోడు. ఎవరు నీతో నా గురించి అలా చెడుగా చెప్పింది?" రామచంద్రయ్యగారి కోపం తారాస్థాయి నందుకుంది. ఆవేశంతో వణికిపోతున్నారాయన.

"అయితే మీ అమ్మాయి అలా చెప్పిందేమిటిచెప్మా?!" స్వగతంగా అనుకోవాల్సిన మాటల్ని పైకే అనేశాడు రామారావు.

"మా అమ్మాయా? మైగాడ్! నేను నమ్మను" ధృడంగా అన్నారు రామచంద్రయ్యగారు. ఇంత వరకూ వచ్చిన తర్వాత వ్యవహారంపూర్తిగా తేల్చుకో దల్చుకున్నాడు రామారావు.



ఎడమనుంచి కుడికి: శ్రీయుతులు బాపు, సి.ఎ. నజరత్ (భారతదేశానికి ఆక్టింగ్ హైకమిషనర్), కెన్‌వాషిన్ (బ్రిటిష్ ఫిలిమ్ థియేటర్‌సంస్థకి డైరెక్టర్), డా. జి. కృష్ణమూర్తి (బ్రిటన్‌లో ఆంధ్రా కల్చరల్ ఎసోసియేషన్‌కి అధ్యక్షులు), డేవిడ్ రాబిన్‌సన్ (టయిమ్స్ పత్రికయొక్క సినిమా విమర్శకుడు.)

లండన్‌లో బాపు బొమ్మలు

ఈమధ్యే లండన్‌లో ''సీతాకళ్యాణం'' సినిమా ప్రదర్శించారు. అప్పుడే దర్శకుడు శ్రీ బాపు కూడా అక్కడికి వచ్చారు. శ్రీ బాపు సినిమా దర్శకుడుగా కన్నా చిత్రకారుడుగానే చాలామందికి తెలుసు అంటే తప్పులేదేమో! ఆయన గీసిన, చేసిన బొమ్మల ప్రదర్శన ఒకదానిని లండన్‌లో ''ఆంధ్రా కల్చరల్ ఎసోసియేషన్ యు. కె.'' వారు, బ్రిటిష్ ఫిలిమ్ థియేటర్‌వారితో కలిసి ఏర్పాటుచేశారు.

చిత్ర ప్రదర్శనకి బ్రిటన్‌లో భారతదేశం ఆక్టింగ్ హైకమీషనర్ శ్రీ నజరత్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పేజీలో ప్రదర్శన తాలూకు ఫొటో ఒకటి, ఆహ్వాన పత్రిక నకలు ఒకటి పడుతున్నాయి. తెలుగు దేశంలో శ్రీ బాపు పేరు అందరికీ తెలుసు. విదేశాలలో ఉంటూ తెలుగుని మర్చిపోని వారికి ఎందరికో కూడా ఆయన పేరు ఎన్నో జ్ఞాపకాలని తీసుకురాగలదు. ''బాపు బొమ్మలు'' అందానికే ఒక ప్రమాణాన్ని సృష్టించాయని ఎంతమంది ఆంధ్రులు అనుకోలేదు? లండన్‌లో వాటిని చూసినవారికి అందమయిన అనుభూతులు ఎన్నో కలిగి ఉండాలి—ఆయనని గురించి తెలిసిన వారి సంగతి సరేసరి, తెలియనివారికి కూడా! [ఒ.వి.]



The pleasure of your company
is requested at a
RECEPTION
on Thursday 7 December 1978
AT
The National Film Theatre
South Bank, London S.E.1
3.30 - 4.30 P.M.
on the occasion of the pre-view of
the first Graphic Art Exhibition
of the works of the
renowned Indian Film Director and Artist

BAPU

Wine

The Exhibition is open for the
public from 8- December– 2 Jan 1979
11.30 a.m. - 11.00 p.m.
every day including Sundays
Admission Free
ANDHRA CULTURAL ASSOCIATION U.K.
in collaboration with
THE NATIONAL FILM THEATRE

1978 లో విడుదలైన డైరెక్టు టేక్ తెలుగు చిత్రాలు

1. పతిసావిత్రి సి 4.1.78, 2. చిలిపికృష్ణుడు 11.1.78, 3. వేలుకాలువు సి 13.1.78 4 నాయుడుబావ సి 13.1.78, 5. ఇంద్రధనుస్సు సి 14.1.78, 6. విందుమనిషి సి 26.1.78, 7. పట్నవాసం సి 3.2.78, 8. తల్లే చల్లని దైవం 9.2.78, 9. సూర్యచంద్రులు 10.2.78, 10. గోరంతదీపం సి 13.2.78 11. అల్లరిబుల్లోడు సి 23.2.78 12. సీతామాలక్ష్మి 24.2.78, 13. అన్నదమ్ముల సవాల్ సి 3.3.78, 13. పంతులమ్మ సి 10.3.78, 15. చిరంజీవి రాంబాబు సి 11.3.78, 16. అక్బర్ సలీం అనార్కలి సి 15.3.78, 17. చిలిపి చిన్నమ్మ 16.3.78 18. దేవదాసు మళ్ళీపుట్టాడు సిఎస్ 23.3.78 19. మార్పు సి 5.4.78, 20. ప్రయాణంలో పదనిసలు 6.4.78 21. విచిత్ర జీవితం సి 14.4.78, 22. సింహంగాని సిఎస్ 14.4.78 23. మంచి బాబాయి సి 22.4.78, 24. దసరా రంగమ్మ 27.4.78, 25. బొమ్మరిల్లు 28.4.78, 26. కాలాంతకులు సి 6.5.78 27. దొంగల దోపిడి సిఎస్ 12.5.78 28 మరోచరిత్ర 19.5.78 29. దేవుడున్నాడు జాగ్రత్త సి 19.5.78 30. కన్నవారిల్లు 20.5.78, 31. పొట్టేలు పున్నమ్మ సి. 25.5.78, 32. ముగ్గురూ ముగ్గురే సి. 27.5.78, 33. రాముకృష్ణులు సిఎస్ 8.6.78, 34. అనుగ్రహం సి 16.6.78, 35. ఖైదీ నెం. 77 16.6.78, 36. దూడూ బసవన్న 23.6.78, 37. గమ్మత్తు గూఢచారులు 23.6.78, 38. మంచిమనసు సి 29.6.78, 39. ఓ మోహనరంగ సి 29.6.78 40. అమరప్రేమ సి 1.7.78, 41. పలివిమలు 7.7.78, 42. లంబాడోళ్ళ రాందాసు సిఎస్ 14.7.78, 43. దొంగాటకు సి 14.7.78, 44. కలియుగ స్త్రీ సిఎ 20.7.78, 45. అడవి మనుషులు సిఎస్ఎ 21.7.78, 46. మల్లెపూవు సి 26.7.78, 47. రాజపుత్ర రహస్యం సిఎస్ 28.7.78, 48. వయసు పిలిచింది సిఎ 4.8.78, 49. సింహబలుడు సిఎస్ 11.8.78, 50. సన్నాయి సి 18.8.78 51. స్వర్గసీమ 24.8.78, 52. ప్రేమ—పగ సి 25.8.78, 53. సింహగర్జన సిఎస్ 26.8.78, 54. పట్నాలొచ్చిన పతివ్రతలు సి 31.8.78, 55. అమెరికా అమ్మాయి సి. 2.9.78, 56. శ్రీరామ పట్టాభిషేకం సి. 7.9.78, 57. రాధాకృష్ణ సి 14.9.78 58. చెప్పింది చేస్తా సిఎస్ 21.9.78, 59. ప్రాణం ఖరీదు 22.9.78, 60. శివరంజని సిఎస్ 27.9.78, 61. నాలాగ ఎందరో 28.9.78, 62. రామచిలుక సి 29.9.78, 63. సాహసవంతుడు సిఎస్ 6.10.78 64, కుమారరాజా సిఎస్ 6.10.78, 65. కటకటాల రుద్రయ్య సిఎస్ 11.10.78, 66 తుఫాన్ మెయిల్ సి 19.10.78, 67. అంగడి బొమ్మ సిఎ 27.10.78, 68. శ్రీరామరక్ష సి 2.11.78 69. మనవూరి పాండవులు సి 9.11.78, 70. సీతాపతి సంసారం 10.11.78 71. లాయర్ విశ్వనాథ్ సిఎస్ 17.11.78, 72. శభాష్ గోపి సి 24.11.78, 73. రాముడు—రంగడు సి 25.11.78, 74. రిక్షారాజీ సి 30.11.78, 75. అతనికంటే ఘనుడు సిఎస్ 1.12.78, 76. ఒక వూరి కథ సి 7.12.78 77. ప్రేమ చేసిన పెళ్లి సి 9.12.78 78. కేడి నెం. 1 సి 15.12.78 79. కరుణామయుడు సి 21.12.78, 80. ఎంకినాయుడు బావ సిఎస్ 29.12.78 81. ముగ్గురు మూర్ఖురాళ్ళు 30.12.78.

డైరెక్టు టేక్ చిత్రాలు 81, డబ్బింగ్ చిత్రాలు 14, మొత్తం చిత్రాలు 95. డైరెక్టు టేక్, కలర్ 63 డబ్బింగ్ కలర్ 7 మొత్తం కలర్ చిత్రాలు 70. సినిమాస్కోప్ చిత్రాలు 17

1. సాంఘికము 56, 2. ఆర్ట్స [పార్లల్] 9 3. క్రైమ్ 8, 4. జానపదము 4. 5. పౌరాణికం 2. 6. చారిత్రాత్మకం 2, మొత్తం 81.

—కొండగడ్డ నరసయ్య

సి - కలర్. ఎస్ - సినిమాస్కోప్. ఎ - సర్టిఫికెట్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1979 ఫిలిం బ్యాలట్ పత్రం

ముగింపు తేదీ 31 – 1 – '79

1. ఉత్తమ చిత్రం ……………………………
2. ఉత్తమ నటుడు ……………………………
3. ఉత్తమ నటి ……………………………
4. ఉత్తమ దర్శకుడు ……………………………
5. ఉత్తమ సంగీత దర్శకుడు ……………………………
6. ఉత్తమ సహాయ నటుడు ……………………………
7. ఉత్తమ సహాయ నటి ……………………………
8. ఉత్తమ హాస్యనటుడు ……………………………
9. ఉత్తమ హాస్యనటి ……………………………

ఓటరు పేరు ……………………………

[illegible] ……………………………

తులసీభవన్‌కు శంకుస్థాపన :

రామచరిత మానస్ చతుశ్శత జయంతి సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన తులసీ భవన్‌కు ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి డిసెంబర్ 15వ తేదిన శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపనోత్సవానికి వైస్‌చాన్సలర్ శ్రీ జి. వి. రామరెడ్డి అధ్యక్షత వహించారు. భారతీయులు తరతరాలుగా పాటిస్తున్న నైతిక ధ్యాత్మిక మూల్యాల పునరుద్ధరణ అవసరమని, దానికి రామచరితమానస్ ఉత్తరభారతంలో ఎంతగానో దోహదం చేసిందని ఆయన అన్నారు.

హైదరాబాదు నోట్‌బుక్

బూట్ పాలిషర్ మధుకర్ :

పరిశ్రమకు — పట్టుదలకు, ఉత్సాహానికి— ఉత్సుకతకు, వృత్తి గౌరవానికి— సత్ప్రవర్తనకు మారుపేరు బూట్‌పాలిషర్ మధుకర్. మధుకర్ 14 సంవత్సరాల కుర్రవాడు. మూడవ క్లాసు చదివాడు. పుట్టిన వూరు మహబూబ్‌నగర్. తండ్రి అక్కడ రిక్షా తొక్కుతాడు. అన్న హోటల్‌లో క్లీనరు. చదువు అబ్బలేదు. పట్నం బయలుదేరాడు. అటూ ఇటూ తిరుగుతూ తిరిపం ఎత్తుకుంటున్నాడు. సిగ్గనిపించేది. కాని ఏమి చేస్తాడు? ఆకలిమంటలను ఆర్పాలిగదా! బూట్లు రిపేర్ చేసే ఒక పెద్ద మనిషి మధుకర్‌ని పిలిచి, "ఇట్లా ఎంతకాలం అడుక్కుంటావు? ఏదయినా పేశా నేర్చుకోరాదూ! బూట్లకిట్ల పాలిష్ కొడతావా నా దుకాణంలో?" అనడిగాడు. తను తెలుగోడు. బూట్లు పాలిష్ చేయడమా? అనుకొన్నాడు. కాని, ఏ వృత్తి అయితేనేమి? మర్యాదగా బతకటం కదా! దిల్‌సాఫ్‌గా వుంటే బగుంటుంది ఏమీ అనదు. దొంగలుకోడం, బద్మాషి చేయడం లేదుగదా!— అనుకొని అతని అంగట్లో కుదురుకుని బూట్ పాలిష్ కొట్టడం చిన్న చిన్న మరమ్మత్తులు నేర్చుకొన్నాడు. కొన్నాళ్ళకు స్వతంత్రంగా ప్రారంభించాడు దంధా. సికింద్రాబాద్ రాష్ట్రపతిరోడ్డులోని హోటల్ రామకృష్ణ ముంగిట్లో ఒక డబ్బా పెట్టుకున్నాడు. దాంట్లో బూట్‌పాలిష్ సరంజామా అంతా ఉంటుంది. ఉదయం ఏడు గంటలు మొదలు మధ్యాహ్నం 12—00 గంటల వరకు అక్కడ వుంటాడు. కొన్నిటికి ఫటాఫట్ పాలిష్ చేస్తాడు. మరికొన్నింటికి జర్రా ఆలస్యం అవుతది. రోజుకు పదిరూపాయలు తక్కువ కాకుండా సంపాదిస్తాడు. పది రూపాయలలో మూడు రూపాయలు తప్పనిసరిగా అంజలిటాకీస్ పక్కన వున్న హైదరాబాద్ స్టేట్‌బ్యాంకిలో తన ఖాతాకు జమ చేస్తాడు. తండ్రికి అడపాదడపా 50, 100 పంపుతాడు. ఎక్కువ గిరాకీ లేనిరోజున ఖాతా నుంచి కొంత డబ్బు తీసుకుని ఖర్చు పెట్టుకుంటాడు. ఒక బూట్‌పాలిష్ డబ్బా రెండులోజులకు వస్తుంది. మధ్యాహ్నం పన్నెండు తర్వాత భోజనం చేసి, బజారుకి సంచి తగిలించుకుని, గిరాకీని వెతుక్కుంటూ బయలుదేరుతాడు. కాని, ఉదయం ఉన్నంత గిరాకీ ఉండదు. ప్రభుత్వం వెనుకబడిన వారి చదువుకు, ఉన్నతికి ఎంతో సహాయపడుతున్నది. నీవు చదువుకొనివుంటే బాగుండేది గదా!— అన్నాను. అన్నిటికీ నసీబుండాలిసార్. నాకు చదువు అంటలేదు— అన్నాడు. మరి బూట్‌పాలిష్ చేస్తూ ఎంతకాలం బతుకుతావ్?— అన్నాను. వేరే పనికూడా చూస్తున్న. చిన్న దుకాణం పెడతా— అన్నాడు మధుకర్. ఎక్కడ చూసినా యువకలోకంలో కనిపించే అశాంతి, అసంతృప్తి, ఇంతచదివి ఈపని చేయాలా అనే అహంకారం మొదలయిన వ్యాపించిన సమాజంలో మధుకర్ వంటి క్రియాశీలురు, వృత్తిగౌరవం ఎరిగిన వివేకవంతులు, శ్రమజీవన వీరులు మిణుకుమిణుకుమనే ఆశాదీప కళికలను మన హృదయాలలో వెలిగిస్తూ ఆనందం కలిగిస్తుంటారు.

బంద్, హర్తాళ్ :

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని సభాధిక్కారం నేరానికి లోక్‌సభ సభనుంచి బహిష్కరించి, ఆ సభ్యత్వాన్ని రద్దుచేసి, కారాగారానికి పంపినందుకు నిరసనగా దేశమంతా డిసెంబర్ 20వ తేదిన జరిగిన ఆందోళనలో భాగంగా జంట నగరాలలోను ఆందోళన, బంద్, హర్తాళ్ జరిగాయి. రోడ్డు రవాణాశాఖ బస్సులేవీ నడవలేదు. రాష్ట్రం మొత్తంమీద దాదాపు 2000 మందిని అరెస్టు చేసినట్లు పోలీసువర్గాలవల్ల తెలిసింది. ఇందిరాకాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రాష్ట్ర మంతటా ఆందోళన జరుగుతుందని ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంపై దుండగులు దాడి జరిపారు. రాయచూర్— సికింద్రాబాద్ ప్యాసింజరు షాద్‌నగర్ స్టేషనులో ఆగినప్పుడు 200 మంది ఆందోళనకారులు నిప్పంటించారు. గార్డు బోగీలో వున్న పార్శిళ్లను దోచుకున్నారు. తపాలా ఆఫీసులు, రైల్వేస్టేషనులు, రైలు పెట్టెలు ఆందోళనకారులకు లక్ష్యమయ్యాయి.

పరీక్షావిధాన పరిశీలన సంఘం :

విశ్వవిద్యాలయాల పరీక్షా విధానాన్ని పరిశీలించి సంస్కరణలు సూచించడానికి రాష్ట్ర ప్రభుత్వం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ డాక్టర్ కె. వెంకటరామయ్య నాయకత్వాన ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం విశ్వవిద్యాలయం పాఠ్యక్రమం మున్నగు సకల విషయాలు పరిశీలించి, మూడు నెలలలో నివేదిక సమర్పిస్తుంది. ఈ సంఘంలో నిజాం కళాశాల ప్రిన్సిపాలు శ్రీ ఎం. ఎ. తకీఖాన్, ప్రొఫెసర్ యాదగిరిరెడ్డి, ప్రొఫెసర్ రామలింగంనాయుడు, ప్రొఫెసర్ భద్రిరాజు కృష్ణమూర్తి, ప్రొఫెసర్ తిరుమలరాజు రామరాజు మున్నగువారున్నారు.

ఉపశ్రుతి :

"తప్పుచేసిన వారిని శిక్షిస్తే ఆందోళన చేస్తారేమిటండీ మన దేశంలో. ఇలాటి దేశం దునియాలో మరెక్కడైనా వుందా?" అని అడిగాడు ఒక న్యాయవాది పాత అయిన అమాయకుడు. నేను కూడా ఆలోచనలో పడ్డాను ఉందా? అని. మా సంభాషణ వింటున్న ఒక పెద్దమనిషి అన్నారు గదా— 'లేనేలేదు సార్.

లేదురా ఇటువంటి భూదేవి ఎందు!

లేదురా ఇటువంటి పేరులింకెందు!

అని మహాకవి రాయప్రోలు కూడ అన్నారుసార్" అన్నాడు.

—తిరుమల రామచంద్ర

అన్నిటికన్నా ప్రమాదకరమైనది?

రియోడిజనీరోలోని ఒక ఇన్సూరెన్సు కంపెనీ తీరి కూర్చుని నగరంలో మిక్కిలి అపాయకరమైన పని ఏది అని ఆలోచించి, అది తెలుసుకునేందుకు పరిశోధనారంభించిందట. తత్ ఫలితంగా ఫుట్‌బాల్ ఆటకు అంపైర్‌గా వుండడం మిక్కిలి అపాయకరమైన కార్యమని, దొంగస్వాంచెం తక్కువ అపద పెళ్ళిళ్ళు చేయడం అని తేలిందట.

కావాలనుకున్నప్పుడు కాన్పు!

అమెరికాలో గర్భవతులైన స్త్రీలు తమకు కాన్పు ఎప్పుడు కావాలంటే అప్పుడు వచ్చేలాగ చేయించుకుంటున్నారట. అనుకోకుండా వచ్చే సాధారణ ప్రసవానికి వీరికి టయిము కుదరదట. అందువల్ల తమకు తీరిక వున్నప్పుడు కృత్రిమంగా నొప్పులు వచ్చేలా వైద్యం చేయించుకుంటున్నారట. ఈ నొప్పులు అసలు నొప్పులకన్నా ఎక్కువ బాధాకరంగా వుంటాయట. అయితే ఏమీ అంటున్నారట. వ్యాపారంగా పోతే.. కడుపులో వున్నమ్మ కనక నాయనా కదా!

పొడుగు సుందరి!

ప్రపంచంలో అతి పొడుగైన సుందరి స్పెయిన్‌లో వున్నదట. ఆమె పొడవు ఏడడుగుల ఆరున్నర అంగుళాలట— బాబోయ్!! పెళ్ళయిందా అడిగేరు!

జీవితంపై విరక్తితో దారుణంగా ఆత్మహత్య

తమిళనాడుకు చెందిన భవానీ అనే వూరిలో 22 ఏళ్ళ నాగరాజన్ అనే అతనికి మూడు నెలల క్రితం పెళ్ళయింది, కాపురానికి వచ్చి పట్టుమని పది రోజులు కూడా కాపురం చేయకుండానే అతని భార్య అతన్ని వదిలేసి, తన పుట్టింటికి వెళ్ళిపోయిందట. ఈ అవమానంతో కృంగిపోతూ వుండగా అది చాలదు అన్నట్టు ఆ నాడు కట్టెలు విరవడానికి చెట్టు ఎక్కితే అక్కణ్ణుంచి పడి కాళ్ళు విరిగాయట. దాంతో కుంటి బ్రతుకయిందట. ఆ దెబ్బతో తన జీవితం మీద అతనికే విరక్తి చెంది కొత్త రకంగా, దారుణంగా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుని, కొండలు పగల గొట్టే మందును పొట్ట భాగంలో పెట్టి గట్టిగా కట్టుకుని దానికి నిప్పంటించుకున్నాడట. వొత్తి అంటుకున్న కాస్సేపట్లో ఆ బాంబు ఢాం అని పేలి, అతని శరీరం తునాతునకలై ఆకాశమంత ఎత్తున ఎగిరి, భూమ్మీద పడిందట.



ఆరు రూపాయల జీతం

మధ్యప్రదేశ్‌లో వున్న కొన్ని ఆయుర్వేద ఆసుపత్రులలో పని చేస్తున్న హరిజనులకు గత ముప్పయ్యేళ్ళుగా నెలకు ఆరు రూపాయల జీతం ఇవ్వబడుతోందట. అంతకు ముందో... ఆసుపత్రి వుండకపోవచ్చు కదా!

రుబాయత్ వ్రాతప్రతి?

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఉమర్ ఖయ్యాం రాసిన "రుబాయత్" వ్రాత ప్రతి వున్నదట. ఇది కేవలం ఉమర్ ఖయ్యాం తన చేతితో వ్రాసినదని గత ఇరవై సంవత్సరాలుగా అతి భద్రంగా దాచారట. ఇప్పుడు అది ఆయన వ్రాసినది కాదని కొన్ని పరిశోధనల వల్ల తేలిందట.

ఫోను కావాలంటే...!

అమెరికాలో ఫోను కనెక్షను కావాలని దరఖాస్తు పెట్టుకున్న మూడు రోజులలో ఫోను వచ్చేస్తుందట. ఫ్రాన్సులో ఫోను కావాలంటే మూడు నెలలవుతుందట. బొంబాయిలో ఫోను కావాలంటే మూడేళ్ళు పడుతుందట. ఢిల్లీలో అయితేనో.. అసలు ఆశే లేదు.. అమ్మా!!

బొంబాయిలో బిచ్చగాళ్ళు!

బొంబాయిలోని బిచ్చగాళ్ళ ఆదాయ వివరాల మీద కొన్ని లెక్కలు వేసి, కొంత పరిశోధించి వివరాలను కొందరు బయట పెట్టారట. దానిని బట్టి నూటికి 22 మంది బిచ్చగాళ్ళు తాము సంపాదించినది పూర్తిగా, స్వతంత్ర్యంగా తామే అనుభవిస్తున్నారని, మిగతా వారు తమకొచ్చిన ఆదాయంలో కొంత భాగం బిచ్చగాళ్ళ కాంట్రాక్టరుకో, సెక్రటరీకో కడుతున్నారని, 30 శాతం బిచ్చగాళ్ళు రోజుకు నాలుగునుంచి ఆరు రూపాయల వరకు సంపాదిస్తున్నారని, నాలుగు శాతం రోజుకు 20 నుంచి 25 వరకు సంపాదిస్తున్నారని, సాధారణంగా ఆ బిచ్చగాళ్ళు 20 నుంచి 30 సంవత్సరాల వయస్సు వారేనని తేలిందట.

బస్సులో బాంబు — ఏడుగురు మృతి


ఇందిరా గాంధిని పార్లమెంటు నుంచి బహిష్కరించి, ఖయిదు చేసిన సందర్భంలో దేశంలో జరిగిన అల్లర్లలో కొన్ని కోట్ల ధన నష్టం, చాలా ప్రాణ నష్టం జరిగింది. నాగర్‌కోయిల్‌లో కట్టబొమ్మన్ కార్పొరేషను బస్సులో విసిరిన ఒక బాంబు పేలి ఏడుగుర్ని పొట్టన పెట్టుకుందట. బస్సు భస్మమై పోయిందట. తిరునల్వేలిలో పల్లవన్ సంస్థకు చెందిన ఓ బస్సును నిలబెట్టి భస్మం చేసేశారట— కిమర్థమిదం సర్వం!!

పూనకానికి పోలీసు కాపలా


నల్లగొండ సమీపంలోని మెడ్డపుప్పలపల్లిలో అక్టోబరు నెలలో ఒకామెకు పూనకం వచ్చిందట. ఆపైన అలాటి పూనకమే మరొకామెకూ వచ్చిందట. ఆ తర్వాత మరొకామెకు వచ్చిందట. ఇలా రోజుకు కనీసం పది పన్నెండుమంది స్త్రీలకు ఇలా రకం పూనకం వస్తోందట. ఇదేదో క్షుద్ర దేవత ఆవాహం అని ఆ వూరి ఆడవారు భయపడి వూరు వదలి తమ చుట్టాల ఇళ్ళకో ఎక్కడికో వెళ్ళిపోతున్నారట. ఈ పూనకంలో స్త్రీలు అధిక ఉద్రేకులై కొన్ని అమానుష చర్యలు చేయడం వల్ల ఆ వూరిలో పోలీసు కాపలా కూడా పెట్టారట. హైదరాబాద్ మెంటల్ ఆసుపత్రిలో ఇలా పూనకం వచ్చిన వారికి చికిత్స చేస్తున్నారట. అసలీ పూనకం ఏమిటో అని పరిశోధనలు జరుపుతున్నారట.

7 కిలోల బంగారు రథం

తమిళనాడు కుంభకోణానికి సమీపంలో గల స్వామిమలైకి చెందిన స్వామినాథన్ (కుమారస్వామి) 8 లక్షల రూపాయల వ్యయంతో ఏడు కిలోల బంగారంతో రథాన్ని తయారు చేశారట. తమిళనాడు దేవాలయంలో యిలాంటిది బంగారు రథాలున్న నాలుగు దేవాలయాలు వున్నాయట ఇంతకు ముందు. ఇంకా మధుర మీనాక్షికి, తిరుచ్చి దగ్గర వున్న సమయపురం అమ్మవారికి కూడా ఇలాంటి రథాలు చేయించబోతున్నట్టు హిందూ దేవాదాయశాఖ కమిషనర్ అన్నారట. శుభం భూయాత్!



మీరుకేవలం ఓ బల్బ్‌ను కొనాలనుకుంటే, ధారాళంగా దేనినైనా కొనండి కాని మీరు మరింత ప్రకాశవంతమైన కాంతి, చిరకాలపు మన్నికను కొనాలనుకుంటే, హెచ్‌ఎమ్‌టిని కొనండి



తాజా బల్బులు ప్రకాశవంతమైన కాంతినీ, మన్నికనూ ఇస్తాయి కాని మీరు మరింత ప్రకాశవంతమైన కాంతినిస్తూ, చిరకాలం మన్నే బల్బు కావాలనుకుంటే, ఒకే ఒక బల్బు ఉంది— హెచ్‌ఎమ్‌టి।

కాని హెచ్‌ఎమ్‌టి బల్బులు మరింత ప్రకాశవంత కాంతి నిచ్చేందుకు, చిరకాలం మన్నేందుకు కారణం ఏమిటి? ఇతర ఉత్పాదకులకన్నా హెచ్‌ఎమ్‌టి కొన్ని ఉత్కృష్టమైన లాభాలను కలిగివుంది. హెచ్‌ఎమ్‌టి మాత్రమే, తమంతట తామే, బల్బు యొక్క అన్ని భాగాలను తయారు చేసే ఏకైక సంస్థ అంచేత ప్రతి దశలోనూ నాణ్యతను అదుపులో ఉంచేందుకు హెచ్‌ఎమ్‌టికి వీలౌతుందన్న మాట.

ఇంకా హెచ్‌ఎమ్‌టి వారు బల్బులు తయారుచేయడం ప్రారంభించక ముందే వారు బల్బులు తయారుచేసే యంత్రాలను తయారుచేస్తూ వస్తున్నారు. అందువలన కేవలం సాధారణ బల్బులు కాక విశిష్టమైన, ఉత్తమమైన బల్బులు తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానపు అధిక్యతను హెచ్‌ఎమ్‌టి కలిగివుంది.

అంతేకాదు, హెచ్‌ఎమ్‌టి వారు టంగ్స్రామ్ వారి— అంటే ప్రపంచంలో ల్యాంపులు తయారుచేయడంలో అత్యంత అనుభవం కలిగిన ఒకానొక విశిష్ట సంస్థ— అనుభవం, విజ్ఞానం కలిగివున్నారు. ఇది హెచ్‌ఎమ్‌టి బల్బులకు అంతర్జాతీయ నాణ్యతనిస్తుంది.

ఇంకా, హెచ్‌ఎమ్‌టి వారికి, వారి గడియారాలు యంత్ర పరికరాలు మరియు ట్రాక్టర్లు తయారుచేయడంలో 25 ఏళ్ళగా సంపాదించిన ఖ్యాతి వుంది మరి ఆ ఖ్యాతినంతా వారు, ఓ గాజు ముక్కపై పణంగా ఒడ్డుతున్నారంటే ఏదో వుందన్న మాటే మరి ఆ వుంది మరి మరింత ప్రకాశవంతమైన కాంతి చిరకాలపు మన్నిక. ఇంకా ఉత్తమమైన నాణ్యత

hmt



హెచ్‌ఎమ్‌టి బల్బులు - మీజీవితంలో వెలుగులు

Rediffusion/H/748 TL c

శుక్రగ్రహం మీద రష్యన్ వ్యోమనౌక

శుక్రగ్రహ పరిశోధనకు సోవియట్ ప్రయోగించిన అంతర్గ్రహ కేంద్రం "వెనెరా–12" 98 రోజులలో 240 మిలియన్ కిలో మీటర్లకుపైగా ప్రయాణం చేసి, శుక్ర గ్రహాన్ని సమీపించింది. ఈ కేంద్రానికి సంబంధించిన అవరోహణ నౌక "వెనెరా–12" నుండి విడివడి మాస్కో కాలమానం ప్రకారం డిసెంబరు 21 ఉదయం 6.30 గంటలకు శుక్రగ్రహంపై మెమ్మదిగా దిగింది. 110 నిమిషాలలో అది శుక్రగ్రహ ఉపరితలాన్నుండి శాస్త్రీయ సమాచారాన్ని భూమికి ప్రసారం చేసింది. "వెనెరా-12" 78 సెప్టెంబరు 14 వ తేదీన ప్రయోగించ బడింది.

ఈ యాత్రలో అది అంతర్గ్రహ విశేష మార్గంలో శాస్త్రీయ పరిశోధనలను కొనసాగించింది. ప్రత్యేకించి, సౌర, నక్షత్ర మండలంలోని గామా కిరణాల అధ్యయనానికి ఉద్దేశించిన సోవియట్– ఫ్రెంచి కార్యక్రమాన్ని అమలు జరిపే విషయంలో పరిశోధనలను నిర్వహించింది. సెప్టెంబరు 21– డిసెంబరు 14 తేదీలలో ఈ కేంద్రం ప్రయాణ మార్గాన్ని చక్క దిద్దడం జరిగింది.

శుక్రగ్రహ వాతావరణంలో ప్రవేశించడానికి రెండు రోజులు ముందుగా డిసెంబర్ 19వ తేదీన ఆరోహణ నౌక ప్రధానకేంద్రం నుండి విడివడింది. అనంతరం ఈ కేంద్రం శుక్ర గ్రహ సమీపంలో ప్రక్క దారికి మళ్లించబడింది. ఆరోహణ నౌక సెకండుకు 11.2 కిలో మీటర్ల వేగంతో శుక్ర గ్రహ వాతావరణంలోకి ప్రవేశించింది.

గ్రహోపరితలానికి 62 కిలో మీటర్ల ఎత్తులో అవరోహణ నౌక ప్రధాన కేంద్రం నుండి విడివడుతూవున్న సమయంలో వాతావరణం యొక్క, మేఘాలయొక్క రసాయనిక విశ్లేషణనూ, వాతావరణంలో వెదజల్లబడి వున్న సౌర ధార్మికత విశ్లేషణనూ కొనసాగించింది. గ్రహ వాతావరణంలోని విద్యుదావేశాన్ని పరిశోధించింది.

ఆరోహణ నౌక శుక్రగ్రహ ఉపరితలంపై దిగుతూనే శాస్త్రీయ పరిశోధనలు ప్రారంభించింది.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna



"కోరికలే గుర్రాలయితే?"లో జయమాలిని


రూపలావణ్య రక్షణకు
స్నిగ్ధముగ్ధత్వ పరిరక్షణకు
వయసును, సొగసును
మురిపించి మైమరిపించు
సౌందర్య పోషణకు
రూపాష్
ROOPASH
శిరోజాభివృద్ధికి,
నల్లని నిగనిగలాడు కురులకు
సాటిలేని పరిమళమునకు
చల్లదనమునకు ప్రశస్తమైన
రూపాష్
ఆమ్లా బ్రిలియంటైన్
ROOPASH AMLA BRILLIANTINE
విజయ కెమికల్ & టాయిలెట్ వర్క్స్ (తెలంగాణా)
మద్రాసు-7వారి మరియొక అత్యుత్తమమైన తయారి